సుపరిపాలనలో
తొలి అడుగు
4.1

PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 310 | విజయవాడ, గురువారం 12 జూన్ 2025 | 12 + 8 పేజీలు వెల : 5. 50
Vol No | Vijayawada, Thursday 12 June 2025 | Rs

సుపరిపాలనలో
తొలి అడుగు
4.1

సుపరిపాలనకు ఏడాది

నేడే తల్లికి వందనం ప్రారంభం

- ఒకటి నుండి ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 సాయం
- ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ వర్తింపు
- నేడే తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ
- రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి

పేదల సేవలో...

రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ

దీపం-2 పథకం ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4000 పింఛను లబ్ధిదారులకు ఏటా రూ.34,000 కోట్లు పంపిణీ

'మత్స్యకారుల సేవలో' పథకం కింద వేట నిషేధకాల భృతి రూ.20 వేలకు పెంపు

పి-4 కార్యక్రమంతో పేదరికం నుండి విముక్తి

యువత కోసం పరిశ్రమలు - ఉద్యోగాలు

రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ

మొత్తం 8,50,000 పారిశ్రామిక ఉద్యోగావకాశాలు

రైతుకోసం

పోలవరం, హంద్రీ-నీవా సహా అన్ని ప్రాజెక్టుల పనులపై ప్రత్యేక దృష్టి

90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్

జూన్ నెలలోనే అన్నదాత పథకం ప్రారంభం

సామాజిక సంక్షేమం

బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఏటా రూ.1000 కోట్లతో ఆదరణ-3 పథకం

30 ఏళ్ళ కల... ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలు

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం

సుపరిపాలనలో తొలి అడుగు

4.1

ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు అభివృద్ధి

Amaravati
రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం

జెట్ స్పీడ్‌తో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు

మల్లవల్లిలో అశోక్ లే ల్యాండ్ పరిశ్రమ ప్రారంభం

Bharat Petroleum
బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ & పెట్రో కెమికల్ కాంప్లెక్స్

విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్

కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్

కడప జిల్లాలో కొప్పర్తి పారిశ్రామిక నోడ్

VIZAG STEEL Pride of Steel
విశాఖ స్టీల్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ

సంవత్సరంలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు

Google, tcs TATA CONSULTANCY SERVICES, ArcelorMittal, NVIDIA, LG, Reliance Industries Limited, XLRI Xavier School of Management For the greater good, भारत इलेक्ट्रॉनिक्स BHARAT ELECTRONICS, DAIKIN, HCL, एनटीपीसी NTPC, TATA TATA POWER, SUZLON POWERING A GREENER TOMORROW, LuLu

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలని... అలాగే ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి... రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. అందుకోసం ప్రజల ఆశీర్వాదం, మరిన్ని పథకాలు, ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉంది."



మెగా డిఎస్‌సి పరీక్షకు 92.87 శాతం హాజరు

- కన్వీనర్ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మెగా డిఎస్‌సిలో భాగంగా ఐదో రోజైన బుధవారం నిర్వహించిన పరీక్షకు 92.87 శాతం అభ్యర్థులు హాజరైనట్లు కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి తెలిపారు. టిజిటి (ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్) హిందీ, స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ భాషా పరీక్ష, వ్యాయామ ఉపాధ్యాయుల పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 14,949 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 13,883 మంది హాజరయ్యారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఉదయం 46 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన టిజిటి హిందీ, స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ పరీక్షలకు 8,231 మంది దరఖాస్తు చేసుకోగా, 7,800 (94.76 శాతం) మంది హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం 41 కేంద్రాల్లో జరిగిన ఫిజికల్ డైరెక్టర్ పరీక్షకు 6,718 మంది దరఖాస్తు చేసుకోగా, 6,083 (90.55 శాతం) మంది హాజరయ్యారన్నారు. ఉదయం పశ్చిమ గోదావరి జిల్లాలో, మధ్యాహ్నం విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా హాజరు నమోదైందని పేర్కొన్నారు.

హైకోర్టులో ఎంపి మిథున్‌రెడ్డి అఫిడవిట్

ప్రజాశక్తి-అమరావతి

కేబినెట్ నిర్ణయాలకు అనుగుణంగా మద్యం విధానం అమల్లోకి వచ్చిందని, ఈ వ్యవహారంలో ఎంపిగా ఉన్న తన పాత్ర లేదని రాజంపేట ఎంపి పివి మిథున్‌రెడ్డి హైకోర్టుకు తెలియజేశారు. కేబినెట్ తీసుకున్న విధానాన్ని బేవరేజస్ కార్పొరేషన్ అమలు చేస్తుందని చెప్పారు. తనను మాస్టర్ మైండ్ అని చెప్పి అరెస్టు చేయాలనే కుట్ర ఉందన్నారు. నిజానికి 2014-19 మధ్య కాలంలోనే అప్పటి నేతల వల్ల లిక్కర్ మాఫియా ఏర్పడిందన్నారు. ఆ కాలంలో 4,380 షాపుల్లో 80 శాతం షాపులపై గుత్తాధిపత్యం పొందడం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.వేల కోట్ల మేర నష్టం వచ్చిందన్నారు. ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు అమ్మేందుకు 4,380 పర్మిట్ రూంలకు అనుమతి ఇచ్చారని చెప్పారు. అయితే, 2019-24 కాలంలో మద్యం విధానం పూర్తిగా పారదర్శకంగా ఉందన్నారు. మద్యం వినియోగాన్ని తగ్గించే చర్యలు ఉన్నాయన్నారు. బెల్ట్ షాపులను, పర్మిట్ రూంలను రద్దు చేసిందన్నారు. ఆదాయం రూ.24 వేల కోట్లకు పెరిగిందని, అయితే ఖజానాకు నష్టం వచ్చిందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. మద్యం షాపులను 4,380 నుంచి 2,934కు తగ్గాయన్నారు. ఈ కేసుల్లో బెదిరించి వాంగ్మూలాలను నమోదు చేస్తున్నారని, తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారణ చేయనుంది.

మంగ్లీ బర్త్‌డే వేడుకల్లో డ్రగ్స్ కలకలం

- విదేశీ మద్యం, గంజాయి వాడారంటూ కేసు నమోదు
- రంగారెడ్డి త్రిపుర రిసార్ట్స్‌లో అర్ధరాత్రి హంగామా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ తెలంగాణ ఫోక్ సింగర్ మంగ్లీ చిక్కుల్లో పడ్డారు. తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాత్రి రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర రిసార్టులో ఘనంగా పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు హాజరైనట్టు సమాచారం. అయితే, ఈ పార్టీలో మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో, అప్రమత్తమైన పోలీసులు రిసార్టుపై మెరుపు దాడులు చేశాయి. అనుమతి లేకుండా ఈవెంట్ నిర్వహించడంతో పాటు పర్మిషన్ లేకుండా మద్యం వాడకంపై మంగ్లీతో పాటు రిసార్ట్స్ అసిస్టెంట్ మేనేజర్ శివ రామకృష్ణ, ఈవెంట్ మేనేజర్ దున్నే మేఘరాజు, దామోదర్‌రెడ్డిపై చేవెళ్ల పోలీసులు ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు దర్యాప్తు చేపట్టారు. పార్టీలో ఖరీదైన మద్యం సీసాలు లభ్యమైనట్టు సమాచారం. దాంతో పార్టీలో ఉన్న పది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఒకరికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలినట్టు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనతో తెలుగు సినీ పరిశ్రమలో మరోసారి మాదకద్రవ్యాల వాడకంపై చర్చ మొదలైంది. పార్టీ నిర్వాహకుల పాత్రపై సైతం పోలీసులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తమిళనాడు తరహాలో హింసా వ్యతిరేక చట్టం తేవాలి

- అత్యాచారాలను అరికట్టేందుకు మహిళా సంఘాలతో చర్చించాలి
- మహిళా సంఘాల ఐక్యవేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెరిగిపోతున్న అత్యాచారాలు, వేధింపులను అరికట్టేందుకు అన్ని మహిళా సంఘాలు, ప్రజా సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలని, తమిళనాడు ప్రభుత్వం మాదిరి హింసా వ్యతిరేక చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని మహిళా సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మహిళా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యాన 'మహిళలపై వికృత వ్యాఖ్యలు-చర్యలు-నివారణ' అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవానీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ.. మహిళలపై వికృతంగా మాట్లాడేవారిపై తక్షణ చర్యల కోసం ప్రభుత్వం పూనుకోవాలన్నారు. రాజకీయాల కోసం మహిళలను అడ్డుపెట్టుకుంటున్నారని, అనేక విషయాల్లో మహిళలపై వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు అధికారంలో ఉంటే ఒక విధంగా, ప్రతిపక్షంలో ఉంటే మరో విధంగా పక్షపాతంతో వ్యవహరించడం తగదన్నారు. రాజధానిగా అమరావతిని అంగీకరించవచ్చు లేక అంగీకరించకపోవచ్చు అంతేకానీ మహిళలపై వికృత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఓ ఛానెల్ డిబేట్‌లో అమరావతి మహిళల గురించి తప్పుగా, వ్యక్తిత్వంపై మాట్లాడిన సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజు.. మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్గా భవానీ మాట్లాడుతూ.. అన్ని

అభివాదం చేస్తున్న మహిళా సంఘాల ఐక్య వేదిక నేతలు

రంగాల్లో మహిళలను ట్రోల్ చేస్తూనే ఉన్నారని, అటువంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రాజధాని మహిళలు పెయిడ్ ఆర్టిస్టులని, వేశ్యల రాజధాని అని అనడాన్ని ఆమె ఖండించారు. చట్టసభల్లో మహిళల పట్ల కూడా ఇదే తరహాలో వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

సామాజిక కార్యకర్త వసుంధర మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు, ఇతర నాయకులు మహిళల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఎలా పడితే అలా మాట్లాడటం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ.. సమాచార, ప్రసార మాధ్యమాల్లో ప్రత్యర్థులు మీద విచ్చలవిడిగా సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన కామెంట్స్ చేస్తూ వైరల్ చేస్తున్నారని, అందులో తాము కూడా బాధితులమయ్యామన్నారు. ఈ చర్చా వేదికలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, ఐద్వా రాష్ట్ర నాయకులు కె శ్రీదేవి, వాసవ్య మహిళామండలి ప్రతినిధి సుహాసిని, ఎపి మహిళా సమాఖ్యనగర ప్రధాన కార్యదర్శి పి దుర్గాంభ, హైకోర్టు న్యాయవాది పి దివ్యచ లక్ష్మి, శ్రీదేవి, నార్లమాలతి, శ్రామిక మహిళా సంఘం కార్యదర్శి కె ధనలక్ష్మి, అరసం అరుణకుమార్, సాహితీవేత్త గోళ్ల నారాయణరావు, ముస్లిం మైనారిటీ సంఘం నాయకులు షరీఫా, ఫైజునా పాల్గొన్నారు.

పాణ్యం నియోజకవర్గం చిన్నటేకూరులో రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

పోలవరం - బనకచర్లతో సీమ సస్యశ్యామలం

- 9,718 ఎకరాల్లో ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును రూ.80 వేల కోట్లతో నిర్మించనున్నామని, దీంతో రాయలసీమ సస్యశ్యామలమవుతుందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా 9,718 ఎకరాలు సేకరించి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీని 413.19 ఎకరాల్లో రూ.2938 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. 300 ఎకరాల్లో డ్రోన్ కార్పొరేషన్, 1002.36 ఎకరాలలో పీపుల్ టెక్ కంపెనీ ద్వారా సెమీ కండక్టర్, బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కర్నూలు జిల్లాలో రూ.320 కోట్లతో జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతోందన్నారు. రూ.11 కోట్లతో టమాటా ప్రాసెసింగ్ యూనిట్, 77 ఎకరాల్లో ఎమ్మిగనూరులో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు రూ.428 కోట్లతో నీటి సరఫరా కోసం పైప్‌లైన్ పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.3800 కోట్లు కేటాయించామంటే రాయలసీమకు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అభివృద్ధి పనులే కాకుండా సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వెల్లడించారు. తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నామన్నారు. అన్నదాతా సుఖీభవ కింద రూ.20 వేల రైతు సాయం కూడా ఈ నెలలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.

బిఎస్‌సి నర్సింగ్‌లో ప్రవేశానికి ఎపిఎన్ సెట్ పరీక్ష

- ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిఎస్‌సి నర్సింగ్ కోర్సులో ప్రవేశానికి ప్రత్యేక ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించాలన్న ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ సూచనల మేరకు ఎపిఎన్ సెట్-2025 నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పి చంద్రశేఖర్ తెలిపారు. విజయవాడలోని యూనివర్సిటీ ఆవరణలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక ఎంట్రన్స్ టెస్ట్ ఎపిఎన్ సెట్ నిర్వహణకు మే 27వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. జులై 6న పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో ఎంసెట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరిగేదన్నారు. రాష్ట్రంలో 13,710 నర్సింగ్ సీట్లు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో అందుబాటులో ఉన్నాయని, ఇప్పటికే 5 వేలకుపైగా దరఖాస్తులు అందినట్లు, భవిష్యత్తులో ఈ సంఖ్య 15 వేలకు చేరుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. జులై 1న బిసి రాయ్ దినోత్సవం సందర్భంగా పాటించే జాతీయ డాక్టర్ల దినోత్సవం నాడు 10 మంది ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు అవార్డులు అందిస్తామన్నారు. యూనివర్సిటీకి 12వ వైస్ ఛాన్సలర్‌గా తాను బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి రాధికారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నర్సుల కొరత ఉందని, ఇక్కడ నర్సింగ్ కోర్సు చేసి చాలా మంది మిడిల్ ఈస్ట్ దేశాల్లో, జర్మనీలో నర్సులుగా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విదేశీ భాషలు నేర్పిస్తున్నామని తెలిపారు. నర్సింగ్ సెట్ 100 మార్కులు నిర్వహిస్తున్నట్లు, ఇంగ్లీషు, నర్సింగ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులుగా పరీక్ష ఉంటుందన్నారు. ఇతర వివరాలకు http://drntr.uhsap.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యకు పరిష్కారం

- ఏరువాక పౌర్ణమి రైతు సదస్సులో వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సమస్యల పరిష్కారం కోసం రైతాంగం ఐక్యంగా పోరాడినప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. బుధవారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా అభివృద్ధికి వేదిక ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా వడ్డే శోభనాద్రీశ్వరరావు పాల్గొన్నారు. ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే ఏ సమస్య అయినా పరిష్కారం సాధ్యమవుతుందన్నారు. ఉత్తర భారతదేశ రైతాంగంలో ఉన్న ఐక్యత ఆంధ్రప్రదేశ్ రైతాంగంలో కొరవడిందన్నారు. రైతన్నలను కులాల పేరుతో, మతాల పేరుతో, రాజకీయ పార్టీల పేరుతో, ప్రాంతాల పేరుతో పాలకులు విడగొట్టి సమస్యలు పరిష్కారం కాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. రైతు నాయకుల పేరుతో కొందరు దళారులు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారానే కంపెనీల చేత, ప్రభుత్వం చేత బర్లీ పొగాకు కొనుగోలు చేసేలా సాధించుకున్నారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కారు పాలనలో రైతన్నల పట్ల నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ ఎన్ వేణుగోపాలరావు, ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, రైతు నాయకులు పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరి నాంచార్లు, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి, రెడ్‌స్టార్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌పై కుట్రలను మానుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వ కుట్రలను మానుకోవాలని సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.రామారావు, డిసిహెచ్.వెంకటేశ్వరరావు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1581వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో సిఐటియుకు చెందిన వివిధ విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా రామారావు, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు స్టీల్ ప్లాంటును కాపాడుతామని చెబుతూనే మరోవైపు ప్రయివేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి చేస్తామని చెబుతూనే కాంట్రాక్టు కార్మికులను తొలగించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కుట్రపూరితంగా జరుగుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొడతామని స్పష్టం చేశారు.

కూటమి పాలనలో ప్రభుత్వ విద్య నిర్వీర్యం

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

టిడిపి కూటమి పాలనలో విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప విమర్శించారు. ఎస్‌ఎఫ్‌ఐ కర్నూలు జిల్లా ఆఫీసులో విలేకరుల సమావేశంలో ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుందని పండుగలు చేసుకుంటున్నారని, ఈ ఏడాది కాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గత ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడితే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పది మెడికల్ కాలేజీలను ప్రయివేటుపరం చేయడంతో ప్రభుత్వ విద్యకు, వైద్యానికి విద్యార్థులు, ప్రజలు దూరం అవుతారన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. వలసలకు నిలయంగా మారిన కర్నూలు జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్పెషల్ స్కాలర్‌షిప్ పేరుతో రూ.20 వేలు ఇవ్వాలని కోరారు. రాయలసీమ, ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలను పరిష్కరించని పక్షంలో విద్యార్థులందరిని కలుపుకుని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి, ఉదయ్, శ్రీను జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంయుక్త, జిల్లా నాయకులు కాజా, అబూబకర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్రలో 2.04 కోట్ల మంది నమోదు

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యోగా పట్ల అవగాహన పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో 10 రోజుల ముందుగానే నిర్దేశించిన లక్ష్యానికి మించి రిజిస్ట్రేషన్‌లు జరిగినట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మే 31న యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా జూన్ 10వ తేదీకి 2.04 కోట్లు యోగాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. యోగా శిక్షకుల రిజిస్ట్రేషన్, వారి శిక్షణ, యోగా పోటీల నిర్వహణ స్థలాల ఎంపికలోనూ యోగాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను దాటి పురోగతి నమోదైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న యోగా కార్యక్రమాలను చేపట్టేందుకు ఇప్పటి వరకూ 1,36,175 ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు.

రిజిస్టర్ కాని ప్లాట్లు కొనొద్దు

- రెరా ఛైర్మన్ సురేష్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీలో రిజిస్టర్ కాని అపార్టుమెంట్లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దని రెరా ఛైర్మన్ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెరాలో నమోదు చేసుకోకుండా కస్టమర్ల వద్ద డిపాజిట్లు తీసుకోవడం చట్ట విరుద్ధమని తెలిపారు. ప్రీ లాంచ్ కొనుగోళ్ల పేరుతో కొంతమంది డెవలపర్లు ప్రమోటర్లు, బిల్డర్లు, డిపాజిట్లు సేకరిస్తున్నట్లు దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బిల్డర్లు, ప్రమోటర్లు, డెవలపర్లు ఎలాంటి ప్రకటనలు, మార్కెటింగ్, బుకింగ్ వంటివి చేయకూడదన్నారు. ప్రాజెక్టుల్లో జాప్యాలు, నిర్మాణ నాణ్యత సమస్యలపై కొనుగోలు దారులు రెరాను సంప్రదించవచ్చని సూచించారు.

బెంగళూరులో విఐ 5జి సేవలు ప్రారంభం

బెంగళూరు : ప్రయివేటు రంగంలోని వొడాఫోన్ ఐడియా (విఐ) కొత్తగా బెంగళూరులో తన 5జి సర్వీసులను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఏడాది ఆగస్టు నాటికి దశల వారిగా దేశంలోని 17 నగరాల్లో ఈ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించింది. నగరాల్లో వేగవంతమైన మొబైల్ ఇంటర్నెట్ సేవలకు డిమాండ్ పెరుగుతోందని పేర్కొంది. సామ్‌సంగ్ మౌలిక వసతుల మద్దతుతో 5జి సేవలను అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ 5జి ప్లాన్ ధరలు రూ.299 నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది.

రెనాలిక్స్ నుంచి హెమోడయాలసిస్ మిషీన్

ముంబయి : స్వదేశీ ఎఐ ఆధారిత స్మార్ట్ హెమోడయాలసిస్ మెషీన్‌ను విడుదల చేసినట్లు రెనాలిక్స్ ప్రకటించింది. దీన్ని విస్తృత స్థాయిలో తయారీ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి వచ్చే నాలుగేళ్లలో రూ.800 కోట్లు పెట్టుబడుల వ్యయం చేయనున్నట్లు రెనాలిక్స్ హెల్త్ సిస్టమ్స్ వ్యవస్థాపకుడు శ్యామ్ వాసుదేవరావు తెలిపారు. పూర్తి స్వదేశీ, ఎఐ, క్లౌడ్-ఆధారిత ఆర్‌ఎక్స్‌టి21 స్మార్ట్ హెమోడయాలసిస్ మెషీన్ ప్రారంభ ధర రూ.6.70 లక్షలుగా నిర్ణయించామన్నారు. దిగుమతి చేసుకున్న యంత్రాల కంటే చాలా తక్కువ ధరకే లభిస్తుందన్నారు. ఇది ముఖ్యంగా కార్డియోవాస్కులర్, పల్మనరీ, తీవ్రమైన మూత్రపిండాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి నాణ్యమైన సంరక్షణను అందిస్తుందన్నారు.

టాటా అసెట్ మేనేజ్‌మెంట్ నుంచి ఆల్ ఇన్ వన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్

ముంబయి : పెట్టుబడుల పద్దతులను పునర్నిర్వచించే లక్ష్యంతో ఆల్ ఇన్ వన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌ను ఆవిష్కరించినట్లు టాటా అసెట్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. "వన్ యాప్. వన్ వ్యూ. ఇన్ఫినిట్ ఆపర్చూనిటీస్" ఉద్దేశ్యంతో ఈ సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. పెట్టుబడుల ప్రక్రియను మరింత సరళంగా, స్మార్ట్‌గా, అందరికీ అందుబాటులో ఉండేలా దీన్ని డిజైన్ చేశామని టాటా అసెట్ మేనేజ్‌మెంట్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ అండ్ డిజిటల్ ఆఫీసర్ హేమంత్ కుమార్ తెలిపారు. మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీ, బ్యాంక్ ఖాతాలను ఒకే చోట చూసుకునేందుకు మద్దతును అందిస్తుందన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

- ఎపిడబ్ల్యుజెఎఫ్ ప్రతినిధులకు సమాచార శాఖ మంత్రి కె పార్థసారథి హామీ
- సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఆర్‌డిఒలు, తహశీల్దార్లకు వినతిపత్రాల సమర్పణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

జర్నలిస్టుల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు సమస్యతోపాటు ఇతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఫెడరేషన్ ప్రతినిధులకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. జర్నలిస్టుల పెన్షన్ కేటాయింపునకు సంబంధించిన అవకాశాలను పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన స్పష్టం చేశారు. అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్స్ డే పాటించారు. రాష్ట్ర రాజధానిలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని కలిసిన ఫెడరేషన్ నాయకులు జర్నలిస్టుల సమస్యల గురించి వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఒంగోలు, ధర్మవరంలో మంత్రులు రవికుమార్, డాక్టర్ డోల బాల

మంత్రి పార్థసారథికి వినతిపత్రం సమర్పిస్తున్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎంబి.నాథన్ తదితరులు

వీరాంజనేయ స్వామి, సత్యకుమార్‌లకు, వివిధ కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, డిఆర్‌ఓలు, మండల రెవెన్యూ అధికారులకు ఫెడరేషన్ ప్రతినిధులు వినతి పత్రాలను అందజేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టులకు పెన్షన్, అక్రిడిటేషన్ కమిటీలో ఫెడరేషన్, ఎపి బిజెఎలకు ప్రాతినిధ్యం, జర్నలిస్టుల వివిధ కమిటీల ఏర్పాటు, మీడియా అకాడమీ బలోపేతం చేయటం, జర్నలిస్టుల అవార్డులు, ఉద్యోగ భద్రత, కార్మిక బీమా సదుపాయం, జర్నలిస్టులకు వద్ధాశ్రమం ఏర్పాటు తదితర అంశాలపై వినతి పత్రాలను అందజేశారు. వీటితోపాటు స్థానికంగా జర్నలిస్టుల సమస్యల గురించి ఆ వినతి పత్రాల్లో ప్రస్తావించారు.

గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ఆశ్రమ పాఠశాలను ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గిరిజన విద్యార్థులలో అక్షరాస్యత శాతం పెంచడం ద్వారా వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం సాధ్యపడుతుందని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని పెద్దతురకపాలెం గ్రామంలో రూ.8.20 కోట్లతో నిర్మించిన గిరిజన ఆశ్రమ పాఠశాలను, ఈ పాఠశాలకు వెళ్లేందుకు రూ.1.20 కోట్లతో నిర్మించిన సిసి రోడ్డును బుధవారం మంత్రి ప్రారంభించారు. ఆశ్రమ పాఠశాలలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. గిరిజనుల అభ్యున్నతికి టిడిపి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచాలనేదే ప్రభుత్వ సంకల్పమన్నారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. పాఠశాలల్లో వసతులన్నీ కల్పిస్తామని తెలిపారు. అనంతరం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. జనాభా స్థితిగతులు, సంక్షేమ పథకాల అమలు, రేషన్ కార్డుల లభ్యత, ఆరోగ్య సేవలు, విద్యా అవకాశాలు, ఆదాయ మార్గాలు, ఇళ్ల నిర్మాణం, పాలన వ్యవస్థలో గిరిజనుల భాగస్వామ్యం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల జీవన విధానాలు, సమస్యలు, అవసరాలపై కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై చర్చించారు. కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, దామచర్ల జనార్దన్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జెసి సూరజ్ ధనుంజయ్ గనోరే, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సంధ్యారాణి, పక్కన మంత్రి గొట్టిపాటి, ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు తదితరులు

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 310 | విజయవాడ, గురువారం 12 జూన్ 2025 | 12 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 12 June 2025 | Rs

విశాఖలో సివిల్ ఏవియేషన్ వర్సిటీ

- ఆకర్షణీయంగా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం
- కేంద్ర పౌర విమానయానశాఖకు సూచించిన సిఎం

5



'టిడిపి కూటమి ఏడాది పాలన ప్రత్యేకం'

10, 11లో

'కార్పొరేట్లకు వరాలు పేదలకు శాపాలు, దారితప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన' పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

సంతృప్తికరంగా లేదు

- టిడిపి కూటమి ఏడాది పాలనపై వి.శ్రీనివాసరావు
- జనానికి అప్పులు తప్ప ఆదాయం లేదు
- కార్పొరేట్లకు భూ పందేరం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏడాది పాలన ఏమాత్రం సంతృప్తికరంగా లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు విజయవాడలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, కె.ప్రభాకరరెడ్డి, సుబ్బరావమ్మ, ఎ.వి.నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'కార్పొరేట్లకు వరాలు పేదలకు శాపాలు, దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన' పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఏడాది పాలనలో జనానికి అప్పులు తప్ప ఆదాయం లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందనే ఉద్దేశంతో విసిగిపోయిన ప్రజలు 56 శాతం ఓట్లతో 164 సీట్లు టిడిపి కూటమికి కట్టబెట్టారని అయితే, ఆ నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోలేదని చెప్పారు. ప్రజల్లో నిరుత్సాహం, ఆందోళన, అసంతృప్తి పెరిగిపోయాయని అన్నారు.

178 వాగ్ధానాలకు... 16 అమలు

ఎన్నికల ముందు 178 వాగ్దానాలు ఇచ్చిన కూటమి తొలి ఏడాదిలో 16 వాగ్దానాలను మాత్రమే అమలు చేసిందన్నారు. గ్రేడ్ పాయింట్లు ఇవ్వాల్సి వస్తే 10కి 1.5 మాత్రమే కూటమి పాలన సాధించిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి చేయగలిగే సత్తా ఉన్నా ప్రస్తుత డైరెక్షన్ తప్పుడు మార్గంలో నడుస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చారని, పరీక్షల నిర్వహణకు ఏడాది పట్టిందని, కార్పొరేట్లకు సేవ చేయడంలో మాత్రం ఆలస్యం జరగడం లేదని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విలువైన భూములను గ్రామసభలు నిర్వహించకుండానే అదానీకి అప్పగిస్తున్నారని, ఇది చట్ట విరుద్ధమని తెలిపారు. విశాఖలో 136 ఎకరాలు డేటా సెంటర్‌కు ఇస్తే అతీగతీ లేదని, కొత్తగా అమరావతిలో 7000 ఎకరాలు ఇచ్చేందుకు సిద్ధపడ్డట్లు ప్రచారం జరుగుతోందన్నారు. టిసిఎస్ లాంటి నమ్మకమైన సంస్థలను అడ్డుపెట్టుకుని దానిమాటున అదానీ సేవ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు ఇచ్చిన భూముల్లో కార్యకలాపాలు లేకపోతే ఐదేళ్లలో వెనక్కు తీసుకోవాలని అన్నారు. రాజధాని ఏరియాలో భూములు అభివృద్ధి చేయకపోవడంతో పూలింగ్‌కు ఇచ్చిన రైతులకు నమ్మకం సన్నగిల్లుతోందని వివరించారు. కార్పొరేట్లకు భూ పందేరం చేయడంలో ఉన్న శ్రద్ధ, వేగం పేదలకు ఇళ్లు ఇవ్వడంలో లేదని అన్నారు. కంద్రంలో బిజెపి ప్రభుత్వ సూచనల మేరకు ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేశారని చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు వినాశకరమని టిడిపి నాయకులు ప్రతిపక్షంలో ఉండగా కోర్టులో కేసులు వేసిన టిడిపి నాయకులు ఇప్పుడు నోరెత్తడం లేదన్నారు. రూ.1780 కోట్లు లంచాలు ఇచ్చారని కేసులు నమోదైన అదానీతోనే ఈ ప్రభుత్వం లావాదేవీలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వానికి కూటమి సర్కారుకు తేడా ఉందా ...?

మహిళలపై రాష్ట్రంలో వారానికి నాలుగు అత్యాచారాలు జరుగుతున్నాయని శ్రీనివాసరావు చెప్పారు. అనంతపురంలో తన్మయి హత్య, తెనాలిలో యువకులను రోడ్డుపై దారుణంగా కొట్టడం వంటి చర్యలతో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఏమిటో తెలియడం లేదని పేర్కొన్నారు. పాలనలో మార్పులు కోరుకున్న టిడిపి నాయకులే రెండిటికీ తేడా లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. 5000 మంది ఉండే ఊరిలో బెల్టుషాపులు పెట్టి కోటి రూపాయల వ్యాపారం చేస్తున్నారంటే రాష్ట్రంలో వారి దోపిడీ ఎలా ఉందో అర్ధం చేసుకోవచ్చన్నారు. గతంలో చంద్రబాబు కేంద్రంలో ఏ ప్రభుత్వాన్నైనా ఆడించేవారని, ఇప్పుడు మోడీ చంద్రబాబును ఆడిస్తున్నారని అన్నారు. తిండిలేక కడుపు నిండనివారికి, పనిగంటలు పెరిగి ఒత్తిడికి గురవుతూ మానసిక ప్రశాంతత లేనివారికి యోగా ఏమి చేస్తుందని ప్రశ్నించారు. యోగా పేరుతో అధికారులను నెలరోజులుగా దానిచుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు.

రేషన్ బియ్యం ఎత్తేస్తారని డీలర్లు చెబుతున్నారని, బియ్యం నాసిరకంగా ఉంటే ఎవరూ తీసుకోరని, మంచి బియ్యం ఇస్తే తీసుకుంటారని అన్నారు. ఇళ్లస్థలాల రెగ్యులరైజ్ చేయడం లేదని, జిఓ ఇచ్చినా అమలు కావడం లేదని చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రాలు పాత ప్రభుత్వాన్ని తిట్టడానికి మినహా కొత్త ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేసేవిగా లేవని విమర్శించారు. యువతకు ఉపాధి లేదని, స్కిల్ సెన్సస్ చేసినా దాన్ని ఏమి చేశారో చెప్పడం లేదని అన్నారు. ఎన్నికల ముందు ప్రజావిజన్ చూపించి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ విజన్ చూపిస్తున్నారని అన్నారు.

పట్టాలు తప్పిన ట్రిబుల్ ఇంజన్ సర్కారు

రాష్ట్రంలో ట్రిబుల్ ఇంజన్ ప్రభుత్వం పట్టాలు తప్పిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. రాష్ట్రంలో 11 ఏళ్లుగా చీకటిపాలన సాగుతోందని విమర్శించారు. బిజెపితో జతకట్టిన రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రాంతీయ పార్టీలు నిలబడలేదని, ప్రజలు తిరస్కరించిన వైసిపి బాటలోనే టిడిపి కూటమి ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. మోడీ పాలనలో బాదుడు ఎక్కువ, సంక్షేమం తక్కువని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగులకొట్టాలని పిలుపునిచ్చిన టిడిపి అధికారంలోకి మిగతా 9లో

నేడు పాఠశాలలు పునఃప్రారంభం

- కిట్లు పంపిణీకి రంగం సిద్ధం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సుమారు 50 రోజుల వేసవి సెలవుల అనంతరం తిరిగి పాశాలలు తెరుచుకోనున్నాయి. ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం రోజునే తల్లికి వందనం పథకం పేరుతో విద్యార్థుల తల్లుల అకౌంట్లలో నిధులు జమ చేయనుంది. అలాగే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌తో కూడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లను అందజేసేందుకు ఇప్పటికే అన్ని పాఠశాలలకూ సరఫరా చేసింది. పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది.

యోగాంధ్రలో భాగంగా విజయవాడలోని కృష్ణా నదిలో పడవలపై యోగాసనాలు వేస్తున్న అధికారులు, నగరవాసులు. 8

నేడు తల్లికి వందనం

ఎందరు పిల్లలున్నా అందరికీ వర్తింపు

సమీక్షలో సిఎం చంద్రబాబు నిర్ణయం

ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల తల్లితండ్రులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'తల్లికి వందనం' పథకాన్ని గురువారం నుండి అమలు చేయాలని ముఖమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనకు గురువారం నాటికి ఏడాది పూర్తవుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల తల్లులందరికీ కానుకగా 'తల్లికి వందనం' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎంతమంది పిల్లలున్నా అంతమందికీ ఈ పథకం కింద నిధులు అందిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో తల్లికి వందనం నిధులను జమచేయాలని సిఎం ఆదేశించారు. పథకం అమలుకు అవసరమైన నిధుల లభ్యత విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆర్థికశాఖమంత్రి పయ్యావుల కేశవ్‌కు సిఎం సూచించారు సమీక్షలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులను ఇప్పటికే గుర్తించామన్నారు. పథకాలు ఎలా అమలు చేయబోతున్నామనే విషయాన్ని సమీక్షలో వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 67,27,164మంది విద్యార్థులు ఈ పథకం కింద లబ్ధిపొందుతారని అంచనా. ఈ మేరకు రు8,745కోట్లు తల్లుల ఖాతాల్లో గురువారం జమకానున్నాయి. ఈ ఏడాది ఒకటో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని సిఎం ఆదేశించారు.

మరో 2 రోజులు భారీ వర్షాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈశాన్య రాజస్థాన్ నుంచి మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌ల మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని, దీని ప్రభావంతో మరో రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగిలిన జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం, వైఎస్‌ఆర్ కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు

- పొదిలిలో వేలం కేంద్రాన్ని సందర్శించిన జగన్
- కాన్వాయ్‌పై రాళ్లు, చెప్పులతో దాడి
- కానిస్టేబుల్‌తో పాటు నలుగురికి గాయాలు

మీడియాతో మాట్లాడుతున్న జగన్

ప్రజాశక్తి - ఒంగోలు బ్యూరో

రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వైసిపి అధినేత వైఎస్.జగన్ విమర్శించారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి.. కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వరి, మిరప, పత్తి, మొక్కజొన్న, కందులు, మినుము, పెసర, రాగులు, సజ్జలు అరటి, కోకో ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టాల పాలవుతున్నారన్నారు. గిట్టుబాటు ధరలు లేకనే కొండపి, పర్చూరులో రైతులు చనిపోయారన్నారు. ఏడాది క్రితం వైసిపి పాలనలో రైతులు ఎలా ఉన్నారు? ఇప్పుడు ఎలా ఉన్నారో చెప్పేందుకు రైతుల ఆత్మహత్యలే నిదర్శనమన్నారు. రైతు భరోసా కింద మే చివరి నాటికి పెట్టుబడి సాయం అందించామని, గతేడాది నుంచి ఈ సొమ్ము ఆగిపోయిందన్నారు. వైసిపి పాలనలో రూ.మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి.. పంటలను కనీస మద్దతు ధరకు ఆర్‌బికెల ద్వారా కొన్నామన్నారు. పొగాకు విషయానికి వస్తే తమపాలన చివరిలో కిలో పొగాకు రూ.366కు కొంటే ఇప్పుడు రూ.240కు పడిపోయిందన్నారు. మార్చి నుంచీ ఇప్పటి వరకూ 220 మిలియన్ కిలోలకు గానూ ఇప్పటివరకూ కేవలం 40 మిలియన్ కిలోలే కొనుగోలు చేశారని తెలిపారు. బ్రైట్ గ్రేడ్‌ను రూ.220 నుంచి రూ.240కు కొంటున్నారని చెప్పారు. తాను వస్తున్నానని తెలిసి మిగతా 9లో

జగన్ లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించారు : చంద్రబాబు 8

కృష్ణంరాజు అరెస్టు

- విశాఖ నుంచి విజయవాడకు తరలింపు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

సాక్షి టీవీ ఛానల్‌లో రాజధాని మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజును గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం రాత్రి విశాఖపట్నం జిల్లా భీమిలి-తగరపువలస సమీపంలో కృష్ణంరాజును అదుపులోకి తీసుకున్నారు. సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ముగ్గురుని విశాఖ నుంచి విజయవాడకు తరలించారు. ఇదే కేసులో కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అమరావతి ఉద్యమంలో పాల్గొంటున్న మహిళలు మరియు రైతులు కలిసి వారిపై ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పలు పోలీస్ స్టేషన్లలో కూడా వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ కూడా స్పందించింది.

జిడిపికి ప్రపంచ బ్యాంక్ కోత

- ఈ ఏడాది 6.3 శాతమే

న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు అంచనాలకు ప్రపంచ బ్యాంక్ కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత జిడిపి 6.3 శాతానికే పరిమితం కావొచ్చని తెలిపింది. ఇంతక్రితం జనవరిలో 6.7 శాతంగా అంచనా వేసింది. దీంతో పోల్చితే భారీ పతనమే చోటు చేసుకోనుంది. అదే విధంగా ప్రపంచ వృద్ధి రేటు 2.3 శాతానికి పడిపోనుందని తెలిపింది. 2025-26లో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి మోనిటరీ పాలసీ కమిటీ రిపోర్టులో పేర్కొంది. దీంతో పోల్చినా ప్రపంచ బ్యాంక్ అంచనాలు మరింత తక్కువగా ఉండటం ఆర్థిక వ్యవస్థ పట్ల ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ బ్యాంక్ మంగళవారం వాషింగ్టన్‌లో గ్లోబల్ ఎకనామిక్ ప్రాస్పెక్ట్స్ రిపోర్ట్‌ను విడుదల చేసింది. భారత ఎగుమతులు మందగించడం ద్వారా జిడిపి పడిపోనుందని విశ్లేషించింది. పెట్టుబడుల వృద్ధి మందగిస్తోందని తెలిపింది. ఇది విధాన అనిశ్చితులను ప్రతిబింబిస్తుందని తెలిపింది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక అనిశ్చితి, టారిఫ్ ఆందోళనలు జిడిపిని దెబ్బతీస్తున్నాయని పేర్కొంది. వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో సగటున 6.6 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. సర్వీసు సెక్టార్ కార్యకలాపాల ఎగుమతులు కొంత జిడిపికి మద్దతును ఇవ్వొచ్చని పేర్కొంది.

'దక్షిణాసియాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌లో కార్యకలాపాలు మందగించాయి. ఇది పారిశ్రామిక ఉత్పత్తిలో మందగమనాన్ని ప్రతిబింబిస్తుంది. స్థిరమైన సేవల కార్యకలాపాలను, వ్యవసాయ ఉత్పత్తిలో పునరుద్ధరణను ప్రతిబింబిస్తుంది. పెరిగిన వాణిజ్య ఉద్రిక్తతలు, విధాన అనిశ్చితి ఈ ఏడాది ప్రపంచ వృద్ధిని మందగించేలా చేస్తోంది. ఇందులో ప్రపంచ మాంద్యాలను పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదు.' అని ప్రపంచ బ్యాంక్ రిపోర్ట్ పేర్కొంది. ఈ ఏడాది ప్రపంచ వృద్ధి రేటు 2.3 శాతానికి పడిపోనుందని ప్రపంచ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ ఇండెర్మిట్ గిల్ తన బ్లాగ్‌లో పేర్కొన్నారు. గడిచిన 17 ఏళ్లలోనే ఇది అత్యంత బలహీనమైన వృద్ధి కానుందని పేర్కొన్నారు. 2027 నాటికి సగటున 2.5 శాతంగా ఉండొచ్చన్నారు. అదే జరిగితే 2020 దశాబ్దం జిడిపి.. 1960 కనిష్ట స్థాయిని చవి చూడనుందన్నారు.

1 నుంచి ఆధార్‌తోనే తత్కాల్ టికెట్లు

న్యూఢిల్లీ : ఆధార్ ప్రామాణీకరణ ఉన్న వారు మాత్రమే వచ్చే నెల 1వ తేదీ నుంచి తత్కాల్ పథకంలో రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవాలని రైల్వే మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తత్కాల్ ప్రయోజనాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించింది. 'జులై 1వ తేదీ నుంచి ఆధార్ ప్రామాణీకరణ ద్వారా మాత్రమే ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్‌లోనూ, దాని యాప్‌లోనూ తత్కాల్ పథకం కింద టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది' అని స్పష్టం చేసింది. ఓటిపి ద్వారా ధృవీకరించిన తర్వాత మాత్రమే భారతీయ రైల్వేలకు చెందిన కంప్యూటరైజ్డ్ ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్లు, అధీకృత ఏజెంట్ల వద్ద తత్కాల్ టిక్కెట్లు లభిస్తాయని తెలిపింది. టిక్కెట్ బుక్ చేసిన సమయంలో ప్రయాణికులు ఇచ్చిన మొబైల్ నెంబరుకు ఓటిపి వెళ్తుందని వివరించింది. ఈ విధానం జులై 15వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది. టిక్కెట్లు బుక్ చేయడానికి అధీకృత ఏజెంట్లను తత్కాల్ టిక్కెట్ల మొదటి రోజు తొలి అర్ధగంట వరకూ అనుమతించరు. ఎసి తరగతులకు చెందిన టిక్కెట్లను ఉదయం 10:00 గంటల నుంచి 10:30 గంటల వరకూ, నాన్-ఎసి తరగతుల టిక్కెట్లను ఉదయం 11:00 గంటల నుంచి 11:30 గంటల వరకూ బుక్ చేసేందుకు వారిని అనుమతించరు.

గాజాకు అండగా వుంటాం!

- ప్రభుత్వాలతో పనిలేదు, ప్రజలే ఏకమవుదాం
- నేడు గ్లోబల్ మార్చ్ టు గాజా ప్రారంభం
- 50కి పైగా దేశాలు... వేలాదిమంది వలంటీర్లు
- కాలినడకన కైరో టు రఫా



గాజా : గత 20 మాసాలుగా ఇజ్రాయిల్ కబంధ హస్తాల్లో చిక్కుకుని అల్లాడుతున్న గాజా ప్రాంతంలోకి కాలి నడకన ప్రవేశించాలని, పాలస్తీనియన్లకు తమ సంఘీభావాన్ని ప్రకటించాలనే బృహత్ లక్ష్యంతో 'గ్లోబల్ మార్చ్ టు గాజా' ప్రారంభమైంది. 50కి పైగా దేశాలకు చెందిన కార్మిక సంఘాలు, సంఘీభావ ఉద్యమాలు, మానవ హక్కుల సంస్థలతో కూడిన అంతర్జాతీయ సంకీర్ణం ఈ మేరకు చర్యలు చేపట్టింది. గాజాలో ఇజ్రాయిల్ దిగ్బంధనాన్ని అంతమొందించాలనే డిమాండ్‌తో వేలాదిమంది అంతర్జాతీయ స్థాయిలోని వలంటీర్లు కైరో నుండి రఫాకు బయలుదేరనున్నారు. గాజాలో ప్రజలు పడుతున్న కష్టాలు, దుర్భిక్షం, నిరంతరాయంగా బాంబు దాడులతో అక్కడ నెలకొన్న విపత్కర పరిస్థితులను బయటి ప్రపంచానికి చూపించాలనే లక్ష్యంతో ఈ మార్చ్ ప్రారంభమవుతోంది.

కీలక లక్ష్యాలు

పాలస్తీనా అంతర్జాతీయ సంఘీభావ ఉద్యమంలో ఇదొక మైలురాయి అని పేర్కొనవచ్చు. గాజాలో క్షామాన్ని అంతమొందించాలని, రఫా క్రాసింగ్ వద్ద నిలిచిపోయిన వేలాది ఆహార ట్రక్కులను లోపలకు ప్రవేశించేలా చూడాలని, సుస్థిరమైన, శాశ్వతమైన మానవతా కారిడార్‌ను ఏర్పాటు చేయాలని, ఇజ్రాయిల్ నేరాలు, దుష్ట పన్నాగాలను ఎండగట్టాలని, అక్కడి పరిస్థితులకు బాధ్యులైన వారిని జవాబుదారిగా ప్రకటించాలనేది ఈ మార్చ్ కీలక లక్ష్యాలుగా వున్నాయి. గాజా ప్రజలపై ఇజ్రాయిల్ మారణకాండ సాగిస్తున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా మౌనం రాజ్యమేలుతుండడాన్ని ప్రశ్నిస్తూ, తక్షణమే కార్యాచరణకు దిగాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు, హక్కుల గ్రూపులు, వైద్య రంగం, పౌర సమాజానికి చెందిన మిగతా 9లో

సంపాదకీయం

ప్రజా రవాణాపై నిర్లక్ష్యం

దేశ ఆర్థిక రాజధాని ముంబాయిలో కదులుతున్న రైలు నుండి నలుగురు యువకులు జారిపడి మరణించిన దుర్ఘటన బాధాకరం! రైలులో కాలు మోపడానికి కూడా స్థలం లేకపోవడంతో ఫుట్‌పాత్ మీద వేలాడుతూ ప్రయాణం చేయవలసిన దుస్థితి వారికి దాపురించడమే ఈ ప్రమాదానికి కారణం. ముంబాయి మెట్రో నెట్‌వర్క్‌లో ఈ తరహా ప్రమాదాలు అనేకం జరిగాయి. అధికారిక నివేదికల ప్రకారమే ప్రతిరోజు ఏడుగురు ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడి, మృత్యువాత పడుతున్నారు. తాజా సంఘటన ఒకే చోట జరగడం, వీడియోలు వెలుగులోకి రావడంతో కలకలం రేపింది. అదే సమయంలో దేశ వ్యాప్తంగా మన నగరాలు ఎదుర్కొంటున్న ప్రజా రవాణా వ్యవస్థతో పాటు, మౌలిక సదుపాయాల కొరతను చర్చనీయాంశం చేసింది. మన దేశంలో జనాభా ఒక శక్తిగా మారిందని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ వస్తోందని కేంద్ర ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటోంది. అయితే, పొట్ట పోసుకోవడం కోసం కిలోమీటర్ల కొద్ది ప్రయాణం చేయడం నిత్యకృత్యంగా మారిన వేళ, యువత ప్రాణాలు రైలు పట్టాల మీదనో, రోడ్ల పక్కనో ఏ క్షణంలోనైనా ప్రమాదంలో పడే అవకాశం ఉందన్న వాస్తవం కళ్లముందు కనపడుతోంది. ఈ దుస్థితి ఇచ్చే డివిడెండ్ ఏమిటో పాలకులే చెప్పాలి.

ముంబయి సబ్‌అర్బన్ రైల్వే ప్రతిరోజు 2,500కు పైగా రైళ్ళను నడుపుతూ, 75 లక్షల మంది ప్రయాణీకులను గమ్యానికి చేరుస్తోంది. ఇది నిజంగా ఒక అద్భుతమే! కానీ పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా తన సేవలను ఆ వ్యవస్థ విస్తరించుకోలేకపోతోంది. దీనికి కారణం ఎవరో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక్కడే కాదు. కోల్‌కతా, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ప్రతిరోజు లక్షలాది మంది తమ ఉద్యోగ, ఉపాధి పనుల కోసం ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం పూట పీక్ టైమ్‌లో ఈ నగరాల్లోని రవాణా సాధనాలు కిక్కిరిసి పోయి ఉండటం, ఫుట్‌బోర్డు ప్రయాణాలు తప్పనిసరిగా మారడం కొత్త విషయమేమీ కాదు. దీంతో వీరి భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. దేశ జనాభా ప్రతి 32 సంవత్సరాలకు రెట్టింపవుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం దేశ జనాభా 146 కోట్లకు చేరువైంది. జనాభా పెరుగుదల ప్రభావం నగరాలు, పట్టణాలపైనే అధికశాతం పడుతుంది. అయితే, దానికి తగ్గట్టుగా మన ప్రజా రవాణా సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు పెరుగుతున్నాయా? అంటే లేదన్నది సమాధానం. రెండు దశాబ్దాల కిందట ఢిల్లీ మెట్రో ప్రారంభమైన తరువాత, కొన్ని నగరాల్లో అది కూడా పరిమితంగానే మెట్రో సేవలు అందుతున్నాయి. ముంబాయి సబ్‌అర్బన్ రైలు సర్వీసుల వంటివి తక్కువ కోచ్‌లు, పాత వాహనాలతో కునారిల్లుతున్నాయి. ఈ ఏడాది ఆర్థిక సర్వే ప్రకారం దేశ వ్యాప్తంగా 29 నగరాల్లో మెట్రో లేదా రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రణాళిక ఇంకా పూర్తిస్థాయిలో పట్టాలెక్కలేదు. 2036వ సంవత్సరానికి దేశ జనాభాలో 40శాతంమంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తారన్నది అంచనా! వీరందరికి రవాణాతో పాటు ఇతర కనీస మౌలికసదుపాయాలు ఏర్పాటు చేయాలంటే 70 లక్షల కోట్ల రూపాయలు ఖర్చుచేయాల్సి ఉంటుందని కొన్ని సంవత్సరాల క్రితమే అంచనా వేశారు. అంటే సంవత్సరానికి సగటున సుమారుగా 4.6 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంది. అయితే, ప్రస్తుతం జిడిపిలో ఒక్కశాతం కూడా మౌలికసదుపాయల కోసం ఖర్చు చేయడం లేదు. ఇది అవసరమైన మొత్తంలో సగానికన్నా తక్కువకాగా, దానిలో ప్రజా రవాణాకోసం ఖర్చు చేస్తున్న మొత్తం ఇంకా తక్కువ! దీంతో ఉరుకులు, పరుగులు, ఫుట్‌పాత్ ప్రయాణాలు, ఆకస్మిక ప్రమాదాలు, అర్థంతర జీవితాలు నగరజీవికి నిత్యకృత్యంగా మారాయి.

జనాభాతో సహా అనేక ఇతర అంశాలతో సారూప్యత ఉండి మనదేశంతో పోల్చదగ్గ ఉదాహరణ చైనానే! ఆ దేశం ఆర్థిక అభివద్ధితో పాటు నగర మౌలిక వసతుల్లో విప్లవాత్మక మార్పులు చేసింది. 1978లో 193 నగరాలు ఉన్న చైనాలో, 2015 నాటికి మౌలిక వసతులతో సహా వాటి సంఖ్య 650కి పెరిగింది. ఇది మూడింతల పెరుగుదల. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీయే ప్రభుత్వం 100 స్మార్ట్ సిటీల ప్రణాళిక ప్రకటించినప్పటికీ పురోగతి అంతంతమాత్రమే! ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఈ పరిస్థితిని మార్చాలి. రవాణాను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం పట్ల వున్న శ్రద్ధలో కొంతైనా ప్రజల ప్రాణాలను కాపాడడానికి పెట్టడం లేదు. లాభాలు వచ్చే రోడ్లు, రైల్వే లైన్లు, విమానాశ్రయాలు, ఓడరేవులను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తున్నది. నగరాలలో, మౌలిక వసతులను గణనీయంగా పెంచి, భద్రతతో కూడిన, చౌకైన రవాణా వ్యవస్థను ప్రజలందరికి అందుబాటులోకి తీసుకురావాలి.

మంచి మాట

మహిళలను అంధకారం లోను, తెర చాటున ఉంచేసి మీరు మాత్రం ముందుకు నడవాలనుకోవడం వృథా ప్రయాసే. అదెప్పటికీ జరగదు.
- సిస్టర్ నివేదిత
(బ్రిటన్‌లో పుట్టి భారత్‌లో మహిళా విద్యాభివృద్ధికై కృషి చేసిన సంస్కర్త)

సందర్భం

విద్యార్థులు మెచ్చేలా...

పాఠశాలకు వచ్చే విద్యార్థుల అమ్మానాన్నలు బతుకు తెరువు కోసం నెలల తరబడి వలస పోతే తిరిగి ఎప్పుడు వస్తారోనని ఎదురు చూసే పిల్లల మనోవేదన అర్థం కావలసింది ఎవరికి? ఇంట్లో తల్లిదండ్రులు గొడవ పడితే అన్నం తినకుండా పాఠశాలకు వచ్చిన పిల్లల ఆకలి కడుపుని తడిమి చూడాల్సింది ఎవరు? అందరూ ఉల్లాసంగా ఆడుకుంటుంటే, ఒక మూల కూర్చుని దీనంగా బయటకు కనపడకుండా ఏడుస్తున్న వారిని అక్కున చేర్చుకోవాల్చింది ఎవరు? తల్లి లేక తండ్రి లేక ఇద్దరూ లేకుండా పెరిగే పిల్లలకి తల్లి, తండ్రి ప్రేమను ఇచ్చేది ఎవరు? పాఠం చెబుతుంటే వంటగది వైపు పదేపదే చూస్తున్న ఆ విద్యార్థి భావాన్ని అర్థం చేసుకునేది ఎవరు?

ఎన్. వెంకటేశ్వర్లు

ఆటపాటలతో సెలవులు 45 రోజులు గడిచిపోయాయి. ఈ రోజు బడిలోకి అడుగు పెట్టాం. నేడు పిల్లల కోసం తపన పడే గురువు కావాలి. పిల్లల మనసును హత్తుకునేలా అనురాగాన్ని బడిలో పంచే తల్లిదండ్రులు లాంటి వారు కావాలి. మనిషి ఎందుకు నిటారుగా నిలబడ్డాడో చెప్పే శాస్త్రవేత్త కావాలి. పాత విషయాలు వల్లించడం కాకుండా ఏరోజుకారోజు బోధనలో నూతనత్వం చూపించే జీవనది లాంటి ఉపాధ్యాయులు కావాలి. చిన్నారుల మనసుల్లో స్థానం సంపాదించేలా వుండాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని తరగతి గదిలో చూపించగలిగే ఆవిష్కర్త కావాలి. ప్రశ్న, జిజ్ఞాస రేకెత్తించే పరిశోధకుడు కావాలి.

"చేపలు పట్టి ఇవ్వడం కాదు, చేపలు ఎలా పట్టాలో నేర్పడం" అనేది చైనా విద్యా విధానంగా ఉంది. విద్య జీవించడానికి, మెరుగైన జీవితాన్ని సాగించడానికి తోడ్పాటును అందించాలని 1917లో అప్పటి యుఎస్ఎస్ఆర్ తన విద్యా విధానాన్ని అమలు చేసింది. అమెరికాతోపాటు చాలా పెట్టుబడిదారీ దేశాలలో ప్రాథమిక లేదా సెకండరీ విద్య మొత్తం ప్రభుత్వ రంగంలోనే నిర్వహిస్తున్నాయి. నెల్సన్ మండేలా చెప్పినట్లు "ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య". విద్యకు శోధక శక్తి విద్యార్థి. విద్యార్థి పరిపూర్ణ మానవుడిగా తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులకు ఉండాలి. ఈ కర్తవ్యాన్ని నిర్వహించడం కోసం ఉపాధ్యాయులు విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, భవిష్యత్తు తరాల వారిని ఆదర్శ మానవులుగా తయారు చేసే లక్ష్యంతో పని చేయడానికి ఉన్న ప్రతి చిన్న అవకాశాన్ని ఉపాధ్యాయులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది.

వృత్తి కాదు..బాధ్యత...

మనలను చదివించడమే కాదు, మనకు ఉద్యోగాలు ఇచ్చి జీతభత్యాలు ఇస్తుంది కూడా ప్రజలే. వారి పిల్లలనే మనం భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతున్నాము. ఈ భావన మన గుండెల్లోకి ఎక్కితే, మనసు పొరల్లో హత్తుకొంటే..."నేను నా వృత్తిని ప్రేమిస్తున్నాను...నేనైతే ఈ లోకాన్ని ఇంకాస్త మెరుగుపర్చాలని ఆశతోనే ఈ బాధ్యత తీసుకుంటాను అనే భావన కలగాలి. ఇతరులలో స్ఫూర్తి నింపడానికి ఉపాధ్యాయ వృత్తిలో అవకాశాలు మెండు" అని న్యూయార్క్ సిటీ టీచర్ ఒకరు చెప్పిన మాటలను ఆచరణలో పెట్టగలిగితే, ఉపాధ్యాయునికి అంతకు మించిన ఆనందం ఏముంటుంది? దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్య రూపుదిద్దుకుంటుందని మన తొలి ప్రధాని నెహ్రూ చెప్పారు. "ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం అంత సులువేమీ కాదు. అందుకు ఎంతో త్యాగం అవసరం. అయితే దీనిలో ఎన్ని కష్టాలున్నా...వ్యాపారం కంటే బోధించే పని ఎంతో ప్రతిఫలాన్నిస్తుందని నేను భావిస్తున్నాను" అంటారు కెనడా ఉపాధ్యాయుడు మాడ్రిడ్.

ఇవన్నీ ఉపాధ్యాయుల గొప్పదనాన్ని చెప్పే మాటలే కాదు. ఆచరించిన చోట అద్భుత ఫలితాలు వచ్చాయి. వస్తాయి. ఉపాధ్యాయులు పాఠశాలల నుంచి బదిలీపై వెళుతుంటే పిల్లలతో పాటు గ్రామం మొత్తం విలపించిన సందర్భాలున్నాయి. ఒక ఉపాధ్యాయుడు అడవి దారుల వెంట ప్రయాణం చేసి పాఠశాలకు వచ్చి చదువు చెబుతుంటే, పేద తల్లిదండ్రులు డబ్బులు వేసుకుని గుర్రం కొనిచ్చిన సందర్భాలున్నాయి. ఉపాధ్యాయ కుటుంబం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడితే, ఆ కుటుంబాన్ని రక్షించి, ఆదరించి తమ గ్రామంలో ఒక మనిషిగా ప్రేమించిన గ్రామాలు ఉన్నాయి. ఈ సంఘటనలన్నీ ఉపాధ్యాయులపై మరింత బాధ్యతను పెంచుతున్నాయి. ఉపాధ్యాయులు వృత్తిని ప్రేమిస్తున్నారు. పిల్లల్ని ప్రేమిస్తున్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని ప్రేమిస్తున్నారు. ఇదే ఉపాధ్యాయ వృత్తి యొక్క లక్ష్యం అని చెబుతున్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుంటే మనందరం ఉపాధ్యాయ పోస్టును వృత్తిగా కాక బాధ్యతగా భావిస్తాం.

గుండెల్లో ఆర్ద్రత

పాఠశాలకు వచ్చే విద్యార్థుల అమ్మానాన్నలు బతుకు తెరువు కోసం నెలల తరబడి వలసపోతే తిరిగి ఎప్పుడు వస్తారోనని ఎదురు చూసే పిల్లల మనోవేదన అర్థం కావలసింది ఎవరికి? ఇంట్లో తల్లిదండ్రులు గొడవ పడితే అన్నం తినకుండా పాఠశాలకు వచ్చిన పిల్లల ఆకలి కడుపుని తడిమి చూడాల్సింది ఎవరు? అందరూ ఉల్లాసంగా ఆడుకుంటుంటే, ఒక మూల కూర్చుని దీనంగా బయటకు కనపడకుండా ఏడుస్తున్న వారిని అక్కున చేర్చుకోవాల్చింది ఎవరు? తల్లి లేక తండ్రి లేక ఇద్దరూ లేకుండా పెరిగే పిల్లలకి తల్లి, తండ్రి ప్రేమను ఇచ్చేది ఎవరు? పాఠం చెబుతుంటే వంటగది వైపు పదేపదే చూస్తున్న ఆ విద్యార్థి భావాన్ని అర్థం చేసుకునేది ఎవరు? చిరిగిన బట్టలలో నుంచి శరీరాన్ని కనపడకుండా కాపాడుకుంటున్న విద్యార్థి మానసిక పరిస్థితిని అర్థం చేసుకునేది ఎవరు? ఇంటికి వెళితే భోజనం దొరకని పిల్లలకు 365 రోజులు బడి ఉంటే మంచిదని కోరుకునే వారి కోరిక తీర్చేదెవరు? ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకోవాల్సింది కచ్చితంగా ఆ పాఠశాలలో విద్యను బోధించడానికి నియమితులైన ఉపాధ్యాయులే. అక్షర జ్ఞానం నేర్పడమే చదువు కాదని, భావోద్వేగాల ఒత్తిడిని తగ్గించడం కూడా చదువేనని, భవిష్యత్ మీద ఆశ కల్పించాల్సింది, దానికి కావలసిన బాట ఏర్పరచాల్సింది, విద్యార్థుల గుండె లోతుల్లోకి తొంగి చూడాల్సింది ముమ్మాటికీ ఉపాధ్యాయులే.

వాస్తవాలు చెప్పాలి

అభూత కల్పనలను కాదు, నిరూపించిన అంశాలను బోధించాలి. నిజం గడప దాటే లోపు అబద్ధం ఊరంతా ఊరేగి వస్తుందని సామెత. ప్రతి సంఘటన వెనుక ఉన్న కారణాలను విశ్లేషించుకునే శక్తిని విద్యార్థికి అందచేయాలి. మనిషే ఎందుకు నిటారుగా నిలబడ్డాడో చెప్పాలి. శ్రమే ఉత్పత్తికి కీలకమని, ఉత్పత్తి సంపదకు మూలమని, ఆ సంపదను సృష్టించిన వారికి సంపద ఎందుకు చెందడం లేదో చెప్పాలి. ప్రభుత్వాలు మారినా, పార్టీల అధికారాలు మారినా, పిల్లల తల్లిదండ్రుల బతుకులు ఎందుకు మారడం లేదో చెప్పాలి. ఏ దేశంలో లేని కులం భారతదేశంలో ఎందుకు ఉందో చెప్పాలి. దానిని సృష్టించింది ఎవరో విడమర్చి చెప్పాలి. మానవత్వాన్ని పెంచడం కోసమే మతమైతే మతం పేరుతో ఎందుకు గొంతులు కోస్తున్నారు? ఎందుకు విధ్వంసం సృష్టిస్తున్నారో చెప్పాలి. ఇదేదో ప్రత్యేకంగా బోధించడం కాదు, బోధనలో భాగం కావాలి. విద్యార్థులకు చెప్పాలంటే ముందుగా ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలి. విద్యార్థులను సామాజిక పౌరులుగా తయారు చెయ్యాలంటే ముందుగా ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్తలు కావాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు లేకుండా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఎక్కడ ఉంటారు? ఈ లాజిక్ ఎలా మిస్ అవుతున్నాము. ప్రపంచీకరణ నేర్పిన "నేను"లో కొట్టుకుపోతున్నామా? అందుకే బడి బతకాలంటే ... విద్యార్థులు బాగుండాలని, అందులో నా పాత్ర ఉండాలని కోరుకోవాలి.

బడి బతకాలంటే.....

ప్రాథమిక పాఠశాలలలో ఒక ఉపాధ్యాయుడే పనిచేస్తున్న పాఠశాలలు 12 వేలు పైగా ఉన్నాయి. ప్రస్తుత విద్యారంగ సంస్కరణల పేరుతో చేస్తున్న కసరత్తు వల్ల మరెన్ని పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారతాయో తెలియదు. ప్రాథమికోన్నత పాఠశాలల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుంది. దానిలో చదివే బాలికల చదువు ఏమవుతుందో తెలియదు. తెలుగు నేలలో తెలుగు మీడియం బోధన లేకుండా పోయింది. వందలాది స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జిటిల పోస్టులు మిగులుగా మారబోతున్నాయి. మరోవైపు 16 వేల ఉపాధ్యాయ డిఎస్‌సి పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గిపోతున్నది. ప్రభుత్వ పాఠశాలల మీద తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లుతున్నది. సంస్కరణల పేరుతో పాలకులు చేస్తున్న విధానాలను ప్రతిఘటించాలి. ఉపాధ్యాయులకు రావలసిన 12వ పిఆర్‌సి, ఆర్థిక బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. హక్కుల సాధన కోసం పోరాట బాట పట్టాల్సిందే. కాని, హక్కుల కంటే ముందు మన బాధ్యత, మన కర్తవ్యం పదే పదే గుర్తుకు తెచ్చుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు లేకుండా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఎక్కడ ఉంటారు? ఈ లాజిక్ ఎలా మిస్ అవుతున్నాము. ప్రపంచీకరణ నేర్పిన "నేను"లో కొట్టుకుపోతున్నామా? అందుకే బడి బతకాలంటే...విద్యార్థులు బాగుండాలని, అందులో నా పాత్ర ఉండాలని కోరుకోవాలి.

ఎందుకిలా!

మధ్యాహ్న భోజనం, అన్ని రకాల పుస్తకాలు, బట్టలు, నిష్ణాతులయిన ఉపాధ్యాయులు, అత్యంత క్రమశిక్షణ, నైపుణ్యాలను నేర్పే అమ్మ ఒడి లాంటిది బడి, ముఖ్యంగా ప్రభుత్వ బడి. కానీ ప్రతి సంవత్సరం పిల్లలు తగ్గిపోతున్నారు. ఎవరు దీనికి కారణం? ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు...దీనికి కారణం ఎవరని ఎవరిని అడిగినా తప్పు మరొకరిదని చెబుతున్నారు. సమన్వయంతో పని చేసే వ్యవస్థ లేకుండా ఒకరి తప్పుల్ని మరొకరు ఎత్తిచూపుతూ ఉంటే...పిల్లలు డబ్బులతో కొనుక్కునే చదువు వైపు ఆకర్షితమవుతున్నారు. దొరలు దోచలేరు దొంగలెత్తుకుపోరు....అని చెప్పగలిగిన ప్రభుత్వ బడిలోనే రాజ్యాంగ విలువలు, నైతిక విలువలు, మానవీయ విలువలు రక్షించబడతాయి. విలువలను కాపాడాలంటే ప్రభుత్వబడి బతకాలి.

ఉపాధ్యాయుల మీద ఒత్తిడి తగ్గాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో బడి నడిచేటట్లుగా అధికారులు చూడాలి. పర్యవేక్షణతో సంబంధం లేకుండా బాధ్యతగా బడిలో అవసరమైతే మరొక గంట అదనంగా పని చేయడానికి ఉపాధ్యాయులు సిద్ధపడాలి. పిల్లలు తప్పు చేస్తే మాటలతో మందలించే ఉపాధ్యాయులపై దాడి కాకుండా అర్థం చేసుకుని సపోర్ట్ చేసే తల్లిదండ్రులు కావాలి. నా భవిష్యత్తు కోసమే వీళ్లంతా కష్టపడుతున్నారని అర్థం చేసుకుని విద్య పట్ల తపన పడే విద్యార్థి కావాలి.

ఉపాధ్యాయులు జీవనదుల వంటివారు

ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రతి అంశాన్ని ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలి. ఆ పరిణామం వెనుక ఎవరికి ప్రయోజనం ఉందో స్పష్టంగా అర్థం చేసుకోవాలి. సంపద సృష్టించేవారి పక్కనా, ఆ సంపదను అనుభవించే వారి పక్కనా, ఎవరి ప్రయోజనం కోసం నిలబడాలో స్పష్టత ఉండాలి. మతోన్మాదం పెరిగితే ప్రజలకు ఎలాంటి కష్టాలు వస్తాయో అర్థం చేసుకోవాలి. రాజ్యాంగ ధర్మం అమలు కోసం కృషి చేయాలి. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులు ఎంత వాస్తవమో అవగతం చేసుకోవాలి. మొత్తంగా ఉపాధ్యాయుడు అన్ని అంశాల పట్ల ఒక స్పష్టమైన సమగ్ర అవగాహన కలిగిన జీవనది లాగా విద్యార్థికి, సమాజానికి, ఆదర్శవంతంగా నిలబడాలి. గతంలో ఉపాధ్యాయులు తను ఉపాధ్యాయుడిగా ఉన్న ఊరిలోనే ఉండేవారు. ఉపాధ్యాయుని ఇల్లు మరో పాఠశాల లాగా ఉండేది. ఇపుడు ప్రపంచీకరణ వల్ల మార్పు వచ్చి పట్టణాలకు ఉపాధ్యాయుడు వలసలు పోయినా, గ్రామీణ ప్రాంత ప్రజల, విద్యార్థుల గుండెల్లో చోటు సంపాదించే ఉపాధ్యాయులు కావాలి.

/ వ్యాసకర్త యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు /

వ్యాఖ్య

వారికి లాభాలే ప్రధానం

- సత్య

"దోచుకొనే దగ్గర, వాటాల పంపిణీలో కయ్యం, జనాన్ని అణచటంలో నెయ్యం. వర్గ నైజం ఇది. ఎలన్ మస్క్ పెద్ద వ్యాపారి, పారిశ్రామికవేత్త. తన టెస్లా కార్లను అమ్ముకోవాలన్నా, స్టార్ లింక్‌ను పలు దేశాల్లో ఏర్పాటు చేయాలన్నా అమెరికా పాలకుల అండ కావాలి. మన నరేంద్ర మోడీ ఇటీవలనే అనుమతించటం దానికి పక్కా నిదర్శనం. డెమొక్రటిక్ పార్టీ మద్దతుదారుగా ఉన్న ఆ పెద్దమనిషి అందుకోసమే డోనాల్డ్ ట్రంప్‌కు ఎన్నికల విరాళాల రూపంలో ఆర్థికంగా భారీ మొత్తంలో సమర్పించుకున్నాడు. అధికారానికి వచ్చిన మరుసటి రోజు నుంచే సతాయించటం మొదలు పెట్టాడు. రానున్న రోజుల్లో వినియోగదారులందరూ విద్యుత్ కార్లే కొనుగోలు చేయాలంటూ ఒక విధాన నిర్ణయం చేయాలని, వాటి మీద ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని పెంచాలని, వారికి అందుబాటులో మూలమూలనా చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాడు. ట్రంప్ దానికి అంగీకరించలేదు. ఎందుకని?"



ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్, ప్రపంచ అగ్రరాజ్య అధిపతి డోనాల్డ్ ట్రంప్ స్నేహం చెడింది. ఇద్దరూ లాభాలు తప్ప మరొకటి పట్టని పక్కా వ్యాపారులే. ఛీ పో అంటే ఛా పో అనుకున్నారు, అంతలోనే మరోసారి దగ్గరయ్యేందుకు చూస్తున్నారు. స్నేహం చేయటానికి, విడిపోవటానికి, తిరిగి దగ్గర కావటానికి డాలర్లు తప్ప మరొక అంశాన్ని ఊహించటం కష్టం.

ట్రంప్‌ను పదవి నుంచి అభిశంసన ద్వారా తొలగించాలని మస్క్ అన్నాడు. అదే నోటితో లాస్ ఏంజెల్స్‌లో వలస కార్మికుల నిరసనలను అణచివేసేందుకు మిలిటరీని దింపిన ట్రంప్‌ను పొగుడుతున్నాడు. 'మస్క్‌తో మాట్లాడేదే లేదు' అన్న ట్రంప్ మాట మార్చాడు. 'మస్క్ ఫోన్ చేస్తే మీరు మాట్లాడతారా?' అన్న విలేకర్ల ప్రశ్నకు 'దాని గురించి నిజంగా నేను ఆలోచించలేదు, నేను ఊహించగలను, దాని గురించి ఆలోచిస్తా' అన్నాడు తప్ప అవునని కాదని చెప్పలేదు. దోచుకొనే దగ్గర, వాటాల పంపిణీలో కయ్యం, జనాన్ని అణచటంలో నెయ్యం. వర్గ నైజం ఇది. ఎలన్ మస్క్ పెద్ద వ్యాపారి, పారిశ్రామికవేత్త. తన టెస్లా కార్లను అమ్ముకోవాలన్నా, స్టార్ లింక్‌ను పలు దేశాల్లో ఏర్పాటు చేయాలన్నా అమెరికా పాలకుల అండ కావాలి. మన నరేంద్ర మోడీ ఇటీవలనే అనుమతించటం దానికి పక్కా నిదర్శనం. డెమొక్రటిక్ పార్టీ మద్దతుదారుగా ఉన్న ఆ పెద్దమనిషి అందుకోసమే డోనాల్డ్ ట్రంప్‌కు ఎన్నికల విరాళాల రూపంలో ఆర్థికంగా భారీ మొత్తంలో సమర్పించుకున్నాడు. అధికారానికి వచ్చిన మరుసటి రోజు నుంచే సతాయించటం మొదలు పెట్టాడు. రానున్న రోజుల్లో వినియోగదారులందరూ విద్యుత్ కార్లే కొనుగోలు చేయాలంటూ ఒక విధాన నిర్ణయం చేయాలని, వాటి మీద ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని పెంచాలని, వారికి అందుబాటులో మూలమూలనా చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాడు. ట్రంప్ దానికి అంగీకరించలేదు. ఎందుకని? అమెరికా కార్ల కంపెనీల యజమానుల చరిత్రను చూసినపుడు తమ కార్లను అమ్ముకొనేందుకు ప్రజా రవాణా వ్యవస్థలైన బస్సులు, రైళ్లను, ట్రామ్‌లను పక్కన పెట్టేసే విధంగా ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చి విజయవంతమయ్యారు. వారికి పెట్రోలు, డీజిలు అమ్ముకొనే కంపెనీలు వత్తాసు పలికాయి. ఎక్కడో దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన ఎలన్ మస్క్ ప్రపంచ కుబేరుడు కావచ్చు కానీ ఇప్పటికే ఉన్న చమురు కార్ల పరిశ్రమ మొత్తాన్ని మూసివేయించేంత మొనగాడా, అది జరిగితే నీ సంగతి తేలుస్తామని ఆ రంగంలోని కంపెనీలు ట్రంప్‌ను హెచ్చరించటంతో ఇరకాటంలో పడి వెనక్కు తగ్గాడు. వారి మధ్య వైరానికి అసలు కారణం ఇదే !

మాజీ డెమొక్రాట్ అయిన మస్క్ 2016లో ట్రంప్ తొలిసారి అధికారానికి వచ్చినప్పటి నుంచి వాణిజ్య సలహా మండళ్లలో చోటు సంపాదించుకున్నాడు. రెండోసారి ఓడిపోయిన తరువాత ఇక చాల్లే మళ్లీ పోటీకి దిగవద్దన్నాడు. ఫ్లోరిడా గవర్నర్ డెశాంటిస్ పోటీ చేస్తే తాను మద్దతు ఇవ్వకపోయినా జో బైడెన్ మీద గెలుస్తాడని 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు. కానీ 2024లో ట్రంప్‌కు అన్నీ తానే అన్నట్లు వ్యవహరించాడు. అతగాడి కోసమే తొలిసారిగా రిపబ్లికన్ పార్టీకి ఓటు వేశానన్నాడు. అమెరికా అధికార పీఠంపై అనుచరులతో ట్రంప్ దాడి చేయించినపుడు ఎక్స్ ఖాతాను రద్దు చేశారు. తరువాత మస్క్ కొనుగోలు చేసిన తరువాత 2022 చివరిలో పునరుద్ధరించాడు. ట్రంప్ సొంతంగా 'ట్రూత్' అనే వేదికను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ట్రంప్ కేసుల్లో ఇరుక్కున్నపుడు మస్క్ ఐదు కోట్ల డాలర్లు ఇచ్చాడు. ట్రంప్ ఎన్నడూ తనను డబ్బు అడగలేదని తానే ఇచ్చినట్లు చెప్పుకున్నాడు. ఎన్నికల్లో 25 కోట్ల డాలర్లు ఖర్చు చేశాడు. అధికారానికి వచ్చిన తరువాత మస్క్ గొంతెమ్మ కోర్కెలు తీర్చే అవకాశం లేదని ట్రంప్ పక్కన పెట్టటం ప్రారంభించాడు, ఇచ్చిన పదవితో పండగ చేసుకో అన్నాడు. విద్యుత్ వాహన తయారీదారులు కష్ట కాలంలో ఉన్నారు. వారు బిలియన్ల డాలర్లను సబ్సిడీగా ఇవ్వాలని కోరుకుంటున్నారు, అది సాధ్యం కాదనటంతో మస్క్ ఆశాభంగం చెందాడని ట్రంప్ చెప్పాడు. తన మద్దతు లేకపోతే రిపబ్లికన్లు ఓడిపోయి ఉండేవారని, కృతజ్ఞత చూపలేదని మస్క్ అంటే...అతగాడికి పిచ్చి ఎక్కిందని, తానింకే మాత్రం అతగాడి గురించి ఆలోచించనని ట్రంప్ బదులిచ్చాడు. నేను చైనా, రష్యాలతో, ఇంకా చాలా సమస్యలతో తీరిక లేకుండా ఉన్నాను. ఎలన్ గురించి ఆలోచించటం లేదు, మీకు తెలుసు! అతగాడు బాగుండాలని కోరుకుంటున్నా అన్నాడు. గుడిలో లింగాన్ని, గుడినీ మింగాలనుకున్న మస్క్ ఇచ్చిన పదవితో సంతృప్తి చెందలేదు. దాంతో ఇద్దరూ రోడ్డెక్కారు. మస్క్ త్వరలో బయటకు వెళ్లిపోతాడని ట్రంప్ తన క్యాబినెట్, ఇతర ముఖ్యులతో వ్యాఖ్యానించినట్లు ఏప్రిల్ రెండవ తేదీన 'పొలిటికో' పత్రిక రాసింది. మే చివరి వారంలో పదవీ కాలం ఒక రోజు ఉండగానే రాజీనామా చేశాడు.

ఈ బాగోతం చూసిన తరువాత సామాజిక మాధ్యమం, రాజకీయ వర్గాల్లో జోకులే జోకులు. సముచితమైన ఫీజు కింద మాకు స్టార్ లింక్ కంపెనీ వాటాలు ఇస్తే ఇద్దరి మధ్య రాజీ కుదుర్చుతాం, దెబ్బలాడుకోవద్దు అంటూ రష్యన్ మాజీ అధ్యక్షుడు మెద్వెదేవ్ చమత్కరించాడు. కావాలంటే మస్క్‌కు రాజకీయ ఆశ్రయం కల్పిస్తామని రష్యా ఇతర నేతలు చెప్పారు. ఎలన్ ఆశాభంగం చెందవద్దు, అమెరికాలో అసాధ్యమైన సమస్యలను ఎదుర్కొంటే మా దగ్గరకు రండి. మాలో ఒకరిగా మారండి, మీ సాంకేతిక నైపుణ్యానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. ఇక్కడ నిజమైన స్నేహితులు ఉన్నారంటూ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఎవరెన్ని మాట్లాడినా ఒక డాలరు విలువ చేయవు అన్నది ట్రంప్, మస్క్ తీరు. ఈ మొత్తం ఉదంతంలో అంతిమంగా ట్రంప్‌దే పైచేయి అన్నది స్పష్టం. ఎందుకంటే అపరిమితమైన అధికారం ఉన్నందున ఎలన్ మస్క్ ఆర్థిక సామ్రాజ్యాన్ని కుప్పకూల్చి వేసే అవకాశం ఉంది. అందుకే మస్క్ దారికి వచ్చినట్లు కనిపిస్తోంది. కొసమెరుపు ఏమంటే మంగళవారం నాడు ఎలన్ మస్క్ డ్రైవర్‌తో పనిలేని తన తొలి కారును ప్రయోగించి చూపాడు. దాంతో రోబో టాక్సీ రంగంలో అతగాడి కంపెనీ ఉందన్న భరోసాతో స్టాక్ మార్కెట్‌లో వాటాల ధరలు పెరిగాయి.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

కవిత్వం

నిర్జీవులు!

ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట
ఇద్దరో ముగ్గరో విద్యార్థులు
నూరేళ్ల బతుకు వద్దనుకుంటున్నారు
ఒత్తిడి నుంచి శాశ్వతంగా పారిపోతున్నారు!
హాస్టల్ గదిలో ఉరేసుకునో
భవనంపై నుంచి దూకో
ఉసురు తీసుకుంటున్నారు!
జీవితం గురించి వాళ్ల కన్న కలలు
చితి మంటల్లో కాలిపోతున్నాయ్!
గుప్పెడు బుగ్గై మట్టిలో కలిసి పోతున్నాయ్!
నిజానికి వీళ్లవి ఆత్మహత్యలా?హత్యలా??
తేలాలంటే... పోస్టుమార్టం చేయాల్సిందే!
వాళ్ల శరీరాలక్కాదు.. మెదళ్లకి!!
అప్పుడే కదా..బలవంతపు చావుల వెనుక
దాగివున్న కథలు, వ్యథలు బయటపడేది!
డాక్టరో, ఇంజినీరో చేసేయాలన్న
తల్లిదండ్రుల ఆరాటం
అవుతోంది పిల్లల పాలిట యమపాశం!
కార్పొరేట్ మృత్యుకుహరాల్లో..
ఊపిరిసలపని బందిఖానాల్లో
విద్యార్థుల మస్తిష్కాలు
మర గానుగులుగా మారిపోతున్నాయ్!
బుర్రకెక్కని చదువులతో
మార్కుల పేరుతో కాల్చుకుతినే
కింకరుల వేధింపులతో
విద్యార్థుల మెదళ్లు చిట్లిపోతున్నాయ్!
ప్రాణం తీసుకోడానికి ముందే
జీవచ్ఛవాల్లా మారిపోతున్నారు!
అందుకే...ఈ చావులు
ముమ్మాటికీ ప్రేరేపిత ఒత్తిడి మరణాలే!
మంచి చదువంటే పెద్ద 'ప్యాకేజీ'లు
తెచ్చుకోవడం కాదు
తాను బతుకుతూ..
మరొకరికి బతుకు నిచ్చేది ఏదైనా గొప్ప
చదువే!
అందుకు డాక్టరో, ఇంజినీరో కానక్కర్లేదు
ఈ సత్యాన్ని తల్లిదండ్రులు గ్రహిస్తే...
ర్యాంకుల రేసులో విద్యార్థులు పరిగెత్తే
సంస్కృతి కనుమరుగవుతుంది
కన్నవారి కడుపుకోతకు చెక్ పడుతుంది!

- ధవళేశ్వరపు రవికుమార్
సెల్ : 9848712197

విశాఖలో సివిల్ ఏవియేషన్ వర్సిటీ

- ఆకర్షణీయంగా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం
- కేంద్ర పౌర విమానయానశాఖకు సూచించిన సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటును పరిశీలించాలని, విజయవాడ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టును అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం వెలగపూడి సచివాలయంలో సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎఎఐ ఛైర్మన్, అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలో వివిధ విమానాశ్రయాల నుండి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ కనెక్టివిటీ విషయంలో శ్రద్ధ పెట్టాలన్నారు. టెర్మినల్ భవనం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం ఉండాలన్నారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, ఎరైవల్ బ్లాకు, ప్రయాణికుల ప్రాంతం ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని తెలిపారు. కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సిఎం ఆదేశించారు. అలాగే కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కూడా కేంద్ర మంత్రికి సూచించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజుబిలిటీ రిపోర్టును అమరావతిలో విమానాశ్రయానికి సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని, దీనికి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని తెలిపారు. ల్యాండ్ పూలింగు ప్రక్రియ పూర్తి చేస్తే రెండేళ్లలో ప్రాజెక్టు చేపడతామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విజయవాడ, విశాఖ నుండి 40 శాతం ఆపరేషన్స్ పెరిగాయని వివరించారు. విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు విమానాశ్రయాల నుండి దేశీయంగా వివిధ నగరాలకు కనెక్టివిటీ పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. ట్రూజెట్ సంస్థ విశాఖ నుండి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుండి సర్వీసులు నడిపేందుకు ముందుకు వచ్చిందని అన్నారు. విజయవాడ-సింగపూర్-మస్కట్ మధ్య త్వరలోనే సర్వీసులు ప్రారంభిస్తామని చెప్పారు. సెప్టెంబరు తరువాత సీప్లేన్ ఆపరేషన్స్ కూడా ప్రారంభమవుతాయని వివరించారు. ఖతార్ ఏవియేషన్ భోగాపురం ఎయిర్‌పోర్టు వద్ద పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తోందని వివరించారు.

రాజ్యాంగ హక్కులు కాలరాయటానికే ఉపా

- ప్రమాదకరంగా చట్టాల దుర్వినియోగం
- మోడీ సర్కారుపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం

న్యూఢిల్లీ : చట్టాల దుర్వినియోగం విషయంలో కేంద్రంలోని మోడీ సర్కారుపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దేశంలో భిన్నాభిప్రాయాలను అణచివేయటానికి, రాజ్యాంగ హక్కులను కాలరాయటానికే చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం (ఉపా)ను ఉపయోగిస్తున్నదని ఆరోపించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు హాని కలిగించేలా ఉపా వంటి చట్టాలను ప్రమాదకరంగా దుర్వినియోగం చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగంపై బిజెపి విస్తృతదాడలో భాగమని పేర్కొంది. ఇందుకు ఆనంద్ తెల్తుంబ్డే, నోదీప్ కౌర్, ఉమర్ ఖాలీద్, షార్జీల్ ఇమామ్, ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తి వంటి అనేక కేసులను కాంగ్రెస్ పార్టీ ఉదహరించింది. "మోడీ ప్రభుత్వ హయాంలో.. అసమ్మతిని అణచివేయటానికి, న్యాయం ఆలస్యం చేయటానికి చట్టాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. 2014 నుంచి 2022 మధ్య 8719 ఉపా కేసులు 2.55 శాతం శిక్షా రేటును మాత్రమే ఇచ్చాయి. విమర్శకులు, విద్యార్థులు, జర్నలిస్టులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవటానికి దాని దుర్వినియోగాన్ని బహిర్గతం చేశాయి" అని కాంగ్రెస్ మీడియా, పబ్లిసిటీ విభాగం హెడ్ పవన్ ఖేరా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు.

బీమా కోరేగావ్ కేసులో ఆనంద్ తేల్తుంబ్డే, నోదీప్ కౌర్, మహేశ్ రౌత్‌లను ఉపా కింద అరెస్ట్ చేశారని పవన్ ఖేరా వివరించారు. తేల్తుంబ్డే మూడేళ్ల జైలు శిక్ష తర్వాత విడుదలయ్యారనీ, అరెస్ట్ చేసిన ఏడాదిలోనే కౌర్‌కు బెయిల్ మంజూరైందని గుర్తు చేశారు. కస్టడీలో ఉన్నప్పుడు కౌర్‌ను కొట్టి, లైంగికంగా వేధించారని ఆయన ఆరోపించారు. మహేశ్ రౌత్ 2018 నుంచి జైలులో ఉన్నారని ఆయన వివరించారు. జర్నలిస్టులు ఫహద్ షా, ఇర్ఫాన్ మెహ్రాజ్‌లను ఉపా కింద అరెస్ట్ చేశారని ఆయన గుర్తు చేశారు. వాస్తవానికి వీటిలో ఎక్కువ భాగం ఈ ప్రభుత్వాన్ని సవాలు చేస్తున్నవారిపై ప్రతీకార చర్యల కేసులు అని ఆయన వివరించారు. కోర్టులు పదే పదే ఈ దుర్వినియోగాన్ని హైలెట్ చేస్తాయని పేర్కొన్నారు. ఉపా వంటి చట్టాలను ప్రమాదకరమైన స్థాయిలో దుర్వినియోగం చేయటం స్వేచ్ఛకు ముప్పు కలిగిస్తుందనీ, ఇది భారత రాజ్యాంగంపై బిజెపి విస్తృత దాడిలో ఒక భాగమని పవన్ ఖేరా ఆరోపించారు. తీహార్ జైలులో ఉన్నప్పటి నుంచి ఉమర్ ఖలీద్ రాసిన ఒక వ్యాసాన్ని కూడా ఆయన పంచుకున్నారు.



పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

పేదలకు ఇళ్ల హామీ అమలెప్పుడు..?

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-గుత్తి: టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా పేదల ఇళ్లు, ఇళ్ల స్థలాల హామీని అమలు చేయలేదని, దీనిని ఎప్పుడు అమలు చేస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి రాంభూపాల్ ప్రశ్నించారు. అనంతపురం జిల్లా గుత్తి సర్వే నెంబర్ 326,327లో పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ.. కార్పొరేట్ కంపెనీలకు వేలాది ఎకరాలు అప్పగిస్తున్న ప్రభుత్వానికి పేదలు కన్పించకపోవడం విచాకరమని అన్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రి గుత్తి మండలం బేతపల్లి దగ్గర సోలార్ కంపెనీలకు వేల ఎకరాలు ఇవ్వడానికి భూమి పూజ చేశారని గుర్తుచేశారు. ఆ సమయంలో పేదల ఇళ్ల సమస్యలు వారికి ఎందుకు గుర్తుకురావడం లేదని ప్రశ్నించారు. గత టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల రుణాలు రద్దు చేస్తామని, నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులందరికీ పంపిణీ చేస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. బ్యాంకు రుణాలు చెల్లించమని టిడ్కో లబ్ధిదారులకు నోటీసులు వస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. జగనన్న ఇళ్లు మధ్యలోనే ఆగిపోయాయని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వడానికి ఏ ఆటంకాలూ లేకపోయినా ప్రభుత్వ ఆదేశాలు లేకపోవడంతో అధికారులు అమలు చేయడంలేదన్నారు. ఇప్పటికైనా పేదల సమస్యలను ప్రభుత్వం గుర్తించి గుత్తిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించికపోతే జులైలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నిర్మల, నాయకులు రేణుక, మల్లికార్జున, రమేష్, అశోక్, నవీన్ యాదవ్, రేవతి, నారాయణ స్వామి పాల్గొన్నారు.

నాలా చట్టం రద్దుకు విధి విధానాలు రూపకల్పన

- మంత్రివర్గ ఉపసంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించిన ఎపి అగ్రికల్చర్ ల్యాండ్ యాక్ట్ 2006ను రద్దు చేసేందుకు వీలుగా విధి విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో సంస్కరణల కోసం ఆరుగురు మంత్రులతో ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం బుధవారం సచివాలయంలో మూడోసారి భేటీ అయ్యింది. ఈ సమావేశానికి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. వ్యవసాయేతర అవసరాలకు భూములను మార్పిడి చేసుకునేందుకు నాలా చట్టం వల్ల ఇప్పటి వరకు అనేక రకాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని, దీన్ని గమనించే సిఎం చంద్రబాబు మూడో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో నాలాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. సిఎం నిర్ణయం మేరకు నాలాను రద్దు చేసి ప్రజలు ట్యాక్స్ కట్టేస్తే ఆటోమెటిక్‌గా భూ మార్పిడి జరిగేలా ముసాయిదా విధి విధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నాలా ట్యాక్స్ కూడా ఎక్కువగా ఉందని పలు సంఘాల నుంచి అభ్యంతరాలు వచ్చాయని, ఆ ట్యాక్స్‌ను కూడా ఎంతమేరకు తగ్గించవచ్చో ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. వీలైతే ఈ ప్రతిపాదనలను ఈ నెల 19న జరిగే మంత్రివర్గ సమావేశంలో పెట్టి చర్చిస్తామన్నారు.

నాగలితో పొలం దున్ని ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు

20న రైతులకు అన్నదాతా సుఖీభవ

- వ్యవసాయంలో ఆధునిక యంత్రాలను ఉపయోగించాలి
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - దెందులూరు : రైతులు వ్యవసాయ రంగంలో ఆధునిక యంత్రాలను ఉపయోగించే విధంగా ముందడుగు వేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజారపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 20న రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం కింద ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరు గ్రామంలో నాగలితో పొలం దున్ని వ్యవసాయ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. రబీ, ఖరీఫ్ సీజన్లలో ధాన్యం పండించిన రైతులకు ఎటువంటి సమస్యా లేకుండా చర్యలు తీసుకోవడంతోపాటు ధాన్యం అందించిన 24 గంటల్లో రైతుల ఖాతాలో సొమ్మును జమచేశామన్నారు. రైతులకు సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించి, యంత్రపరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రసాయనిక ఎరువుల వినియోగం బాగా పెరిగిందని, దానిని పూర్తిగా నివారించడానికి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయంతోపాటు, అనుబంధ రంగాలైన హార్టికల్చర్, ఆక్వా రైతులను కూడా ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి, హార్టికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, దెందులూరు ఎఎంసి ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత పాల్గొన్నారు.

ఒకేరోజు రూ.7 వేలకోట్ల అప్పు

- సెక్యూరిటీల వేలంతో భారీగా రుణం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి: సెక్యూరిటీల వేలం ద్వారా ఒకేరోజు రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ.ఏడు వేల కోట్లను రుణంగా సేకరించింది. ఐదు వేర్వేరు రుణాలుగా ఈ మొత్తాన్ని సేకరించడం గమనార్హం. గురువారం తల్లికి వందనం పథకానికి నిధులు ఇవ్వాల్సిన నేపథ్యంలోనే ఈ భారీ రుణాన్ని తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. దాదాపు 67 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం కింద నిధులను విడుదల చేయాల్సి ఉంటుంది. దీనికి దాదాపు రూ.9 వేలకోట్ల వరకు నిధులు అవసరమవుతాయని అధికారులు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చారు. ఇంత భారీ నిధులు ఖజానాలో అందుబాటులో లేకపోవడంతో సెక్యూరిటీల వేలం ద్వారా రుణం తీసుకోవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఆరో తేదీన రుణానికి దరఖాస్తు చేసుకోగా, మంగళవారం ఈ రుణ నిధులు రాష్ట్ర ఖజానాకు చేరుకున్నాయి. మొత్తం ఐదు భాగాలుగా ఈ రుణాన్ని సేకరించగా, మూడు రుణాలు వెయ్యి కోట్లు చొప్పున, రెండు రుణాలు రెండేసి వేల కోట్లు చొప్పున తీసుకున్నారు. ఈ రుణాలను వరుసగా ఎనిమిదేళ్లు, తొమ్మిదేళ్లు, పదేళ్లు, 14 సంవత్సరాలు, 15 సంవత్సరాల చెల్లింపు కాలపరిమితితో తీసుకున్నారు. అత్యధికంగా 7.08 శాతం వడ్డీతో ఈ రుణాన్ని తీసుకున్నారు.

డిఎస్సీ ప్రత్యేకం -ఎస్ఎ/ఎస్‌జిటి

జనరల్ నాలెడ్జ్ : కరెంట్ అఫైర్స్

కె.ఎస్.లక్ష్మణరావు,
మాజీ శాసనమండలి సభ్యులు,
సెల్ : 8309965083

1. భూమి సూర్యుడి చుట్టూ పరిభ్రమిస్తుందని మొదటగా చెప్పిన శాస్త్రవేత్త ఎవరు?
(ఎ) న్యూటన్ (బి) డాల్టన్ (సి) కోపర్నికస్ (డి) ఐన్‌స్టీన్

2. ఈ క్రింది వాటిలో అలెగ్జాండర్ ఫ్లెమింగ్ కనుగొన్నది ఏదీ?
(ఎ) పెన్సిలిన్ (బి) ఎక్స్‌రే
(సి) స్ట్రెప్టోమైసిన్ (డి) టెలిఫోన్

3. ఈ క్రింది వారిలో 'స్టీమ్ ఇంజన్'ను రూపొందించింది ఎవరు?
(ఎ) మార్కోని (బి) జేమ్స్‌వాట్
(సి) థామస్ సవేరీ (డి) రైట్ సోదరులు

4. ఈ క్రిందివారిలో 'టైపు రైటర్'ను రూపొందించింది ఎవరు?
(ఎ) విలియం షాక్‌తా (బి) పాస్కల్
(సి) షోల్స్ (డి) వాటర్‌మెన్

5. ఈ క్రింది వారిలో 'ఆవిరి ఓడ'ను కనుగొన్నది ఎవరు?
(ఎ) ఎలివిట్నీ (బి) ఫెరియర్ (సి) జాన్సన్ (డి) థియోనీర్

6. మానవ శరీరంలో జరిగే రక్త ప్రసరణను కనుగొన్నది ఎవరు?
(ఎ) ఎడ్వర్డ్ జెన్నర్ (బి) జోసెఫ్ లిస్టర్
(సి) విలియం హార్వే (డి) ఐజాక్ న్యూటన్

7. 1865లో తొలిసారిగా యాంటీ సెప్టిక్ సర్జరీని నిర్వహించింది ఎవరు?
(ఎ) సెల్మన్ లిస్టర్ (బి) హెన్రీ విలియం
(సి) జోసెఫ్ లిస్టర్ (డి) జాన్‌స్లేమన్

8. ఈ కింది వారిలో పోలియో వ్యాక్సిన్‌ను రూపొందించింది ఎవరు?
(ఎ) జోనాస్ సాల్క్ (బి) ఆల్బ్‌ఎ సాబిన్
(సి) జోనాస్ ఎసాల్క్ (డి) జె.పెర్కిన్స్

9. ఈ క్రింది వాటిలో సరైన జత ఏదీ?
(ఎ) టైపురైటర్-రెమ్మింగ్‌టన్ (బి) డైనమైట్ -డన్‌లప్
(సి) విమానం-విలియం హార్వే (డి) జీవపరిణామం- డార్విన్

10. ఈ క్రింది వాటిలో సరైన జత కానిది ఏది?
(ఎ)జేమ్స్‌వాట్-స్టీమ్ ఇంజన్
(బి) అలెగ్జాండర్ గ్రాహంబెల్-టెలిఫోన్
(సి) జెఎల్ బయర్డ్- టెలివిజన్
(డి) జె.పర్కిన్స్-పెన్సిలిన్

11. ఈ క్రింది వారిలో ఫౌంటెన్ పెన్ను రూపొందించింది ఎవరు?
(ఎ)వాటర్‌మెన్ (బి) హెచ్‌డబ్ల్యూసీల్
(సి) విలియం మర్డోక్ (డి) జాన్ గూటెన్‌బర్గ్

12. ఈ క్రింది వాటిలో బ్లెయిజ్ పాస్కల్ పేరు దేనితో ముడిపడి ఉంది?
(ఎ) క్యాలిక్యులేటింగ్ మెషిన్ (బి) కంప్యూటర్
(సి) సినిమా (డి) ఏదీకాదు

13. ఈ క్రింది వాటిలో రైట్ సోదరులతో సంబంధం ఉన్నది ఏదీ?
(ఎ) బెలూన్ (బి) సైకిల్ (సి) విమానం (డి) హెలికాప్టర్

14. ఈ క్రింది వాటిలో సరైన జత కానిది ఏది?
(ఎ) రాంట్జెన్-ఎక్స్ కిరణాలు (బి) న్యూటన్ గమన సూత్రాలు (సి) ఫారడే- వాయువుల వ్యాపనం
(డి) పాశ్చర్-బ్యాక్టీరియా

15. ఎలక్ట్రాన్‌ను మొదటగా గుర్తించింది ఎవరు?
(ఎ) జె.జె. థాంప్సన్ (బి) జె.కెప్లర్



(సి) రూథర్‌ఫర్డ్ (డి) జేమ్స్ చాడ్విక్

16. ఈ క్రింది వారిలో 'ఆక్సిజన్'ను కనుగొన్నది ఎవరు?
(ఎ) రూథర్‌ఫర్డ్ (బి) విలియం రామ్‌సే
(సి) జోసెఫ్ ప్రీస్ట్లీ (డి) వీల్స్‌బోర్

17. ఈ క్రింది వారిలో కృత్రిమ జన్యువును రూపొందించింది ఎవరు?
(ఎ) హరగోబింద్ ఖురానా (బి) జెజె థాంప్సన్
(సి) బెంజిమిన్ ఫ్రాంక్లిన్ (డి) మేఘనాథ్ సాహా

18. ఈ క్రింది వారిలో లాగార్డామ్ పట్టికలను రూపొందించింది ఎవరు?
(ఎ) జాన్‌డో (బి) జాన్ నేపియర్
(సి) జాన్ హారిసన్ (డి) జాన్‌డగ్లస్

19. ఈ క్రింది వాటిలో రోనాల్డ్‌రాస్‌కు సంబంధించిన అంశం ఏదీ?
(ఎ) కలరా క్రిములు (బి) మలేరియా
(సి) మశూచి క్రిములు (డి) గుండెజబ్బు

20. ఈ క్రింది వారిలో గమన సూత్రాలను ప్రతిపాదించింది ఎవరు?
(ఎ) న్యూటన్ (బి) ఆర్కిమెడిస్
(సి) గెలీలియో (డి) మైకేల్ ఫారడే

21. మొక్కలకు కూడా జీవముంటుందని నిరూపించిన శాస్త్రవేత్త ఎవరు?
(ఎ) రాబర్ట్ కోచ్ (బి) జగదీశ్‌చంద్రబోస్
(సి) పాల్‌బెర్గ్ (డి) జార్జ్‌స్నేల్

22. ఈ క్రింది వారిలో డాక్టర్లు ఉపయోగించే ధర్మామీటరు రూపొందించింది ఎవరు?
(ఎ) జాన్ పెర్కిన్స్ (బి) ఫారన్‌హీట్
(సి) థామస్ ఆల్వా ఎడిసన్ (డి) రాబర్ట్‌హుక్

23. ఈ క్రింది వారిలో టెలిఫోన్‌ను రూపొందించింది ఎవరు?
(ఎ) జాన్‌లోగీబయర్డ్ (బి) అలెగ్జాండర్ గ్రాహంబెల్
(సి)థామస్ అల్వా ఎడిసన్ (డి) జేమ్స్‌వాట్

24. నైట్రస్ ఆక్సైడ్ (లాఫింగ్ గ్యాస్)ను కనుగొన్నది ఎవరు ?
(ఎ) ఫంక్ (బి) షీలే (సి) కావెండిష్ (డి) ప్రీస్ట్లీ

25. అటామిక్ రియాక్టర్ (యురేనియం ఫిజన్)ను కనుగొన్నవారు?
(ఎ) ఎస్ ఫెర్మి (బి) సోనీ (సి) బెన్నెట్ (డి) కోనిగ్

26. ఈ క్రింది వాటిలో రాబర్ట్ కోచ్ దేనిపై పరిశోధనలు చేశారు?
(ఎ) క్షయ వ్యాధి (బి) కలరా
(సి) మలేరియా (డి) మధుమేహం

27. ఈ క్రింది వారిలో కంప్యూటర్ రూపకల్పనతో సంబంధం ఉన్నవారు ఎవరు?
(ఎ) థామస్ అల్వా ఎడిసన్ (బి) ఛార్లెస్ బాబేజ్
(సి) మెక్‌మిలన్ (డి) రంగభాష్యం అయ్యంగార్

28. ఈ క్రింది వాటిలో ఆల్ఫ్రెడ్ నోబెల్ దేనిని కనిపెట్టాడు?
(ఎ) కాస్మిక్ కిరణాలు (బి) డైనమైట్
(సి) డైనమో (డి) పెన్సిలిన్

29. మేగ్నటిక్ రికార్డింగ్ టేప్‌ను కనుగొన్నది ఎవరు?
(ఎ) జాన్‌వాకర్ (బి) ఫ్రిట్జ్‌ప్లమర్ (సి) ఆగ్స్‌బర్గ్ (డి) లిబ్బి

30. ఈ క్రింది వాటిలో ఫంక్ దేనిని కనుగొన్నాడు?
(ఎ) ప్రోటీన్లు (బి) విటమిన్లు
(సి) ఎంజైమ్‌లు (డి) హార్మోన్లు

31. ఎలక్ట్రోప్లేటింగ్‌ను కనుగొన్నది ఎవరు ?
(ఎ) నికోల టెస్లా (బి) లుయిగి బ్రువాటెల్లి
(సి) జినోబ్ గ్రామి (డి) కపాని

32. ఈ క్రింది వాటిలో టెలిగ్రాఫ్ కోడ్‌ను అభివృద్ధి పర్చింది ఎవరు?
(ఎ) ఆండ్రీ ఆంపియర్ (బి) సామ్యూల్‌మోర్స్
(సి) జోసెఫ్ హెన్రీ (డి) జీన్ పూరియర్

33. కళలు, వృత్తి విద్యా శిక్షణ, ఆరోగ్యం, వ్యాయామ విద్య మొదలైన సబ్జెక్టులు విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకోవాలని NCF-2005లో ఏ అధ్యాయంలో చెప్పినారు.
(ఎ) దృక్పథం (బి) సంస్థాగత సంస్కరణలు
(సి) తరగతి గది వాతావరణం
(డి) పాఠ్యాంశాలు, పాఠశాల స్థాయిలు, మూల్యాంకనం

34. పిల్లలందరూ సమర్థులైనా, వికలాంగులైనా నేర్చుకోవడానికి వారంతా భాగస్వాములయ్యే కృత్యాలు చాలా అవసరమని ఏ అధ్యాయం ద్వారా NCF-2005లో చెప్పబడింది?
(ఎ) పాఠశాల, తరగతిగది వాతావరణం (బి) దృక్పథం
(సి) సంస్థాగత సంస్కరణలు (డి) ఏదీకాదు

35. ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా స్వీయ క్రమశిక్షణను ఒక విలువగా పిల్లల్లో పెంపొందించొచ్చునని జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం 2005లో ఏ అధ్యాయంలో చర్చించారు?
(ఎ) పాఠశాల, తరగతి గది వాతావరణం
(బి) సంస్థాగత సంస్కరణలు
(సి) పాఠశాల స్థాయిలు
(డి) పాఠ్యాంశాలు, మూల్యాంకనం

జవాబులు:

(1) సి (2) ఎ (3) బి (4) సి (5) బి
(6) సి (7) సి (8) ఎ (9) డి (10) డి
(11) ఎ (12) ఎ (13) సి (14) సి (15) ఎ
(16) సి (17) ఎ (18) బి (19) బి (20) ఎ
(21) బి (22) బి (23) బి (24) డి (25) ఎ
(26) ఎ (27) బి (28) బి (29) బి (30) బి
(31) బి (32) బి (33) డి (34) ఎ (35) ఎ

కొపనాతి వీర్రాజు
కరెంట్ ఎఫైర్స్ ప్యాకల్టీ,పాతూరుగ్రామం,
నిజాంపట్నం మండలం, బాపట్ల జిల్లా,
సెల్ : 8106525320

1. అత్యధిక సార్లు (3) నోబెల్‌శాంతి బహుమతి పొందిన ఈ క్రింది సంస్థను గుర్తించండి?
(ఎ) UNHCR (బి) ICRC (RED CROS) (సి) ILO (డి) UNICEF

2. ఫిన్లాండ్ దేశం వరుసగా ఎన్నోసారి ప్రపంచంలో అత్యంత సంతోషకరమైన దేశంగా నిలిచింది?
(ఎ) 15 (బి) 10 (సి) 8 (డి) 12

3. ప్రపంచ మంచు చిరుత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ తేదీన జరుపుకుంటారు?
(ఎ) జులై 20 (బి) అక్టోబర్ 23
(సి) మే 24 (డి) సెప్టెంబర్ 23

4. మహిళా ముఖ్యమంత్రులు జతపరచండి?
(1) సుచేతా కృపాలని - (ఎ)ఉత్తరప్రదేశ్
(2) నందిని శతపతి - (బి)ఒడిశా
(3) శశికళ కకోద్కర్ - (సి)గోవా
(4) రేఖాగుప్తా - (డి)ఢిల్లీ
(ఎ) 1-ఎ 2-సి 3-ఎ 4-డి
(బి) 1-డి 2-సి 3-బి 4-ఎ
(సి) 1-బి 2.సి 3-ఎ 4-డి
(డి) 1-ఎ 2-డి 3.సి 4-బి

5. సుప్రీంకోర్టుకు ఎన్నికైన తొలి మహిళా న్యాయమూర్తి ఎవరు?
(ఎ) జస్టిస్ ఫాతిమా బీబి
(బి) జస్టిస్ రంజన్ ప్రకాష్‌దేశాయ్
(సి) జస్టిస్ బి.వి.నాగరత్న (డి) జస్టిస్ హిమాకోహ్లీ

6. ప్రపంచంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ విమానాశ్రయంగా ఈ క్రింది ఏ ఎయిర్ పోర్ట్ నిలిచింది?
(ఎ) చాంగి ఎయిర్‌పోర్ట్ (బి)హయజ్
(సి) హనేడా (డి) ఢిల్లీ

7. తాజా నివేదిక ప్రకారం భారతదేశంలో అత్యధిక సముద్ర తీర రేఖ కలిగిన మొదటి మూడు రాష్ట్రాలు వరుస క్రమంలో తెలపండి?
(ఎ) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్
(బి) గుజరాత్, తమిళనాడు ఆంధ్రప్రదేశ్
(సి) గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు
(డి) తమిళనాడు, పశ్చిమబెంగాల్, గుజరాత్

8. మొట్టమొదటిసారిగా మహిళలు పాల్గొన్న సమ్మర్ ఒలింపిక్స్‌ను గుర్తించండి?
(ఎ)1896 (ఏథెన్స్) (బి) 1900 (పారిస్)
(సి) 1948 (లండన్) (డి) 1928 (ఆమ్‌స్టర్‌డామ్)

9. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
(ఎ) మిస్ వరల్డ్-2025 విజేత ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ (థాయ్‌లాండ్)
(బి)మిస్ యూనివర్స్ -2024 విజేత విక్టోరియా కెజార్ హెల్విగ్ (డెన్మార్క్)
(సి) మొదటి మిస్‌వరల్డ్-1951 విజేత టికీ హకాన్సన్ (స్వీడన్)
(డి) మొదటి మిస్ వరల్డ్ (ఇండియా)-1994 ఐశ్వర్యారాయ్

10. ఆసియా నోబెల్‌గా భావించే రామన్‌మెగసెసే అవార్డును ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
(ఎ) 1951 (బి) 1954 (సి) 1957 (డి) 1958

11. ఈ క్రింది వాటిలో 'భారత ప్రభుత్వం చేత గుర్తించబడిన శాస్త్రీయ భాషను తెలపండి?
(ఎ) హిందీ (బి) గుజరాతి (సి) ఉర్దూ (డి) మలయాళం

12. ఫ్రెంచ్ ఓపెన్‌ను ఈ క్రింది ఏ స్టేడియంలో నిర్వహిస్తారు?
(ఎ) రోలాండ్ గారోస్ (బి) మెల్‌బోర్న్ పార్కు (సి) సెంటర్ కోర్ట్ (డి) జీన్‌పింగ్ నేషనల్ టెన్నిస్ సెంటర్

13. జులై 1, 2017న జిఎస్‌టి అమలుకాగా దానిని అమలుపర్చిన మొదటి రాష్ట్రం ఏదీ?
(ఎ) ఆంధ్రప్రదేశ్ (బి) కర్నాటక
(సి) ఉత్తరప్రదేశ్ (డి) అస్సాం

(14) ఇటీవల మరణించిన జాకీర్‌హుస్సేన్ ఈ క్రింది ఏ వాయిద్యంలో ప్రసిద్ధులు?
(ఎ) సితార్ (బి) వయోలిన్ (సి) తబలా (డి) వీణ

15. ఈ క్రింది సరికాని జతను గుర్తించండి?
(ఎ) సంతోష్ ట్రోఫీ-ఫుట్‌బాల్
(బి)ఇరాన్ ట్రోఫీ-క్రికెట్
(సి) సుల్తాన్ అజ్లాన్‌షాకప్-హాకీ
(డి)థామస్ కప్ -లాన్ టెన్నిస్

16. 15 జూలై 2010న కేంద్రప్రభుత్వం ద్వారా ఆమోదించబడిన రూపాయి చిహ్నం రూపకర్త? ₹
(ఎ) రమేష్ నాయుడు (బి) సుదర్శన్ పట్నాయక్
(సి) ఉదయ్‌కుమార్ (డి) అరుణ్‌కుమార్

17. అండర్ -19 మహిళల టీ-20 ప్రపంచకప్ విజేత భారత్, దక్షిణాఫ్రికాపై గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ , ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు గెల్చుకున్న క్రీడాకారిణి?
(ఎ) నిక్కీ ప్రసాద్ (బి) షెఫావలి వర్మ
(సి) గొంగడి త్రిష (డి) ఐశ్వర్య

18. మై కంట్రీ మై లైఫ్ ఆటో బయోగ్రఫీ ఈ క్రింది ఏ రాజకీయనాయకుడికి సంబంధించింది?
(ఎ) పి.వి.నరసింహారావు (బి) లాల్‌కృష్ణ అద్వానీ
(సి) శ్రీ చౌదరి చరణ్‌సింగ్ (డి) నరేంద్రమోడీ

19. ఓజోన్ పొర మందాన్ని ఏ ప్రమాణాలతో కొలుస్తారు?
(ఎ) డాబ్సన్ యూనిట్లు (బి) కిలోవాల్
(సి) రామ్సర్ యూనిట్లు (డి) క్యూసెక్కులు

20. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ఈ క్రింది ఎవరి జయంతి సందర్భంగా జరుపుకుంటారు?
(ఎ) టెస్సీథామస్ (బి) మేరీక్యూరీ
(సి) జగదీష్‌చంద్రఖాన్ (డి) నోరిదత్తాత్రేయ

జవాబులు:

(1) బి (2) సి (3) బి (4) ఎ (5) ఎ
(6) ఎ (7) బి (8) బి (9) డి (10) సి
(11) డి (12) ఎ (13) డి (14) సి (15) డి
(16) సి (17) సి (18) బి (19) ఎ (20) బి

బడికి పోదాం..

జూన్ నెల వచ్చింది
బళ్ళు తెరిచే కాలమిది
బడికి పోదాం రా రండి
బుడిబుడి నడకల బుజ్జాయి
పలక పట్టుకుని వచ్చింది
అ ఆ ఇ ఈ దిద్దడానికి
అన్ని చక్కగా నేర్వడానికి
సెలవులకు ఇక సెలవిచ్చి
పిల్లలందరూ వచ్చారు

బోసిపోయినా మా బడి
కళకళలాడుతూ ఉందండి
టెస్ట్ బుక్కులూ వచ్చాయి
నోటు పుస్తకాలు తెచ్చాము
పుస్తకాల వాసన బాగుంది
మాకెంతో అది నచ్చింది
అట్టలు వేద్దాం రారండి
చూడ ముచ్చటి బ్యాగండి
చక్కగా సర్దుకుందామండి
కొత్త బట్టలతో సందడి

చేస్తూ..
పాఠాలు నేర్చుకుందాము
చక్కగా రాసుకుందాము
ఎప్పటికప్పుడు వర్క్ అంతా
చక చక చేసుకుపోదాము

– ఏడుకొండలు కళ్ళేపల్లి,
మచిలీపట్నం,
94908 32338.

పాఠశాల

బడిగంట మ్రోగింది
చదువులబడి రమ్మంది!
బాలల నవ్వులతో
బడితోట పూసింది!
అక్షర కుసుమాలతో
నల్లబల్ల మెరిసింది!
పుస్తకాలే ప్రపంచంలో

విజ్ఞాన నిధులు!
జ్ఞానామృతం పంచుతూ
తరగతి గదులు!
చిన్నారుల మదిలో
తార్కిక ప్రశ్నలు !
సందేహాల నివృత్తిలో
ఉపాధ్యాయులు!
మానవ వనరుల అభివృద్ధిలో
పాఠశాలలే అద్భుత వనరులు!

- మొర్రి గోపి,
కవిటి, శ్రీకాకుళం జిల్లా,
88978 82202.

నేను గీసిన బొమ్మ

పి.జాహ్నవి,
8వ తరగతి,
ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల,
రాజమహేంద్రవరం.

సరైన అక్షరాలు రాయండి!

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటికి నెంబర్లు ఇచ్చాం. పక్కనే ఉన్న గళ్లల్లో నెంబర్ల ఆధారంగా ఒక్కో బొమ్మ పేరు ఆంగ్లంలో ఏమంటారో రాయండి. చివర్లో ఉన్న గళ్లల్లో కలర్ బాక్సుల్లో వచ్చిన అక్షరాలు రాస్తే ఇంకో పదం వస్తుంది. ట్రై చేయండి చూద్దాం.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సమస్య నుంచి స్వావలంబన దిశగా ...

బట్టలు కుట్టడం, డోర్‌మ్యాట్లు, బుట్టలు అల్లడం, నగలు డిజైన్ చేయడం వంటి చేతివృత్తులు చేసే మహిళలను ఎంతోమందిని చూసుంటాం. తమిళనాడు కోయంబత్తూర్‌లో అవిన్ పార్లర్ నడుపుతున్న 8 మంది మహిళలు అలాంటివారే. అయితే ఈ మహిళలు మానసిక సమస్యలకు చికిత్స తీసుకుంటున్నవారు. తమ పేరు, ఊరు, కుటుంబాల వివరాలు కూడా గుర్తులేని వారు. అలాంటివారు ఇప్పుడు తమ కాళ్లపై తాము నిలబడుతున్నారు. స్వయం పోషణ చేసుకుంటున్నారు. ప్రశాంతమైన ఈ జీవితం వారికి కొత్త జీవితాన్ని ఇచ్చింది. అదనంగా పేరు, ఊరు, కుటుంబాన్ని కూడా దగ్గరికి చేర్చింది.

మంజరి (32).. ఇప్పుడు తన జీవిత కథని తిరిగి రాసుకుంటోంది. మూడేళ్ల తరువాత తన 13 ఏళ్ల కూతురుని కలిసే ఆనందంలో ఉబ్బితబ్బిబ్బవుతోంది. 'నేను చాలా కాలం తరువాత నా బిడ్డని కలవబోతున్నాను. బహుశా తను నన్ను ఓ మానసిక రోగిగా గుర్తుంచుకుని ఉంటుంది. కానీ ఇప్పుడు నేను తనకి కొత్తగా కనిపిస్తాను. ఉద్యోగం చేసుకుంటూ డబ్బులు సంపాదిస్తున్నాను. నా కూతురు ఇది ఊహించి వుండదు. ఈ ఆనందం తన కళ్లల్లో చూడాలని తపించిపోతున్నాను' అంటోన్న మంజరి మూడేళ్ల క్రితం ఇంటి నుండి బయటికి వచ్చేసింది. గాంధీపురం నుండి నడుచుకుంటూ వీధుల్లో కొన్ని రోజుల పాటు తిరిగింది. మంజరిని 'హెల్పింగ్ హార్ట్స్' అనే స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అక్కున చేర్చుకున్నారు.

సంస్థకి మంజరి ఎలా చేరుకుందో తెలుసుకుంటే ఆశ్చర్యపోతాం. ఆమె కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిప్లమా చేసింది. నిరంతరం కష్టమర్లతో మాట్లాడుతూ ఉండేది. తీవ్ర ఒత్తిడితో బాధపడేది. 'మాట్లాడడడం ఆపేస్తే ఎలా?' అని ఎప్పుడూ భయపడేది. ఈ మానసిక ఒత్తిడే ఆమెని ఇంటి నుండి బయటకి వచ్చేలా చేసింది.

జయ (33) కెమిస్ట్రీలో బ్యాచిలర్ డిగ్రీ చేసింది. ఆమెని చూస్తే ఎవరూ మానసిక సమస్యతో బాధపడుతున్నదని అనుకోరు. ప్రస్తుతం జయ ఊమపాలయం అవిన్ పార్లర్ బ్రాంచ్‌లో పనిచేస్తోంది. ఆమె తన అనుభవాన్ని ఇలా చెప్పింది. 'మేము మా రోజువారీ పనులను స్వయంగా చక్కబెట్టుకుంటాం. ఏ పని తరువాత ఏది చేయాలో మా మానిటర్ మాకు దిశానిర్దేశం చేస్తారు. రెగ్యులర్‌గా కౌన్సిలింగ్ ఇస్తారు' అని ఆమె చెప్పేదాక తన ఆరోగ్యపరిస్థితి గురించి ఎవరూ తెలుసుకోలేరు. ఇంకా తను ఈ హోమ్‌కి ఎలా వచ్చిందో కూడా వివరించింది. 'ఇక్కడ ఉన్న మాకు, ఈ హోమ్‌కి రాకముందు మేమెలా ఉన్నామో తెలియదు. నేను ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాను. కానీ నన్ను వెతుక్కుంటూ ఎవరూ రాలేదు. అయినా నేను నిరాశపడడం లేదు. నా చదువు నాకు ధైర్యాన్నిస్తోంది. సొంతంగా బిజినెస్ చేయాలని లక్ష్యం పెట్టుకున్నాను. ఆ దిశగా నా సామర్థ్యాన్ని పెంచుకుంటాను' అని చెబుతోంది.

గోమతి (45) ఊమపాలయం బ్రాంచ్‌కి నేతృత్వం వహిస్తోంది. ఆమె ఆర్థిక స్వావలంబన గురించి ఇలా చెప్పింది. 'ఇక్కడ మేము వ్యాపార మెళకువలు నేర్చుకుంటున్నాము. డబ్బులు సంపాదిస్తున్నాం. మమ్మల్ని అందరూ గౌరవిస్తున్నారు' అంటున్న గోమతి అవిన్ పార్లర్ తరపున టీ దుకాణం నడుపుతోంది. 'రోజుకు రూ.500 నుండి రూ.800 వరకు సంపాదిస్తున్నాన'ని ఎంతో సంతోషంగా చెబుతోంది.

ఇలా మొత్తం 8 మంది సభ్యులు రెండు బృందాలుగా విడిపోయి అవిన్ పార్లర్ నిర్వహించుకుంటున్నారు. వ్యక్తుల సామర్థ్యాన్ని బట్టి ఆయా వృత్తుల్లో వారికి శిక్షణ ఇవ్వడం సంస్థ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం మెట్టుపాలెం పాత మున్సిపాలిటీ క్యాంపస్, ఊమపాలయం బస్టాండ్ దగ్గర అవిన్ పార్లర్లు ఉన్నాయి. ఇక్కడ తయారు చేసిన ఉత్పత్తులు సిఎస్ఆర్, సుమంగళి జ్యూయలర్స్ వంటి ప్రముఖ నగల దుకాణాలకు వెళ్లే ఏర్పాట్లు చేశారు.

సంస్థ కార్యక్రమాల గురించి 'హెల్పింగ్ హార్ట్స్' వ్యవస్థాపకుడు ఎం గణేష్ ఇలా చెప్పారు. 'మానసిక ఒత్తిడికి గురైన వాళ్లకి చికిత్సతోనే చాలామంది సరిపెడతారు. కానీ వాళ్ల మెరుగైన జీవనం గురించి ఎవరూ ఆలోచించరు. ఇక్కడికి చేరుకున్న చాలామంది మహిళలు పేద కుటుంబాల నుండి వచ్చినవారు. వాళ్లకి చికిత్స చేసి, సొంత కాళ్లపై నిలబడే సామర్థ్యం వచ్చేలా వ్యాపార అవకాశాలు కూడా కల్పించాం. ప్రభుత్వ పథకం 'హోమ్ ఎగైన్' తోడ్పాటుతో ఇది సాధ్యమైంది. మొదటగా 8 మందిని ఎంపిక చేశాం.

ఈ ప్రాజెక్టులో భాగంగా వ్యాపారాలు చేసుకునే మహిళలకు అద్దె భవనాలు సమకూరుస్తాం. కుటుంబాలతో వెళ్లాలనుకునే వారికి కూడా ఆర్థికంగా చేయూతనిస్తాం. వైద్య చికిత్సకి కూడా సాయం చేస్తాం. కేర్‌టేకర్స్ వారి రోజువారీ జీవితాన్ని గైడ్ చేసేలా ప్రణాళికలు వేశాం' అని వివరించారు.

ఈ మహిళలు ఏదేని విద్యలో ప్రావీణ్యం సంపాదించడం, ఆదాయం సమకూర్చుకోవడంపై సైక్రియాట్రిస్ట్ జెఎస్ అబిషా ఇలా చెబుతున్నారు. 'ఈ కార్యక్రమాలు వారిని సమాజానికి దగ్గర చేస్తాయి. వారిలో ఉన్న ఆత్మన్యూనతని దూరం చేస్తాయి. ఆర్థిక స్వేచ్ఛ వారిని సొంతంగా ఎదిగేలా ప్రోత్సహిస్తుంది' అంటున్నారు.

మానసిక ఒత్తిడి, తదనంతర పరిణామాల గురించి కూడా అబిషా వివరించారు. 'వీధుల నుండి రక్షించబడిన చాలామంది మహిళలు స్కిజోఫ్రెనియా, బైపోలార్ డిజార్డర్, సోమాటోఫార్మ్ డిజార్డర్లతో బాధపడుతుంటారు. దీర్ఘకాలిక చికిత్స, కౌన్సెలింగ్‌తో వాళ్లు కోలుకోగలరు.

ఇక్కడ చాలామంది అలా కోలుకున్న తర్వాత తిరిగి కుటుంబాలతో కలిశారు. కుటుంబాలు అంగీకరించని కొంతమంది తమంతట తాముగా జీవించడానికి మిగిలిపోతారు' అని అబిషా చెప్పారు. మానసిక సమస్యతో బాధపడుతున్న ఆ మహిళలను సమస్య నుండి బయటపడేయడం, ఆర్థిక స్వావలంబన చూపించడం వంటి కార్యక్రమాలు అన్ని చోట్లా రావాలని ఆశిద్దాం.

టాలీవుడ్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ కన్నుమూత

తెలుగు సినీ ఇండస్ట్రీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ దర్శకుడు ఏ ఎస్ రవి కుమార్ చౌదరి కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆకాశ్ హీరోగా, అర్జు గోవిత్రికర్ హీరోయిన్‌గా నటించిన 'మనసుతో...' సినిమాతో ఎ.ఎస్. రవికుమార్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. వి. ఆనంద ప్రసాద్ ఆ సినిమాను నిర్మించారు. గోపీచంద్ హీరోగా ఎ.ఎస్. రవి కుమార్ చౌదరి తెరకెక్కించిన యజ్ఞం సినిమాతో ఆయనకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాను ఈతరం ఫిలిమ్స్ పతాకంపై పోకూరి బాబూరావు నిర్మించారు. ఆ బ్యానర్ లోనే 'ఏం పిల్లా... ఏం పిల్లడో' సినిమానూ తనీష్ హీరోగా రవికుమార్ తెరకెక్కించారు. ఆపైన బాలకృష్ణతో 'వీరభద్ర', సాయి ధరమ్‌తో 'పిల్ల నువ్వు లేని జీవితం', గోపిచంద్‌తో 'సౌఖ్యం', నితిన్‌తో 'ఆటాడిస్తా' వంటి సినిమాలను రూపొందించారు. ఇటీవల రాజ్ తరుణ్‌తో 'తిరగబడరా సామి' సినిమాకు దర్శకత్వం వహించారు. రవికుమార్ మృతికి తెలుగు ఇండస్ట్రీ ప్రముఖులు తీవ్ర సంతాపం ప్రకటించారు.

సెట్స్‌పై 'సూర్య -46'

సూర్య, వెంకీ అట్లూరి కాంబోలో తెరకెక్కుతున్న సినిమా రెగ్యులర్ షూటింగ్ బుధవారం నుండి ప్రారంభమైంది. 'సూర్య 46'వ చిత్రంగా రూపొందుతోన్న ఈ ప్రాజెక్టును సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదలవుతోంది. షూటింగ్ ప్రారంభమైన సందర్భంగా 'వేడుక, భావోద్వేగం, వినోదం వైపు తొలి అడుగు' అంటూ సూర్య ముందుకి అడుగు వేస్తున్న పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. 'ప్రేమలు' సినిమాలో నటించిన మమిత బైజు ఈ చిత్రంలో సూర్య సరసన నాయకగా నటిస్తున్నారు. ఈ మూవీతో రవీనా టాండన్ సెకండ్ ఇన్నింగ్ మొదలుపెడుతున్నారు. రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాని 2026 వేసవిలో విడుదల చేయాలని చూస్తున్నారు.

13న తెలుగులో 'పాపా' విడుదల

మంచి కథా, కథనం ఉన్న తమిళ, మలయాళ, కన్నడ చిత్రాలకు తెలుగులో మంచి ఆదరణ ఉంటోంది. అందుకే అక్కడ హిట్టయిన చిత్రాలన్నీ తెలుగులోనూ విడుదలవుతున్నాయి. అలా తెలుగులో విడుదల కాబోతున్న తమిళ బ్లాక్ బస్టర్ చిత్రం 'డాడా'. కవిన్, అపర్ణాదాస్ జంటగా నటించిన ఈ చిత్రం తమిళంలో విడుదలై రికార్డులు సృష్టించింది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో 'పాపా' పేరుతో విడుదల కాబోతోంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. 'పా పా' చిత్రాన్ని జేకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకులు ఎ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్ చేతుల మీదుగా విడుదల చేశారు.

'కుబేర'.. 'పిపీ డుమ్ డుమ్..' సాంగ్ విడుదల

ధనుష్-రష్మిక హీరో హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగార్జున కీలక పాత్రలో నటించారు. శేఖర్ కమ్ముల గిగోస్ క్రియేషన్స్‌తో కలిసి ఎస్వీసీ ఎల్ఎల్‌పీపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్ రావు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 20న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుండి 'పిపీ డుమ్ డుమ్' అనే పాటను విడుదల చేశారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటకు చైతన్య పింగళి లిరిక్స్ అందించారు. ఇంద్రావతి చౌహాన్ ఆలపించారు.

'వార్ 2' డబ్బింగ్‌లో ఎన్టీఆర్

వార్ 2 సినిమా కోసం ఎన్టీఆర్ తన పాత్ర కోసం డబ్బింగ్ పనులు మొదలు పెట్టారు. ఈ సినిమాలో హృతిక్‌రోషన్‌తో కలిసి ఆయన నటించిన విషయం తెలిసిందే. యష్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్ నటిస్తున్న మొదటి బాలీవుడ్ సినిమా ఇదే కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. సౌత్ నుంచి నుంచి నార్త్ వరకూ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ పుట్టినరోజు కానుకగా వదిలిన వార్ 2 టీజర్ బాగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్న మేకర్స్ తాజాగా డబ్బింగ్ పనులు కూడా మొదలు పెట్టారు. ఎన్టీఆర్ తన పాత్ర కోసం డబ్బింగ్ పనులు ప్రారంభించారని వివరించారు.

తొలిసెట్లు కోల్పోయి మరీ..
టైటిల్ కొట్టిన యువ కెరటాలు

- గాఫ్, అల్కరాజ్‌కు ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లు

2025 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్స్‌ను 2వ సీడ్‌గా బరిలోకి దిగిన కార్లోస్ అల్కరాజ్(స్పెయిన్), కోకా గాఫ్(అమెరికా) చేజిక్కించుకున్నారు. వీరిద్దరూ కూడా ఫైనల్లో టాప్‌సీడ్ క్రీడాకారులను చిత్తుచేయడంతో పాటు.. తొలి సెట్లు చేజార్చుకొని మరీ టైటిల్ విజేతలుగా నిలువడం మరో విశేషం. గాఫ్ 21ఏళ్ల వయసులో కెరీర్ రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను, అల్కరాజ్ 22ఏళ్లకే ఐదో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను తమ తమ ఖాతాలో వేసుకున్నారు.

స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ తర్వాత ఎర్రమట్టి కింగ్ ఎవరా..? అనే టెన్నిస్ అభిమానులకు తక్కున గుర్తొచ్చేలా మరో యువ సంచలనం వెలుగులోకి వచ్చాడు. స్పెయిన్‌కు చెందిన మాజీ ఛాంపియన్ రఫెల్ నాదల్ ఈ టైటిల్‌ను ఏకంగా 14సార్లు ఈ టైటిల్‌ను కైవసం చేసుకొని రికార్డుపుటల్లోకెక్కాగా.. ఆ దేశానికే చెందిన 22ఏళ్ల కార్లోస్ అల్కరాజ్ వరుసగా రెండో ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను కైవసం చేసుకొని ఆ పేరును సార్థకం చేసుకున్నాడు. 2024లో తొలిసారి ఈ టైటిల్‌ను కొట్టిన అల్కరాజ్.. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగాడు. ఈ క్రమంలోనే 2025 ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ కైవసం చేసుకొన్నాడు. ఆదివారం(జూన్ 8న) జరిగిన ఐదుసెట్ల ఉత్కంఠ పోరులో తొలి రెండు సెట్లు ప్రత్యర్థికి కోల్పోయిన అల్కరాజ్.. ఆ తర్వాత మూడుసెట్లను చేజిక్కించుకొని విజేతగా నిలిచాడు. ఈ టైటిల్‌ను చేజిక్కించుకొనే క్రమంలో సుమారు ఐదున్నర గంటలు పోరాడి విజేతగా నిలిచాడు. ఫైనల్లో అల్కరాజ్ 4-6, 6-7(4-7), 6-4, 7-6(7-3), 7-6(10-2)తో టాప్ సీడ్ జెన్నిక్ సిన్నర్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. తొలి రెండు సెట్లు కోల్పోయి.. నాలుగో సెట్లో ఒక దశలో 3-5 (0-40)తో ఓటమి అంచుల్లో నిలిచిన అల్కరాజ్.. పుంజుకున్న తీరు యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా నాలుగు, ఐదు సెట్లను అల్కరాజ్ టై బ్రేక్‌లో చేజిక్కించుకొని మరీ విజేతగా నిలవడం మరో విశేషం. అల్కరాజ్ టైటిల్ విజేతగా నిలిచే క్రమంలో టాప్‌సీడ్ సిన్నర్, 8వ సీడ్ మసెట్టి, 12వ సీడ్ పాల్, 13వ సీడ్ షెల్టన్ వంటి సీడెడ్ క్రీడాకారులను చిత్తుచేశాడు. అల్కరాజ్-సిన్నర్‌ల మధ్య జరిగిన 2025 ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్.. ఆ టోర్నీ చరిత్రలో సుదీర్ఘంగా సాగిన (5 గంటల 29 నిమిషాలు) సింగిల్స్ ఫైనల్ మ్యాచ్‌గా నిలిచింది. అంతకుముందు 1982లో మాట్స్ విలాండర్-విలాస్ (4 గంటల 42 నిమిషాలు) నెలకొల్పిన రికార్డు ఈ మ్యాచ్‌తో కనుమరుగైంది. నాదల్, గుస్తావో కుయెర్టన్ తర్వాత వరుసగా రెండుసార్లు ఫ్రెంచ్ ఓపెన్‌ను టైటిల్ నిలబెట్టుకున్న ఘనత కూడా అల్కరాస్‌దే. 2022లో యుఎస్ ఓపెన్ కైవసం చేసుకొని టెన్నిస్ అభిమానులకు తన పేరును పరిచయం చేసిన అల్కరాజ్.. ఇప్పటివరకు ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇందులో రెండు (2024, 2025) ఫ్రెంచ్ ఓపెన్, మరో రెండు వింబుల్డన్ (2023, 2024) గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు కాగా.. 2022లో యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు ఉన్నాయి.

కోకా గాఫ్ అంతకుమించి...

మహిళల సింగిల్స్ టైటిల్‌ను సాధించిన అమెరికా యువ సంచలనం కోకా గాఫ్ అంచాలకు మించి రాణించింది. కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్‌ను సాధించిన గాఫ్.. ఈ టోర్నీలో 2వ సీడ్‌గా బరిలోకి దిగింది. శనివారం(జూన్ 7న) జరిగిన ఫైనల్లో టాప్‌సీడ్, బెలారస్‌కు చెందిన అర్యానా సబలెంకపై మూడుసెట్ల హోరాహోరీ పోరులో విజయం సాధించింది. అమెరికా టీనేజర్ కోకా గాఫ్ చిన్నతనం నుంచే వార్తల్లో నిలుస్తూ వచ్చింది. రెండేళ్ల క్రితం యుఎస్ ఓపెన్ ట్రోఫీతో సంచలనం సృష్టించిన గాఫ్.. ఇప్పుడు ఏకంగా ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌తో తన కలను సాకారం చేసుకుంది. 'నేను 2025 ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ అవుతాను' అని ఒక బుక్‌లో రాసుకున్నా. అప్పట్నుంచి అద్దంలో నన్ను నేను చూసుకుంటూ విజయం నాదే అని పదే పదే అనుకునేదాన్ని. ఈ సూత్రం నా విషయంలోనూ నిజమైంది' అని విజయం సాధించిన అనంతరం పేర్కొంది. ఫైనల్లో గాఫ్‌కు టాప్ సీడ్ అర్యానా సబలెంక నుంచి ఆమెకు గట్టి పోటీ ఎదురైంది. తొలి సెట్‌ను 6-7(5-7)తో కోల్పోయింది. ఆ తర్వాత అసమాన పోరాటపటిమను కనబరిచిన గాఫ్.. తన ఫోర్ హ్యాండ్ షాట్లతో చెలరేగి రెండో సెట్‌ను 6-2తో గెలుచుకుంది. మూడో సెట్‌లోనూ సబలెంకపై పైచేయి సాధించింది. బ్రేక్ పాయింట్లు సాధిస్తూ.. పదునైన షాట్లతో ఆమెను నిలువరించిన గాఫ్ 6-4తో గెలుపొంది తన ఫ్రెంచ్ ట్రోఫీ కలను నిజం చేసుకుంది. తద్వారా లెజెండ్ సెరెనా విలియమ్స్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ సాధించిన రెండో అమెరికన్‌గా గాఫ్ రికార్డు పుటల్లోకెక్కింది.

- స్పోర్ట్స్ డెస్క్

టైటిళ్లు విజేతలుగా నిలిచారిలా...

కార్లోస్ అల్కరాజ్...

ఫైనల్	సిన్నర్(ఇటలీ)పై 4-6, 6-7(4-7), 6-2, 7-6(7-3), 7-6(10-2)
సెమీస్	మసెట్టి(ఇటలీ)పై 4-6, 7-6(7-3), 6-0, 2-0
క్వార్టర్స్	టామీపాల్(అమెరికా)పై 6-0, 6-1, 6-4
ప్రీక్వార్టర్స్	షెల్టన్(అమెరికా)పై 7-6(10-8), 6-3, 4-6, 6-4
మూడోరౌండ్	జుంహర్(బోస్నియా)పై 6-1, 6-3, 4-6, 6-4
రెండోరౌండ్	మారజాసన్(నెథర్లాండ్స్)పై 6-1,4-6, 6-1, 6-2
తొలిరౌండ్	జెప్పేరి(ఇటలీ)పై 6-3, 6-4, 6-2

కోకా గాఫ్..

ఫైనల్	సబలెంక(బెలరాస్)పై 6-7(5-7), 6-2, 6-4
సెమీస్	బోయ్‌సన్(ఫ్రాన్స్)పై 6-1, 6-2
క్వార్టర్స్	కీస్(అమెరికా)పై 6-7(6-8), 6-4, 6-1
ప్రీక్వార్టర్స్	అలెగ్జాండ్రోవా(రష్యా)పై 6-0, 7-5
మూడోరౌండ్	బౌజ్‌కోవా(చెక్)పై 6-1, 7-6(7-3)
రెండోరౌండ్	వెటెంటోవా(చెక్)పై 6-2, 6-4
తొలిరౌండ్	గడక్కి(ఆస్ట్రేలియా)పై 6-2, 6-2

CHANGE OF SURNAME

The following personal Surnames have been update in all records as per SSC Marks List/ Aadhaar for all Future Purposes
TO BE READ AS :
1) Poduri Alivelu Mangatayaru (New Name) in place of Mangatayaru Vadlamannati
2) Arepalli Mallika (New Name) in place of Mallika Vadlamannati

సిరాతో చెక్కిన నిశ్శబ్ద విప్లవం

రాజ్యాంగంపై గవాయ్ ప్రశంసలు

న్యూఢిల్లీ : 'అనేక దశాబ్దాల క్రితం భారతదేశంలోని చాలామంది పౌరుల్ని అంటరానివారు అని పిలిచేవారు. వారిని అపవిత్రులుగా చూసేవారు. వారిని తమకు చెందని వారిగా పరిగణించే వారు. తమ కోసం తాము మాట్లాడలేరని అనే వారు. కానీ ఈ రోజు మనమంతా ఉన్నాం. అదే వర్గానికి చెందిన వ్యక్తి ఇవాళ దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్నాడు. మీ ముందు బహిరంగంగా మాట్లాడుతున్నాడు' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చెప్పారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఈ మాటలతో గవాయ్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గాయత్రి చక్రవర్తి స్పివాక్ సెమినార్ వర్క్ 'సబాల్టర్న్ (అణచివేతకు గురైన వ్యక్తి) మాట్లాడగలడా?'ను ప్రస్తావించారు. సబాల్టర్న్‌లు మాట్లాడగలడని, అయితే అతను చెప్పేది ఈ సమాజం వింటుందా అనేదే ప్రశ్న అని ఆయన అన్నారు. సబాల్టర్న్ అనే పదం సామాజికంగా, రాజకీయంగా తక్కువ ర్యాంక్ కలిగిన వ్యక్తులు లేదా సమూహాలను సూచిస్తుంది. అంటే అణచివేతకు గురైన వారిని గురించి చెప్పేటప్పుడు ఈ పదాన్ని వాడతారు. భారత రాజ్యాంగాన్ని గవాయ్ ప్రశంసిస్తూ సమాజంలోనూ, అధికారంలోనూ అన్ని వర్గాల వారికీ సమాన స్థానం ఉండాలన్న విషయాన్ని అది చాటిచెప్పిందని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాలకు రాజ్యాంగం అనేది చట్టపరమైన చార్టర్ లేదా రాజకీయ చట్రం కాదని, అది ఓ భావన, జీవనాడి, సిరాతో చెక్కిన నిశ్శబ్ద విప్లవమని చెప్పారు.

VISTAAR FINANCE
విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : ప్లాట్ నెం. 59 మరియు 60- 23, 22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎమ్ 2వ స్టేజ్, బెంగళూరు-560076. www.vistaarfinance.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, సెక్షన్ 13 (2) కింద నోటీసు.
విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆస్తిపై రుణం పొందిన క్రింది రుణగ్రహీతలు మరియు రుణం యొక్క సమాన నెలవాయిదాలు (ఇఎమ్ఐలు) చెల్లించడంలో విఫలమయ్యారు మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి రుణ ఖాతా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడింది. రుణగ్రహీతలు రుణాన్ని అందించడానికి స్థిరాస్తి యొక్క భద్రతను అందించారు వాటి వివరాలు దిగువన వివరించబడ్డాయి. రుణం యొక్క వివరాలు మరియు రుణగ్రహీతలు **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కి** చెల్లించవలసిన బకాయిలు మరియు మొత్తాలు కూడా ఇక్కడ క్రింద సూచించబడ్డాయి. కింద సంతకం చేసిన వారు **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కావడం వలన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలుపునది ఏమనగా ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు వారి పేర్లకు వ్యతిరేకంగా సూచించిన బకాయిలను తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు తిరిగి చెల్లించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 (SARFAESI) చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) కింద సంతకం చేసినవారు అతనికి ఇవ్వబడిన అధికారాలలో ఏదైనా ఒకదానిని అమలు చేసి ఆస్తిని స్వాధీనం మరియు విక్రయించుకోవచ్చును. ఇక్కడ క్రింద వివరించిన ఆస్తితో వ్యవహరించవద్దని సాధారణ ప్రజలకు సూచించబడింది.

అకౌంట్ నెం.	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు	లోను బకాయి మొత్తం (ఐఎన్ఆర్ లో)	నాటికి బకాయి మొత్తం
0176SBM L01435	1.శ్రీ/శ్రీమతి. రవి కిరణ్ తేలు 2. శ్రీ/శ్రీమతి. వరలక్ష్మి తేలు 3. శ్రీ/శ్రీమతి. రంగమ్మ తేలు	Rs. 29,55,580.10,/-	19-05-2025

సెక్యూర్డ్ అసెట్ వివరణ : విజయవాడ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ, దుర్గాపురం లో ఉన్న డో.నం. 24-1-71ఎ ప్రకారం ట్యాక్స్ రసీదు ప్రకారం మూల్యాంకనం నం.1073046269, ఇంటి నం. 24-1-9/7, ఎన్‌టిఎస్ నం.229, బ్లాక్ నం.5, రెవెన్యూ వార్డు నం.14లో కలిగి ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ కొలిచే పరిధి 150.06 చ.గ.లు. **హద్దులు :** ఉత్తరం : పురం భాస్కరరావు, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, తూర్పు : మరకంటి రామ కోటయ్య, పడమర : పసుపులేటి నారాయణ రావు మొదలైనవారు.

తేది : 10.06.2025 **అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

22న గీతం ప్రవేశ పరీక్ష

● 19లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం

ప్రజాశక్తి - మధురవాడ

ప్రస్తుత విద్యాసంవత్సరంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పరిధిలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 22న జాతీయస్థాయిలో 12 రాష్ట్రాలలో ఎంపిక చేసిన 42 పట్టణాలలో ఆన్‌లైన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (గ్యాట్-2025) నిర్వహిస్తున్నట్లు గీతం అడ్మిషన్ల డైరెక్టర్ ఎం.జిఎస్. తెలిపారు. గ్యాట్ ప్రవేశపరీక్ష పూర్తివివరాలకు గీతం వెబ్‌సైట్ ఎ.ఎ.ఎ.జిఐటిఎ.ఎం.ఎ.ఇ.యు పరిశీలించాలని, ఈ నెల 19లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ (బిటెక్, ఎంటెక్), ఫార్మసీ (బి.ఫార్మసీ, ఎమ్.ఫార్మసీ), ఆర్కిటెక్చర్ (బిఆర్క్, ఎమ్.ఆర్క్), మేనేజ్‌మెంట్ (ఎంబిఎ, బిబిఎ, బికామ్), సైన్స్ (బిఎస్సీ, ఎమ్మెస్సీ), లా (బిఎ.ఎల్ఎల్‌బి, బిబిఎ ఎల్ఎల్‌బి), హ్యుమానిటీస్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలు ఉంటాయన్నారు.

ఇంటర్ విద్యార్థులకు సైన్స్ డిగ్రీ కోర్సులు

ఇంటర్మీడియట్ సైన్స్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్‌లో నాలుగేళ్ల బిఎస్సీ (ఆనర్స్) కోర్సులు, మూడేళ్ల బిఎస్సీ కోర్సు అందుబాటులో ఉన్నాయన్నారు. పిజి స్థాయిలో అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటాసైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్‌లో రెండేళ్ల ఎంఎస్‌సి కోర్సులు, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామన్నారు.

పారా మెడికల్ కోర్సులు

వైద్య ఆరోగ్యరంగంలో పెరుగుతున్న ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని, గీతం వర్శిటీ విశాఖ ప్రాంగణంలో బిఎస్‌సి మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ, బిఎస్‌సి ఎమర్జెన్సీ మెడిసిన్, ఫిజియోథెరపి, నర్సింగ్ కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు.

కామర్స్ మరియు మేనేజ్‌మెంట్ కోర్సులు:

మేనేజ్‌మెంట్ విద్యపై ఆసక్తి గల విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా యుజి స్థాయిలో బికాం, బిబిఎ (బిజినెస్ ఎనలిటిక్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్), జనరల్ బిబిఎ కోర్సులు, పిజి స్థాయిలో ఎంబిఎ కోర్సు నిర్వహిస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో నిపుణుల ప్రాధాన్యత దృష్ట్యా ఎపి మెడ్‌టెక్ జోన్, అకాడమి ఆఫ్ హస్పిటల్ మేనేజ్‌మెంట్‌తో సంయుక్త సహకారంతో హస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ కోర్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

పోలవరం బ్యాక్‌వాటర్‌తో ముంపు గ్రామాల్లో వరద భయం

ప్రజాశక్తి - వీఆర్‌పురం (అల్లూరి జిల్లా)

పోలవరం బ్యాక్‌వాటర్‌తో మళ్లీ ముంపు గ్రామాల్లో వరద భయం మొదలైంది. జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో కురిసే భారీ వర్షాలకు బ్యాక్‌వాటర్ పోటుతో వరద ముంపు భారీస్థాయిలో ఉండే అవకాశాలు ఉండటంతో నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల నిర్వాసితులు భయాందోళనతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకునేందుకు ఇళ్లు పూర్తవకపోవడానికి వెళ్లలేకపోతున్నారు. ఈ సంవత్సరం కూడా చాలామంది నిర్వాసితులు సమీప గుట్టల్లో పాకలు వేసుకుని ఉండేలా గోదావరి నదీతీర గ్రామాల్లో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వం శరవేగంగా పునరావాస ప్రక్రియ పనులు పూర్తిచేస్తే అక్కడికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికైనా నిర్వాసిత కాలనీల్లో పనులు త్వరగా పూర్తి చేయాలని పోలవరం నిర్వాసితులు కోరుతున్నారు.

'కుప్పం'కు స్వయం ప్రతిపత్తి

● కలెక్టర్‌కు నిర్వహణ బాధ్యతలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కుప్పం పట్టణాభివృద్ధి అథారిటీ (కాడా)కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రణాళికశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2018లో కుప్పంను అథారిటీగా ప్రకటించగా, తరువాత కాలంలో ఇది మరుగున పడిపోయింది. తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గతేడాది జులైలో దీనిని పునరుద్ధరించారు. తాజాగా దీనిని స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా ప్రణాళికశాఖ ప్రకటించింది. దీనికి చిత్తూరు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కాడా పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపైనా ఆయన పర్యవేక్షించాల్సి ఉంటుందని ప్రణాళికశాఖ పేర్కొంది.

'సారీ' చెప్పిన మస్క్

● ట్రంప్‌పై పెట్టిన పోస్టులు చాలా దూరం వెళ్లాయి
● టెస్లా అధినేత యూ-టర్న్... అధ్యక్షుడితో సయోధ్యకు యత్నాలు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పలు విమర్శలు చేసిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ ఇప్పుడు సయోధ్య కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ట్రంప్ వ్యతిరేకంగా పోస్టులు పెట్టినందుకు విచారం వ్యక్తం చేశారు. 'అవి చాలా దూరం వెళ్లాయి' అని వ్యాఖ్యానించారు. వివాదాస్పద వ్యయ బిల్లుకు అనుకూలంగా ఓటేసే రిపబ్లికన్లను శిక్షిస్తానంటూ మస్క్ చేసిన ప్రకటనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది జరిగిన కొద్ది రోజులకే మస్క్ యూ-టర్న్ తీసుకున్నారు. మస్క్ బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో 'గత వారం అధ్యక్షుడు ట్రంప్ గురించి పెట్టిన కొన్ని పోస్టులపై విచారం వ్యక్తం చేస్తున్నాను. అవి చాలా దూరం వెళ్లాయి' అని తెలిపారు.

ట్రంప్, మస్క్ మధ్య సంబంధాలు గత వారం బాగా దెబ్బతిన్నాయి. ఇరువురూ సామాజిక మాధ్యమాల్లో ఒకరిపై ఒకరు ఆరోపణలు, హెచ్చరికలు చేసుకున్నారు. వేగంగా మారిన పరిణామాలపై పరిశీలకులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొని 2019లో జైలులోనే ఆత్మహత్య చేసుకున్న ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఫైల్స్‌లో ట్రంప్ పేరు ఉన్నదని, అందుకే అవి బయటికి రావడం లేదని మస్క్ చేసిన ఆరోపణతో వాతావరణం వేడెక్కింది. మస్క్ ఆరోపణపై ట్రంప్ ఘాటుగానే స్పందించారు. మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ రాకెట్, ఉపగ్రహ కాంట్రాక్టులను రద్దు చేస్తానని హెచ్చరించారు. ఆ తర్వాత మస్క్ తన పోస్ట్‌ను తొలగించిన సంగతి తెలిసిందే.

నేటి నుంచి ఇగ్నో వార్షిక పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖ)

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) 2025 వార్షిక పరీక్షలు గురువారం నుండి ప్రారంభమవుతున్నాయని ప్రాంతీయ కేంద్ర సీనియర్ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు తెలిపారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేశామని, సుమారు 5000 మంది పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు

హాల్ టికెట్లు విశ్వవిద్యాలయం వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వాటిని డౌన్‌లోడ్ చేసుకొని, దానితో పాటు గుర్తింపు కార్డు తీసుకొని పరీక్షలకు హాజరు కావాలని కోరారు. మొబైల్ ఫోన్స్ తదితర సాంకేతిక ఉపకరణాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇగ్నో జారీ చేసిన గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎంవిపి.కాలనీ ఉషోదయ జంక్షన్‌లో ఉన్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని లేదా సంబంధిత పరీక్షా కేంద్రాలను ముందుగానే సంప్రదించాలని సూచించారు.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

FORM No. I.T.C.P 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 471of 2024 in OA No. 607 of 2022
Punjab National Bank, Circle SASTRA Centre, Governorpeta, Vijayawada, Krishna District.
Versus
M/s Sri Surya Cotton Traders & others

To,
(CD-1) **M/s Sri Surya Cotton Traders,** Rep. by its Prop. **Sri. Gundreddy Venugopal Reddy,** 416 & 417, Shop No. 22, 2nd Floor, Fancy Distributers Plaza, Sangidigunta, Guntur District-522003.
(CD-2) **Sri. Gundreddy Venugopal Reddy, S/o Sri. Siva Naga Feddy,** Sole Proprietor, D.No.4-23-42, Muthulareddy Nagar, Amaravathi Road, Guntur District-522007.
(CD-3) **Sri. Siva Naga Reddy, S/o Subba Reddy,** D.No.4-23-42, Muthulareddy Nagar, Amaravathi Road, Guntur District-522007.

Whereas in execution of **Recovery Certificate dated 08.08.2024 in O.A No. 607/2022** for **Rs.3,71,04,297/- (Rupees three crore seventy one lakhs four thousand two hundred and ninety seven only)** along with pendentallite and future interest @ 10.85% p.a. compounded with monthly rests from 16.07.2022 till realization / date of payment and the cost become due against you forwarded by the **Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam,** the undersigned has ordered the sale of the under mentioned immovable properties.
You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.
It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE PROPERTIES

Item No.1 (Property belongs 3rd Defendant i.e Sri. Siva Naga Reddy, covered by Sale Deed bearing Document No.4994/2014 dated 10.10.2014 registered at SRO-Tadikonda):- All that piece and parcel of the vacant land measuring an extent of 553 Sq.yrds or 462.36 Sq.Mtrs, an extent of 1.36 Cents out of Ac. 2.71 Cents located at Door No. 79/1H, of Nidumukkala, Plot No.1, Near Tdikonda Cross Road, Amaravathi Road, Nidumukkala Village, Tadikonda Mandal, Guntur District and **bounded by: East:** Plot No.2 Site -114'3"; **West:** Property of others - 70'6"; **North:** Property of Buddi Bhaskara Rao - 70'6"; **South:** Guntur to Amaravathi Road -58'6".
Item No.2 (Property belongs 3rd Defendant i.e Sri. Siva Naga Reddy, covered by Sale Deed bearing Document No. 4994/2014 dated 10.10.2014 registered at SRO-Tadikonda):- All that piece and parcel of the vacant land measuring an extent of 872 Sq.yrds or 729.23 Sq.mtrs, an extent of 1.36 Cents out of Ac. 2.71 Cents located at Door No.79/1H, of Nidumukkala, Plot No. 1, Near Tadikonda Cross Road, Amaravathi Road, Nidumukkala Village, Tadikonda Mandal, Guntur District and **bounded by: East:** Plot Nos. 3 to 8 Site -161', **West:** Plot No.1 - 114'3"; **North:** Property of Buddi Bhaskara Rao -70'6"; **South:** Guntur to Amaravathi Road - 58'6".
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 27th May 2025)
(Avasarala Anil)
Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra
జోనల్ ఆఫీసు, విజయవాడ: 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం.: 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర-520007, Ph :0866-2431225, email: zmvijayawada@mahabank.co.in

స్వాధీనతా ప్రకటన (రూలు 8(1)

ఏదైతే, క్రింది సంతకందారు, **బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 02.04.2025** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీతలు & హామీదారులు **1. మెసర్స్ వెంకట ప్రసున ట్రేడర్స్ ప్రతినిధియైన దీని పార్టనర్స్,** డోర్ నం.2-31-69, నందులపేట, కవిరాజు స్ట్రీట్, గాంధీనగర్, తెనాలి-522201, గుంటూరు, ఆం.ప్ర (రుణగ్రహీత), **(2) శ్రీ పెరల వెంకట రావు (మేనేజింగ్ పార్టనర్),** ఫ్లాట్ నం.202, 2వ బ్లాక్, శ్రీహరి నివాసం అపార్టుమెంట్, అమరావతి రోడ్, రామచంద్రా ఫర్నీచర్ వెనుక వైపు, నాగరాలు, గోరంట్ల, గుంటూరు-522034 (హామీదారు), **(3) శ్రీమతి పాలకూరు ఎన్‌వివిఎల్ ప్రసూన (పార్టనర్),** డోర్ నం.2-31-68,69, కవిరాజు స్ట్రీట్, న్యూ ఎస్‌బిఐ బ్రాంచి ఎదురుగా, నందులపేట, తెనాలి, గుంటూరు, ఆం.ప్ర-522 201 (హామీదారు/ తాకట్టుదారు), అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా దిగువ పేర్కొనబడిన **రూ.8,23,80,839/- (రూపాయలు ఎనిమిది కోట్ల ఇరువై మూడు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల ముప్పై తొమ్మిది మాత్రమే) ప్లస్ 03.11.2024** నుండి వర్తించినట్లుగా అమలుచేయని వడ్డీ/తదుపరి వడ్డీ **ప్లస్ ఖర్చులు & ఇతర వ్యయాలు** మొ॥వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. నోటీసును అక్నాలెడ్జిమెంట్ డ్యూ గల రిజిస్టర్డు పోస్టు మరియు స్పీడ్ పోస్టు ద్వారా పంపబడినది. రుణగ్రహీత/తాకట్టుదారులు/హామీదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు, హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **11.06.2025న** ఇందు దిగువ వివరించిన ఆస్తులను భౌతిక స్వాధీనంచేసుకొన్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత/ తాకట్టుదారు/ హామీదారు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో లావాదేవీలు జరుపుట అనునది, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు పై పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.
సెక్యూరిటీ వివరాలు: హైపోతికేషన్
(ఎ) ఎగ్జిక్యూటంట్స్ పేరు: మెసర్స్ వెంకట ప్రసున ట్రేడర్స్ ప్రతినిధియైన దీని పార్టనర్స్
(బి) చార్జ్ స్వభావం: హైపోతికేషన్
(సి) సెక్యూరిటీ వివరణ: స్టాక్ & బుక్ డెట్స్ ల హైపోతికేషన్
తాకట్టు:
(ఎ) ఎగ్జిక్యూటంట్స్ పేరు: శ్రీమతి పలుకూరు ఎన్‌వివిఎల్ ప్రసున
(బి) చార్జ్ స్వభావం: ఈక్విటేబుల్ తాకట్టు
(సి) సెక్యూరిటీ వివరణ:

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ:

సిటిఎస్ / టౌన్ సర్వే నం.472 తో మరియు 2266.24చ.మీ.ల విస్తీర్ణంతో రిజిస్ట్రేషన్ జిల్లా గుంటూరు, సబ్-డిస్ట్రిక్ట్ గుంటూరు లో తెనాలి గ్రామం వద్దగల ల్యాండ్ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **ఉత్తరం వైపు:** అబ్దుల్ రహమాన్‌కు చెందిన ఆస్తి & టి.ఎన్.సి.క్లబ్ ఆస్తి-222', **తూర్పు వైపు:** నూకల వేణు గోపాల్ రావుకు చెందిన ఆస్తి మరియు ఇతరుల ఆస్తి-117', **పడమర వైపు:** కవిరాజు వీధి మున్సిపల్ బజారు-119'01", **దక్షిణం వైపు:** భార్తిపాడు రామయ్యకు చెందిన ఆస్తి మరియు అన్నపూర్ణమ్మ సత్రం ఆస్తి-197'-10".
జాబితా అనుబంధం ప్రకారం దాని అన్ని ఫిక్చర్స్ మరియు 2266.24చ.మీ.లు లేదా 2710.4చ.గ.ల విస్తీర్ణం పివాసిత/ కమర్షియల్ ల్యాండ్ తోసహా.
సెరాయి అసెట్ ఐడి: **20006827062.**
స్వాధీనతా తేది: **11.06.2025**

తేది: 11.06.2025 **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం: గుంటూరు. **బిఓఎం, విజయవాడ జోన్**

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పేరేచర్ల బ్రాంచ్ (01345), పేరేచర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522009

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (5) & 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీమతి పులుగు వెంకట భాగ్య లక్ష్మి (ఋణగ్రహీత), భర్త : శివ నారాయణ రెడ్డి, ఎ-5, పోలీస్ క్వార్టర్స్ లేన్, కోర్టు వెనుక, కన్నావారితోట, గుంటూరు - 522001. **శ్రీ పులుగు శివ నారాయణ రెడ్డి (సహ-ఋణగ్రహీత),** తండ్రి : బలరామిరెడ్డి, ఎ-5, పోలీస్ క్వార్టర్స్ లేన్, కోర్టు వెనుక, కన్నావారితోట, గుంటూరు - 522001 **(హెచ్‌టిఎల్ అకౌంట్ నెం.37497049402).**
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పేరేచర్ల బ్రాంచ్, పేరేచర్ల, గుంటూరు జిల్లా** యొక్క అధీకృత అధికారి **తేది.06-01-2025న (తేది.21.01.2025న ఈనాడు & డెక్కన్ క్రానికల్ దినపత్రికలలో డిమాండ్ నోటీసు ప్రచురించబడినది)** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 06-01-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.22,39,141/-** (అక్షరాల ఇరవై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల నూట నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.27.03.2025న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.02-04-2025న ఇంగ్లీష్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) మరియు తెలుగు (సాక్షి)** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.06-01-2025న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రర్డు డిస్ట్రిక్ట్, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, టౌన్ సర్వే కాని, గుంటూరు గ్రామ డి.నెం.578, 579, 568/1, 567-ఎ, రీసర్వే తరువాత గుంటూరు గ్రామ డి.నెం.లు 579, 578/1ఎ, 568/1ఎ, 567-ఎ, సమీప డోర్ నెం.15-15-79 లోని 18360 చ॥గ॥లు లేదా 15351.34 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో నిర్మించిన "తిరుమల గార్డెన్స్ అపార్ట్‌మెంట్" అను పేరు గల అపార్ట్‌మెంట్ నకు **హద్దులు: తూర్పు:** టి. లక్ష్మీ నారాయణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం :** తోట సాంబయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **మరలా తూర్పు :** 40' వెడల్పు రోడ్డు మరియు తోట వెంకటేశ్వర్లు గారి ఆస్తి, **మరలా తూర్పు :** తోట సాంబయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **మరలా దక్షిణం :** తోట వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** తొలుసూరి సదాశివరావు, తలారి రాము గార్ల ఆస్తి మరియు మంచికలపూడి శ్రీనివాసరావు గారి ఆస్తి, **ఉత్తరం:** బి. వెంకట సుబ్బయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **మరలా ఉత్తరం:** గుడి రామ్ ప్రసాద్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **మరలా పడమర :** అత్తోట చలపతిరావు గారికి చెందిన ఆస్తి, **మరలా ఉత్తరం :** అత్తోట శ్రీదేవి గారికి చెందిన ఆస్తి.
షెడ్యూల్-బి: (పైన తెలిపిన "ఎ" షెడ్యూలు స్థలం) లోని 50 ¾ చ॥గ॥లు లేదా 42.43 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్ధేశపు వాటాతో గల స్థలం అందు "తిరుమల గార్డెన్", "ఎ" బ్లాక్ అనగా వృషభాద్రి బ్లాక్, మూడవ అంతస్తులోని 1200 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో మరియు అన్ని ఎమినిటీస్ హక్కులు మరియు ఉమ్మడి దారులు, సదుపాయాలతో గల నివాస ఫ్లాట్ నెం.409 రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1488/2018, తేది.17.02.2018 ప్రకారం శ్రీమతి పులుగు వెంకట భాగ్యలక్ష్మి, భర్త : శివ నారాయణ రెడ్డి గారికి చెందినది. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

తేది: 10-04-2025 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: పేరేచర్ల **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ-520010. ఫోన్: 0866-2474781 / 2481731. సెల్: 7625079119.
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (నెం.54 యొక్క 2002) లోని సెక్షన్ 13(2) క్రింద

టు, **1. శ్రీ శ్రీనివాస రావు బెల్లంకొండ (దరఖాస్తుదారు),** నివాసం: 70-2-41/ఏ, కోనేరు కోటేశ్వర రావు వీధి, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. **2. శ్రీమతి పుష్ప లత బెల్లంకొండ (సహ-దరఖాస్తుదారు),** నివాసం: 70-2-41/ఏ, కోనేరు కోటేశ్వర రావు వీధి, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.
మీరు అనగా నెం.1 మరియు 2 గారితో కలిసి మా శాఖ నుండి హౌసింగ్ ఋణం దిగువ ఆస్తులు తనఖా ఉంచి పొందియున్నారు. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి మీలోని నెం.1 వారు **రూ.20,82,464/- (అక్షరాలా ఇరవై లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)** బకాయి అయినవారు **ది.03-06-2025** నుండి తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించ వలసియున్నది.

తనఖా ఆస్తి యొక్క వివరములు:

షెడ్యూల్-ఏ: కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామం & పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 402/2, పాత డోర్ నెం. 9-41, ప్రస్తుత డోర్ నెం. 26-33 లో ఉన్న "శ్రీ సాయి అవెన్యూ" అపార్ట్‌మెంట్‌లో మొత్తం విస్తీర్ణం 389.42 చదరపు గజాలు లేదా 325.42 చదరపు మీటర్ల స్థలంలో 25.96 చదరపు గజాలు లేదా 21.705 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అవిభక్త వాటాకు సంబంధించిన ఆస్తి. దీనితో పాటు ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్ నెం. 204, 800 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు 20 చదరపు అడుగుల పార్కింగ్ ఏరియాతో కలిపి మరియు అన్ని సులభ హక్కులు కలిగి ఉన్న స్థలంకు హద్దులు: **తూర్పు:** పంచాయతీ బజార్, **దక్షిణం:** పంచాయతీ బజార్, **పడమర:** గర్రె దుర్గమ్మ గారి ఆస్తి, **ఉత్తరం:** పంచాయతీ బజార్. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 202, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.
పైన తెలిపిన సదరు యాక్ట్ ప్రకారం, ఋణగ్రహీత ఆఖరిసారి తెలిపిన చిరునామా వద్ద దిగువ సంతకందారు ద్వారా ఈ నోటీసులు అతికింపచేసినారు. మీలో నెం.1&2 లను SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) క్రింద రిజిస్టర్ డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ రెండు నోటీసులు మీకు బట్వాడా కాకుండానే తిరిగి వచ్చినవి. కావున ఈ ప్రకటన ప్రచురించడమైనది. మీరు అనగా నెం.1&2 సదరు ఆమోదించబడిన నిబంధనలను ఉల్లంఘించి నందున మీ ఖాతాను ఎన్‌హెచ్ బి సూచనలను అనుసరించి **తేది:29-05-2025** న నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. కావున ఇందుమూలముగా మీకు తెలుపడమేమనగా పైన తెలిపిన మొత్తమును **ది.03-06-2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీతో ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనట్లయితే సర్ఫేసి యాక్ట్ క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పై ఈ క్రింద సంతకందారు తగిన చర్యలు తీసుకోనుటకు ఉపక్రమించెదరు. ఇంకా తెలుపునది ఏమనగా ఋణగ్రహీత/హామీదారులు సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నందు గల నియమములు పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది: 11-06-2025 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
equitas Small Finance Bank
(గతంలో ఈక్విటస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)
రిజిస్టర్డు ఆఫీసు: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా శాలై, చెన్నై, టిఎన్-600 002. ఫోన్: 044-42995000, 044-42995050.

డిమాండ్ నోటీసు
(సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

ఇందుమూలంగా దిగువ రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, **ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇఎస్‌ఎఫ్‌బి)** నుండి రుణం పొందియున్నారు. సదరు రుణగ్రహీతలు వారి రుణ ఖాతాలు మరియు లోన్ రిపేమెంట్ షెడ్యూలు ప్రకారం రిపేమెంట్ చేయుటలో విఫలం చెందినందున, ఆర్‌బిఐ చే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినవి. సెక్యూర్డ్ స్థిరాస్తి/లు, రుణం మరియు రుణగ్రహీతలచే చెల్లించు తేది నాటికి బకాయి మొత్తాల వివరాలు దిగువ పేర్కొనబడినవి. రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా తెలియజేయబడునది ఏమనగా, క్రింది సంతకందారు అధీకృత అధికారి, ది సెక్యూర్డ్ క్రెడిటర్ సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద దిగువ రుణగ్రహీతల పై చర్యలు తీసుకొనుట ప్రారంభించారు మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని, మరియు **ఈ నోటీసు యొక్క 60(అరవై) రోజుల్లోగా** వారి పేర్లకు ఎదురుగా సూచించిన బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన, క్రింది సంతకందారు సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన ఏదేని లేదా అన్ని అధికారాలను వినియోగించుకొని,
సదరు ఆస్తులను స్వాధీనంచేసుకొను మరియు వాటిని విక్రయించు అధికారాలను కలిగియుంటారు.

రుణగ్రహీత (ల) / హామీదారు(ల) పేరు: డిమాండ్ నోటీసు: 22.05.2025, 1. శ్రీమతి సతలూరు మేరి సుధ, భర్త శ్రీ జరుగుమల్లి రాజ్ కుమార్, 2. శ్రీ జరుగుమల్లి అరున్ సజీవ్ అంబేద్కర్, తండ్రి శ్రీ జరుగుమల్లి రాజ్ కుమార్, 3. శ్రీ జరుగుమల్లి రాజ్ కుమార్, తండ్రి శ్రీ జరుగుమల్లి రాజారావు, అందరి నివాస చిరునామా: ఇ.నం.127-6-319, జె.ఎస్.నగర్, నెక్స్‌టెన్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, గోరంట్ల, గుంటూరు-522 034, ఆం.ప్ర. **లోన్ అకౌంట్ నం. ఎల్ఎపి-700007614307. బకాయి మొత్తాలు: 19.05.2025** నాటికి **రూ. 32,42,304/- (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై రెండు వేల మూడు వందల నాలుగు మాత్రమే)., ఎన్‌పిఏ తేది: 12.05.2025.**

సెక్యూర్డ్ అసెట్/స్ యొక్క షెడ్యూలు: శ్రీమతి సతలూరు మేరి సుధచే స్వంతమైన నివాసిత ఆస్తి: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్-డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామపంచాయతి, ప్రస్తుతం గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ లిమిటెడ్ వద్ద గోరంట్ల గ్రామం యొక్క డోర్ నం.489, ఎక.11-68సెంట్లు,కు గాను 100చ.గ.ల సైటు ప్లాట్ నం.6 తూర్పు వైపు, ఆర్‌సిసి భవనముతోసహా. సరిహద్దులు: (బ్లాక్ నం.6): తూర్పు: ప్లాట్ నం.5 సైటు 47-3అ.లు, దక్షిణం: 33అ.ల వెడల్పు రోడ్డు-19అ.లు, పడమర: దాడి శ్రీను యొక్క డూప్లెక్స్ ఇల్లు-47-3అ.లు, ఉత్తరం: ఇతరుల ల్యాండ్-19అ.లు. ఈ పై సరిహద్దుల్లో **100చ.గ.లు లేదా 83-61చ.మీ.ల** విస్తీర్ణంతో సైటుతోపాటు దానికి అనుబంధ అన్ని ఈజిమెంటరీ మామూలు హక్కులు మరియు ప్రస్తుతం& తదుపరి రెండింటితో, నేలకు అటాచ్‌చేయబడిన ఏవేని పర్మనెంట్లీ ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన అన్ని భవనాలు& నిర్మాణాలతోసహా ఆర్‌సిసి భవనము.

తేది: 22.05.2025 **అధీకృత అధికారి,**
ప్రదేశం: చెన్నై **ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

SBFC
ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.103, ఒకటవ అంతస్తు, సి అండ్ బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, చకల గ్రామం, అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి (తూర్పు) ముంబై-400059.

డిమాండ్ నోటీసు

ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని పొందారు. ఆర్థిక సహాయం పొందినప్పటికీ రుణగ్రహీతలు/ తనఖాదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయినారని తెలియజేస్తున్నాము. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గ దర్శకాల ప్రకారం, ఎస్‌బిఎఫ్‌సి పుస్తకాలలో, ఇక్కడ పేర్కొన్న తేదీలలో ఖాతా నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (**SARFAESI చట్టం**) మరియు సెక్షన్ 13 (12) కింద **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి అందించబడిన అధికారాల వినియోగంలో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో పాటు డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. కింద రుణగ్రహీతలు/తనఖాదారులు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని కింద పేర్కొన్న సంబంధిత తేదీల నుండి 60రోజులలోపు, నోటీసులో పేర్కొన్న మొత్తానికి ఒప్పంద రేటుకు మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మొదలైనవాటితో సహా తిరిగి చెల్లించవలసి ఉంటుంది. వారి చివరిగా తెలిసిన చిరునామాలపై వారికి జారీ చేయబడిన నోటీసులు అందించబడని విధంగా తిరిగి వచ్చాయి మరియు దీని గురించి పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడం జరిగింది.

క్ర. సం.	రుణగ్రహీతల పేరు/చిరునామా	నోటీసు తేది మరియు ఎన్‌పిఏ	లోను మరియు బకాయి మొత్తం	సెక్యూర్డ్ అసెట్ వివరణ
1.	**1. మెసెర్స్. శ్రీ శ్రీనివాస స్టోర్స్, 2. శ్రీ.సిహెచ్ వెంకట శ్రీనివాసరావు, 3. శ్రీమతి. చనుమోలు పూర్ణశ్రీ, ఉన్న చిరునామా :** డో.నం.2-251/ఎ, మెయిన్ బజారు, వెలగలేరు గ్రామం, జి.కొండూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521229. మరియు **ఇక్కడ కూడా :** 1ఎ. మెసెర్స్.శ్రీ. శ్రీనివాస స్టోర్స్, కృష్ణాజిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రార్, జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామం, బేరింగ్ డో.నం.1-127, సర్వే నం.387/1, ఆంధ్రప్రదేశ్-521229.	**నోటీసు తేది : 06 మార్చి, 2025 ఎన్‌పిఏ తేది : 03 జనవరి, 2025**	**లోన్ అకౌంట్ నెం.: '4021060000114407-C (PR01025429)** మరియు **'4021060000136665-C (PR01076763)** లోన్ **మొత్తం : రూ.14,57,000.00/-** (పద్నాలుగు లక్షల యాభై ఏడు వేల రూపాయలు మాత్రమే) సౌకర్యం కొరకు **ఒప్పందం నం.4021060000114407-C (PR01025429) మరియు రూ.64,30,000.00/-** (అరవై నాలుగు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) సౌకర్యం కొరకు **ఒప్పందం నం.4021060000136665-C (PR01076763) పూర్తి బకాయి మొత్తం రూ.22,39,789/-** (ఇరవై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) **15 ఫిబ్రవరి, 2025 నాటికి**	కృష్ణాజిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రార్, జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామం వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ డో.నం.1-127, సర్వే నం.387/1 విస్తీర్ణం 387.2 చ.గ.లు. 325.248 చ.మీ.లు. కృష్ణా జిల్లా మైలవరం మరియు క్రింది **హద్దులు : తూర్పు :** దేవుని మాన్యం, **పడమర :** ఆర్ అండ్ బి రోడ్డు, **ఉత్తరం :** మండడపు గోవర్ధన రావు సైట్, **దక్షిణం :** చనుమోలు ఉమా మహేశ్వరరావు సైట్.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలకు ఈ నోటీసు ఇచ్చిన తేదీ నుండి 60 రోజులలోపు ఫ్యూచర్ ఇంట్రస్ట్ మరియు వర్తింపు కేబుల్ ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించాలని నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దాని కింద వర్తించే నిబంధనల ప్రకారం రుణగ్రహీతలు మరియు తనఖా పెట్టేవారి సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా సెక్యూర్డ్ అసెట్‌లకు వ్యతిరేకంగా ఈ నోటీసు తేదీ 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఏ రుణగ్రహీత, సురక్షితమైన రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో సూచించిన అతని సురక్షిత ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకూడదు.

తేది : 12.06.2025 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్**

Home First Finance Company India Limited
homefirst We'll take you home
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

స్వాధీనతా నోటీసు

రెఫ్: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 యొక్క సబ్ రూల్ (1) క్రింద స్వాధీనతా నోటీసు.

ఏదైతే, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, ... సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క నెం.54) ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ... నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలో ... SARFAESI ... సెక్షన్ 13 ... [illegible]

క్ర. సం.	ఖాతా, రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుల పేరు	తనఖా ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయి (రూ.లో)	స్వాధీనత తేది
1.	[illegible]	ఇల్లు-డో.నం.1019, గుంటూరు జిల్లా, ... [illegible]	05-April 2025	11,12,835	09-June 2025
2.	[illegible]	ఫ్లాట్- డో.నం.4-8 ... [illegible]	05-April 2025	10,46,846	09-June 2025

[illegible]

తేది : 12.06.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

కౌలు రైతులకు 'అన్నదాతా.. సుఖీభవ'

- యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు
- 'సామూహిక రాయభారం'లో

కౌలు రైతుల సంఘం డిమాండ్

కమీషనర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న హరిబాబు. కృష్ణయ్య, కౌలురైతులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కౌలు రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం వర్తింపు, యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇతర పలు సమస్యలపై ఎపి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన 'సామూహిక రాయభారం' కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంగళగిరి మెయిన్ రోడ్డులో ఏర్పాటుచేసిన సభ కార్యక్రమం అనంతరం వందలాదిగా కౌలు రైతులు ప్రదర్శనగా సిసిఎల్ఎ కార్యాలయానికి వెళ్లి, అక్కడ కొద్దిసేపు తమ నిరసన తెలిపి, సిసిఎల్ఎ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఉరికొయ్యకు రైతులు వేలాడుతున్నట్లుగా తెలిపిన నిరసన అందరినీ కదిలించింది. అదేవిధంగా సమీపంలో ఉన్న వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయానికి చేరుకుని అక్కడ తమ నిరసన తెలియజేసిన అనంతరం అధికారులు వినయ్ చంద్, పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూమి స్వభావంతో నిమిత్తం లేకుండా ప్రతి పంటను ఇ-క్రాప్ చేయాలని, వాస్తవ సాగుదారుల పేరుతోనే ఇ-క్రాప్ నమోదు ఉండాలని, లంక భూములు సాగు చేస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని, దేవాదాయ భూములు సాగుచేస్తున్న వారికి కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నూతన కౌలు చట్టాన్ని తీసుకొస్తున్నామని చెప్పి ఏడాదిగా దాటవేత ధోరణి అవలంభిస్తుందన్నారు. ముసాయిదా చట్టంపై కౌలు రైతు సంఘం నిపుణులతో చర్చించిన అనంతరం 35 సవరణలు సూచిస్తూ వివరాలు మంత్రి అచ్చెన్నాయుడు, సిఎం చంద్రబాబుకు సమర్పించినట్లు చెప్పారు. అయినా ఇప్పటి వరకూ చట్టాన్ని తీసుకురాలేదని తెలిపారు. కౌలు రైతులను పట్టించుకోని, సంక్షేమ పథకాలు అమలు చేయని ప్రభుత్వం మంటగలిసి పోతుందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ప్రభుత్వాలు ఇందుకు నిదర్శమని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన కార్డుల్లో అధిక సంఖ్యలో బోగస్ కార్డులు ఉన్నాయని, వీటిలో ప్రభుత్వ పథకాలను అనర్హులు పొందారని తెలిపారు. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు ఉంటే కేవలం లక్ష మందికి గుర్తింపు కార్డులు ఇచ్చారన్నారు. కౌలు రైతుల విషయంలో వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని చెప్పారు. కొత్త కౌలు చట్టం తీసుకొస్తామని చెప్పి, నమూనా సిద్ధం చేసి, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించి కూడా చట్టాన్ని తొక్కిపెట్టడం దారుణమన్నారు. గుర్తింపు కార్డు అడిగితే విఆర్ఒలు భూమి సర్వే నెంబరు, ఖాతా నెంబరు, యజమాని ఆధార్ నెంబరు వంటి వివరాల కోరుతూ కౌలు రైతులను వేధిస్తున్నారని చెప్పారు. ఈ వివరాలు నమోదు చేసుకోవాల్సిన బాధ్యత వారిదేనన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ.. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చే విషయంలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అంతా బూటకమన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నట్లు చెప్పారు. కోస్తా ప్రాంతంలో రొయ్యలు, చేపల సాగు, రాయలసీమలో ఉద్యాన పంటలను సాగు చేయాలని సిఎం చెబుతున్నారని ఆహార పంటలను ఎవరు సాగు చేస్తారని ప్రశ్నించారు. పొగాకు, మిర్చి, మామిడి, కోకో పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఇప్పటికే నలుగురు పొగాకు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు తెలిపారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం 3వ స్థానంలో ఉందని, ఈ ప్రభుత్వ హయాంలో 1వ స్థానానికి చేరినా ఆశ్చర్యం లేదన్నారు. కౌలు రైతుల పోరాటానికి రైతు సంఘం పూర్తి మద్దతు ఉంటుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర పేరుతో కార్పొరేట్ వ్యవసాయన్ని ప్రోత్సహించాలని చూస్తోందన్నారు. విజన్ డాక్యుమెంట్ భాగంగా వ్యవసాయం చేస్తే కనీసం 50 ఎకరాలకు పైబడి చేయాలని పేర్కొన్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, భూ యజమానులకు తలొగ్గి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదన్నారు. సన్న, చిన్నకారు రైతులను వ్యవసాయానికి దూరం చేసే పని కూటమి ప్రభుత్వం చేస్తోందని చెప్పారు. కౌలు రైతుల పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు పంచికర్ల రంగారావు అధ్యక్షత వహించారు. సంఘం రాష్ట్ర నాయకులు ఎం రామాంజనేయులు, నాయకులు బాల రంగయ్య, ఎం వెంకటేష్, పివి ఆంజనేయులు, పాశం రామారావు, ఈమని అప్పారావు, కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

జగన్ లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించారు

- మహిళలు, పోలీసులపై దాడి జరిగింది
- బాధ్యులను కఠినంగా శిక్షించండి
- సిఎం చంద్రబాబు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రైతులకు పరామర్శ పేరుతో ప్రకాశం జిల్లాలోని పొదిలిలో వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులతో బుధవారం ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మహిళల పైన, పోలీసుల పైన రాళ్లదాడి జరిగిందని, దానికి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులను పరామర్శించడానికి వెళితే జిల్లా వ్యాప్తంగా జన సమీకరణ ఎందుకని ప్రశ్నించారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే, దాన్ని అలసత్వంగా భావిస్తున్నారని, దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రాజకీయ అజెండాతో చేసే ఇటువంటి పోకడలను అంగీకరించేది లేదన్నారు.జగన్ తన సొంత ఛానెల్‌లో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యాఖ్యలు చేశారని, ఆ వాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు భగ్గుమంటున్నారన్నారు. ఆ వికృత వ్యాఖ్యలను, ప్రచారాన్ని అన్ని వర్గాలు ఖండించినా జగన్ మాత్రం ఇప్పటికీ క్షమాపణలు చెప్పకపోగా ఎదురుదాడి చేస్తున్నారని సిఎం అన్నారు. ఇలాంటి వాళ్ల నాయకులుగా చలామణి అవుతానంటే ఎలా అని ప్రశ్నించారు. ఆడబిడ్డలు ఆవేదనతో నిరసన చేస్తే వారిపై దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోకేష్ పర్యవేక్షణలోనే పొదిలిలో టిడిపి అరాచకం

- మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రకాశం జిల్లా పొదిలిలో వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా టిడిపి ఉద్రిక్తతలు సృష్టించడం వెనుక మంత్రి నారా లోకేష్ హస్తం ఉందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గుంటూరులో ఆయన బుధవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటనను అడ్డుకోవడానికి టిడిపికి చెందిన మహిళలతో నల్లబెలూన్లు ఎగురవేయడం, చెప్పులు విసిరించడం వంటి ప్రయత్నాలు మంత్రి లోకేష్ స్వీయ పర్యవేక్షణలోనే జరిగాయని ఆరోపించారు. పోలీసులను ఉపయోగించుకొని టిడిపి కార్యకర్తలను జగన్ వద్దకు వెళ్లేలా చేస్తున్నారని తెలిపారు. తెనాలి పర్యటనలో కూడా ఇలాగే చేశారన్నారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక టిడిపి ఇలాంటి కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. జగన్ పర్యటనకు ఎన్ని ఆటంకాలు సృష్టించినా జనంలో ఉన్న అభిమానాన్ని పోగొట్టలేరన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా జగన్ పర్యటనలు చేయకూడదా? అని ప్రశ్నించారు. ఎల్లప్పుడూ ఒక్కరే అధికారంలో ఉండరని గుర్తుపెట్టుకోవాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైన టిడిపి కూటమి ప్రభుత్వం రైతులతో చర్చించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటనలో కుయుక్తులు పన్నడం తప్ప ఏమీ చేయలేదన్నారు. చేతనైతే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

డీన్, డైరెక్టర్, అసోసియేట్ డైరక్టర్లుగా నియమితులైన ఆచార్యులతో ఎయు విసి జిపి.రాజశేఖర్

ఎయులో 43 మందికి పరిపాలనా పదవులు

- ఉత్తర్వులు అందజేసిన వీసీ జిపి.రాజశేఖర్

ప్రజాశక్తి- విశాఖపట్నం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 43 మందికి వివిధ పరిపాలనా పదవులను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎయు అకడమిక్ సెనేట్ మందిరంలో డీన్, డైరెక్టర్, అసోసియేట్ డైరెక్టర్లకు ఉపకులపతి ఆచార్య జిపి.రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించామని, త్వరలో నూతన కార్యక్రమాలను చేపట్టే విధంగా ప్రతి విభాగం పనిచేయాలని సూచించారు. విభాగాలలో ఎక్కువ మంది సిబ్బందిని, ఆచార్యులను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. నూతన బాధ్యతలను స్వీకరించిన ప్రతి ఒక్కరూ వర్సిటీ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

యువతకు అవకాశం...

నూతనంగా నియామకం చేసిన డీన్, డైరెక్టర్, అసోసియేట్ డీన్ పదవులలో అత్యధికంగా యువతకు అవకాశం కల్పించారు. ప్రతి విభాగంలో ఉన్న యువ ఆచార్యులను ఎంపిక చేసి ఈ బాధ్యతలు అప్పగించారు. యువ ఆచార్యుల ఆలోచనలను స్వీకరిస్తూ విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే దిశగా వారికి బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్.ధనంజయరావు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రమోషన్లు

- సెక్రటేరియట్ బిసి, ఓసి ఉద్యోగ సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

లా సెక్రటరీ కమిటీ రిపోర్టును బయటపెట్టి భవిష్యత్‌లో ఇవ్వబోయే ప్రమోషన్లలో పున:సమీక్ష ప్రక్రియను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పారదర్శకంగా చేయాలని సెక్రటేరియట్ బిసి, ఓసి ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.అప్పారావు, ఆర్.దీపక్‌రెడ్డి కోరారు. బుధవారం ఉదయం సెక్రటేరియట్లో సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ప్రమోషన్లలో రిజర్వేషన్ల విషయంలో ఓసి, బిసి ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. సెక్రటేరియట్లో రిజర్వేషన్లు అమలు జరిగితే రాష్ట్రం మొత్తం జరుగుతుందని, అందువల్ల అత్యంత పారదర్శకంగా సమీక్ష చేయాలని కోరారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాతే ప్రమోషన్ల అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. సెక్రటేరియట్, అసెంబ్లీలో డిపిసి రివ్యూలు సరిగ్గా అమలు జరిగేలా మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో అదనపు కార్యదర్శి జివిఎస్ వర్లక్ష్మి, జాయింట్ సెక్రటరీ వి.నాగేశ్వరరావు, ట్రెజరర్ ఎస్.శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి దిగజారుడు రాజకీయాలు

- వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళలను అడ్డం పెట్టుకుని టిడిపి దిగజారుడు రాజకీయాలు చేస్తోందని వైసిపి ఎమ్మెల్సీ వరుదు కల్యాణి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. టిడిపి మహిళా కార్యకర్తలతో సాక్షి కార్యాలయాలపై దాడులు దిగజారుడు తనమని అన్నారు. కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కోసం మహిళలను పావుగా వాడుకుంటోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న సాక్షి మీడియాపై మహిళలను ఉసిగొల్పడం అన్యాయమన్నారు. ప్రతిపక్షనేత జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. జర్నలిస్టు మాటలకు జగన్ క్షమాపణ చెప్పాలనడం సరైంది కాదన్నారు. ఏడాది కాలంలోనే టిడిపి కూటమి ప్రభుత్వం 1.58 లక్షల కోట్లు అప్పులు చేసినా ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదన్నారు.

సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్

- వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్ అని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. ఎప్పుడు అమలు చేస్తారో సిఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలులో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. గతంలో బిజెపికి జగన్ మోహన్‌రెడ్డి దత్తపుత్రుడిగా ఉన్నారని, ఇప్పుడు చంద్రబాబు, పవన్ మద్దతునిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి చూస్తోందని, అంబేద్కర్‌ను అవమానిస్తోందని, అయినా ఆ పార్టీకే రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలూ మద్దతు ఇస్తున్నాయని చెప్పారు.

చంద్రబాబు పాలన సంవత్సరం పూర్తి చేసుకున్నా హామీలు అమలు చేయలేదన్నారు. అన్నదాతా సుఖీభవ, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ అని చెప్పి ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారన్నారు. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారని, ఒక్క మహిళనైనా మహిళా శక్తిగా మార్చారా? అని ప్రశ్నించారు. కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పి ఈ ఏడాదిలోనే రెండుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. రూ.17వేల కోట్ల భారం జనం నెత్తిన మోపారని విమర్శించారు.

నగదు బదిలీ ప్రస్తావన మా పరిధిలో లేదు

హమాలీల సమస్యలకు త్వరలో పరిష్కారం

పౌర సరఫరాల సంస్థ కమిషనరు సౌరబ్‌గౌర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నగదు బదిలీ ప్రస్తావన తమ పరిధిలో లేదని, సివిల్ సప్లైస్ హమాలీల సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని పౌరసరఫరాల సంస్థ కమిషనరు సౌరబ్‌గౌర్ పేర్కొన్నారు. హమాలీల సమస్యలపై విజయవాడ ఆటోనగర్‌లోని పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో బుధవారం కమిషనరు, ఎపి పౌర సరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వరరావు నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషనరు దృష్టికి నేతలు తీసుకెళ్లారు. డీలర్లకు బియ్యం తరలించే గడువు కేవలం 3 నుంచి 5 రోజుల వ్యవధి ఉండడంతో హమాలీలపై తీవ్ర ఒత్తిడి పెరిగిందన్నారు. దీంతో కార్మికుల ఆరోగ్యం దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత సెక్రటరీతో మాట్లాడి ప్రతి నెల 16వ తేదీకి ఆర్ఒలు పూర్తి చేసి 18 నుంచి మూవ్‌మెంట్ ప్రారంభం కావాలన్నారు. అలాగే హమాలీలకు ప్రతినెలా బిల్లులు ఆలస్యంగా 15 నుంచి 20 తేదీల మధ్య పేమెంట్ జరుగుతున్నాయని కమిషనరు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ప్రతినెలా 5వ తేదీలోపు పేమెంట్స్ చేయాలని అధికారులకు కమిషనరు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం కోసం ప్రతినెలా సరఫరా చేస్తున్న మసూరీ బియ్యం 25 కిలోల సంచులకు హమాలీల వేతనాలు చెల్లిస్తామని ఆయన హామీనిచ్చారు. పిఎఫ్ అమల్లోని లోపాలను సరిదిద్దేందుకు సంబంధిత పిఎఫ్ అధికారులతో మాట్లాడి హమాలీల్లో చదువుకున్న వారితో పిఎఫ్‌కు సంబంధించి అవగాహన కల్పించడానికి ట్రైనింగ్ తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కర్నూలు ఎంఎల్ఎస్ పాయింట్లు రెండేళ్ల క్రితం పనిచేసిన 100 శాతం డైరెక్ట్ మూమెంట్‌కు సంబంధించిన రూ.2 లక్షల బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కమిషనరు సౌరబ్‌గౌర్ ఫోన్‌లో డిఎంను ఆదేశించారు. చర్చల్లో యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ కృష్ణ, ఎస్ ఉదయభాస్కరరావు, కె రాంబాబు, శ్రీనివాసరావు, కెవి నరసింహారావు, అధికారులు పాల్గొన్నారు.

కడప మేయర్‌కు నోటీసులు

- రెండోసారి పురపాలక శాఖ తాఖీదు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప కార్పొరేషన్ మేయర్ కె.సురేష్‌బాబు అనర్హత అంశం మరోసారి తెరపైకి వచ్చింది. పురపాలకశాఖ బుధవారం మరోసారి నోటీసులు జారీ చేసింది. మేయర్ పదవిలో ఉండగా ఆయన కుటుంబీకులు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎటువంటి అభివృద్ధి, కాంట్రాక్టు పనులు చేపట్ట రాదనే నిబంధనను ఉల్లంఘించడంపై రాష్ట్ర మున్సిపల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్ విచారించింది. మేయర్ కుటుంబీకులు రూ.36 లక్షల మేర కాంట్రాక్టు పనులు చేపట్టినట్లు తేలడంతో మేయర్‌ను పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మున్సిపల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మేయర్ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేసుకున్నారు. ఆయనకు తన వాదన వినిపించుకోవడానికి మరో అవకాశం ఇవ్వాలని డివిజన్ బెంచ్ ఆదేశించింది. ఆ మేరకు జూన్ 16న హాజరు కావాలని పురపాలక శాఖ నోటీసు పంపగా, తీసుకోకుండా మేయర్ నిరాకరించారు. తాజాగా బుధవారం మరోసారి నోటీసు పంపగా స్వీకరించినట్లు సమాచారం. ఈ నెల 16న నిర్వహించాల్సిన కార్పొరేషన్ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయడం గమనార్హం.

ప్రేమ పేరుతో వేధింపులు.. విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-రాయచోటి (అన్నమయ్య జిల్లా)

ప్రేమ పేరుతో వేధింపులు భరించలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ పరిధిలోని మిట్టావాండ్లపల్లెలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మిట్టవాండ్లపల్లికి చెందిన సృజన (16) పట్టణంలోని రాజు ఐటిఐ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదవుతున్నారు. అదే ప్రాంతానికి చెందిన తారకరత్న అనే యువకుడు నెల రోజులుగా సృజనను ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు. తనను ప్రేమించకుంటే చంపేస్తానని, అడ్డువస్తే మీ నాన్నను కూడా చంపుతానని సృజనను బెదిరించాడు. భయంతో ఏడుస్తూ ఇంటికి వచ్చిన సృజనను ఆమె తండ్రి నిలదీయడంతో అస్సలు విషయం తెలిపింది. దీంతో సృజన తల్లిదండ్రులు ఈ విషయాన్ని తారకరత్న తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని సృజన ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రేమ పేరుతో వేధింపులు భరించలేక తమ కుమార్తె మృతి చెందిందని మృతురాలి తండ్రి చంద్రగిరి ఉత్తయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సిఐ బి.వి.చలపతి తెలిపారు.

బ్యారేజీల నిర్మాణంపై నిర్ణయం ఎవరిది ?

- కెసిఆర్‌కు 18 ప్రశ్నలు సంధించిన న్యాయ కమిషన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టు బ్యారేజీల వైఫల్యంపై మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావును న్యాయవిచారణ కమిషన్ బుధవారం విచారించింది. సుమారు 50 నిమిషాలపాటు సాగిన విచారణలో కెసిఆర్‌ను పదుల సంఖ్యలో పిసి ఘోష్ కమిషన్ ప్రశ్నలు సంధించింది. కాళేశ్వరం ప్రాజెక్టు తొలి నుంచి చివరి దాకా జరిగిన ప్రక్రియపై సమాచారం రాబట్టినట్టు తెలిసింది. 115వ సాక్షిగా హాజరైన కెసిఆర్ నుంచి అఫిడవిట్‌పై సైతం తీసుకున్నారు. కమిషన్ చైర్మన్ పిసి ఘోష్, కార్యదర్శి మురళిదర్ కలిసి విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా కెసిఆర్‌ను కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈ క్రమంలో కాళేశ్వరం రీ ఇంజనీరింగ్ గురించి కెసిఆర్ వివరించారు. క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారం నిర్మాణం జరిగిందని, అన్నీ అనుమతులు తీసుకున్నట్టు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్నీ అంశాలతో ముద్రించిన పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కూడా కమిషన్ ఆరా తీసింది. నూతన రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు కెసిఆర్ తెలిపారు. ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కమిషన్ ఆరా తీయగా, ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజనీర్లకు సంబంధించిన అంశమనీ కెసిఆర్ పేర్కొన్నారు. బ్యారేజీల నిర్మాణం స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన విషయమని వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టినట్టు చెప్పారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్‌కు జిఒ నెంబరు 45, ఆపరేషన్, నిర్వహణ పుస్తకాన్ని అందజేశారు.

వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు

కృష్ణానదిలో మెగా ఈవెంట్‌కు భారీ స్పందన

డబ్ల్యుఆర్‌యు న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ నుండి ప్రపంచ రికార్డు ధృవపత్రాన్ని అందుకుంటున్న కేశినేని శివనాథ్, అజయ్ జైన్, ముకేష్ కుమార్ మీనా, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జెసి ఎస్.ఇలక్కియ, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కృష్ణానది తీరంలో ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. విజయవాడ భవానీపురంలోని బెరంపార్కు వద్ద నదిలో వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్ నిర్వహించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల బోట్లపై యోగాసనాలు వేయడం ద్వారా ఈ ఈవెంట్ ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టులపై వెయ్యిమంది, నదీ తీర ప్రాంతంలో ఏర్పాటుచేసిన పచ్చని తివాచీలపై మరో వెయ్యి మంది యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ ఆద్యంతం నిశితంగా పరిశీలించారు. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధృవీకరిస్తూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిఎడి-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు. కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ నేతృత్వంలో ఈ కార్యక్రమం సాగింది. విజయవాడ ఆర్‌డిఓ కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఎబిసి) సిఇఒ తరుణ్ కాకాని తదితరులు పాల్గొన్నారు.

ఎఐతో విద్యా, వైద్య రంగాల్లో మార్పులు

- ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా సదస్సులో సిఇఒ సాయి సతీష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సత్కారం అందుకుంటున్న ఈసీఐఎల్ సిఎండి పొట్లూరి సుధాకర్, కె.పద్మజ, డి.సాయిసతీష్

అన్ని రంగాలనూ శాసిస్తున్న కృత్రిమ మేధ, చాట్ జిపిటి వ్యవస్థల కచ్చితత్వం 60 శాతం మాత్రమేనని, అయితే ఎఐ సాంకేతికతతో విద్యా, వైద్య రంగాల్లో పెనుమార్పులు వస్తున్నాయని ఇండియన్ సర్వర్స్ వ్యవస్థాపకులు, సిఇఒ డి.సాయి సతీష్ అన్నారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెంటర్ ఆధ్వర్యంలో చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎస్.దేవకుమార్ అధ్యక్షతన విజయవాడలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వెబ్‌నార్ హాలులో బుధవారం కృత్రిమమేధపై సతీష్ కీలకోపన్యాసం చేశారు.

క్యాన్సర్ వంటి రోగాలను ముందుగానే గుర్తించవచ్చుని, ఆల్ఫా ఫోల్డ్ టూల్ ద్వారా మెరుగైన వైద్య ఫలితాలు అందుతాయని అన్నారు. విద్యార్థుల జవాబు పత్రాల పునర్మూల్యాంకన ప్రక్రియను ఎఐ ఆన్‌లైన్ స్కానింగ్ సులభతరం చేస్తుందని తెలిపారు. ఎన్ విడియా అభివృద్ధి చేసిన ఇవిఒ2 సాయంతో కేవలం లక్ష రూపాయల ఖర్చుతో బాహుబలి తరహా సినిమాను సృష్టించవచ్చుని, ఆ సంస్థ జన్యునిర్మాణంపై చేస్తోన్న పరిశోధనలు మానవాళికి మహోపకారం చేస్తాయని అన్నారు. టెస్లా రూపొందించిన ఆప్టిమస్ రోబో పెనుసంచలనం సృష్టించబోతోందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో మానవుల కంటే రోబోల సంఖ్య ఎక్కువ అవుతుందని, చిన్నపాటి గోడ కట్టాలన్నా ఆ నిర్మాణాన్ని రోబోలే చేస్తాయని చెప్పారు. చాట్ జిపిటి అనేది థెరపిస్టు అని, దాని నిర్వహణకు రోజుకు ఐదు కోట్ల రూపాయల మేర ఖర్చవుతుందని అన్నారు. మానవమేధపై వయస్సు ప్రభావం ఉంటుందని, వేగంలో, మేధస్సులో ఎఐ వచ్చే రెండేళ్లలో మానవాళిని అధిగమిస్తుందని తెలిపారు. పంచాయతీరాజ్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కె.పద్మజ దేవాదాయ సాంకేతికతపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఇసిఐఎల్ సిఎండి పొట్లూరి సుధాకర్, కె.పద్మజ, డి.సాయిసతీష్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్, డీన్ రాజేష్ సి. జంపాల, ప్రముఖ వైద్యులు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, ఇంజినీర్స్ సంస్థ కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.బాబూరావు, గౌరవ కార్యదర్శి డాక్టర్ ఎవి.నరేష్ బాబు పాల్గొన్నారు.



2025 ఒలింపియాడ్‌కు భారత్ నుంచి ఐదుగురు విద్యార్థులు

చండీగఢ్ : ఈ ఏడాది ఆగస్టులో జరగనున్న 2025 ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఒఎఎ)కు భారత్ నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. మొహాలీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐసిఇఆర్)లో బుధవారం జరిగిన ఆస్ట్రానమీ ఒలింపియాడ్ ఓరియంటేషన్ కమ్ సెలక్షన్ క్యాంప్ (ఓసిఎస్‌సి)లో ఈ ఐదుగరు విద్యార్థులు ఐఒఎఎకు ఎంపికయ్యారు. ఒసిఎస్‌సిలో దాదాపు 500 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరంతా దేశంలో వివిధ ప్రాంతాల నుంచి ఒసిఎస్‌సికు ఎన్నికయ్యారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు ఆరుష్ మిశ్రా, సుమంత్ గుప్తా, బనిబ్రత మజీ, పాణిని, అక్షత్ శ్రీవాస్తవ ఐఒఎఎకు ఎంపికైనట్లు ఐఐఎస్ఇఆర్ ఫిజికల్ సైన్సెస్ విభాగం ప్రొఫెసర్ జస్జీత్ సింగ్ బాగ్లా తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో ముంబయిలో ఐఒఎఎ జరగనుంది.

అట్టడుగు యువత వృద్ధితోనే దేశాభివృద్ధి

- ప్రధానికి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ : అట్టడుగు వర్గాల యువత అభివృద్ధి చెందనిదే దేశం అభివృద్ధి చెందదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి బుధవారం ఆయన లేఖ రాశారు. వారి కోసం ఏర్పాటుచేసిన రెసిడెన్షియల్ హాస్టళ్ల పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల ఆలస్యం కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దీని కారణంగా 90 శాతం విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. తాను బీహార్‌లోని దర్భాంగాలో అంబేద్కర్ హాస్టల్‌ను సందర్శించినప్పుడు అక్కడి విద్యార్థులు తనతో పలు విషయాలను పంచుకున్నారన్నారు. ఆరుగురు విద్యార్థులు ఒకే గదిని పంచుకోవాల్సి వస్తోందని, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షితం లేని తాగునీరు, మెస్ సౌకర్యాల కొరత, లైబ్రరీలు, ఇంటర్నెట్ లేకపోవడంపై విద్యార్థులు ఫిర్యాదు చేశారని అన్నారు. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఆలస్యం, వైఫల్యాలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బీహార్‌లో స్కాలర్‌షిప్ పోర్టల్ మూడు సంవత్సరాలుగా పనిచేయడం లేదని, 2021-22లో ఏ విద్యార్థికీ స్కాలర్‌షిప్ అందలేదని పేర్కొన్నారు. అలాగే స్కాలర్‌షిప్‌లు పొందిన దళిత విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని అన్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో 1.36 లక్షల విద్యార్థులు లబ్ధిపొందగా, 2024 ఆర్థిక సంవత్సరంలో 69 వేల మంది పొందారని పేర్కొన్నారు.

శ్రీనగర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న సిపిఎం ప్రతినిధి బృందం.

పహల్గాం ఘటనలో బాధితులను రక్షించిన ముజఫర్‌ను అభినందిస్తున్న ప్రతినిధి బృందం

పహల్గామ్ దాడి లక్ష్యం మతపరమైన విభజన

- కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీది కూడా అదే విధానం
- శ్రీనగర్‌లో సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పహల్గామ్ దాడి లక్ష్యం మతపరమైన విభజనతో జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీది కూడా అదే విధానమని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ విమర్శించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తరువాత జరిగిన పరిణామాలను, ఆ తరువాత జరిగిన ఇండో-పాక్ సరిహద్దు సంఘర్షణను సందర్శించడానికి కాశ్మీర్ చేరుకున్న సిపిఎం ప్రతినిధి బృందానికి శ్రీనగర్‌లో ఘన స్వాగతం లభించింది. రాజ్యాంగ హక్కుల పునరుద్ధరణ అనే అంశంపై సిపిఎం జమ్మూ కాశ్మీర్ కమిటీ నిర్వహించిన సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ప్రతినిధి బృందానికి వందలాది మంది పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు బుధవారం హృదయపూర్వకంగా స్వాగతం పలికారు.

ఉగ్రవాద వ్యతిరేక భావనతో పాటు, కాశ్మీర్ ప్రత్యేక హోదా, రాష్ట్ర హోదాను రద్దు చేసినందుకు కేంద్ర ప్రభుత్వ తీరును ఈ సమావేశం వ్యతిరేకించింది. సిపిఎం ప్రతినిధి బృందం రెండు సందేశాలను ముందుకు తెస్తోందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ అన్నారు. 'ఈ బృందం లౌకికవాదానికి ఒక ఉదాహరణ. కె రాధాకృష్ణన్, అమ్రారామ్, బికాష్ భట్టాచార్య, ఎఎ రహీమ్, జాన్ బ్రిట్టాస్, మరియన్ అలెగ్జాండర్ బేబీ ఈ బృందంలో ఉన్నారు. ఈ బృందం అన్ని వర్గాల ప్రజలను సూచిస్తుంది. మరొకటి ఈ బృందం వైవిధ్యం పూరితమైనది. ఈ బృందం ఉత్తరాన శ్రీనగర్‌లో ఉంది. ఈ బృందంలో దక్షిణాన కేరళ, తూర్పున బెంగాల్, పశ్చిమాన రాజస్థాన్ ప్రతినిధులు ఉన్నారు' అని అన్నారు. 'పహల్గామ్ దాడి లక్ష్యం మతపరమైన విభజన. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కూడా అదే విధానాన్ని కలిగి ఉంది. కానీ కాశ్మీర్ ప్రజలు, అందరు భారతీయులు ఇచ్చిన సందేశం ఐక్యత' అని స్పష్టం చేశారు. కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా, రాష్ట్ర హోదాను పునరుద్ధరించడానికి కేంద్రం సిద్ధంగా ఉండాలని బేబీ అన్నారు.

జమ్మూ కాశ్మీర్ దాని పూర్తి ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు ముహ్మద్ యూసుఫ్ తరిగామి అన్నారు. 'ప్రస్తుతం కేంద్రం పాలనలో ఉంది. స్థానిక ప్రభుత్వానికి అధికారం లేదు. కాశ్మీరీలు అడుక్కోరు. వారు తమకు అర్హత ఉన్నదాన్ని మాత్రమే డిమాండ్ చేస్తారు' అని తరిగామి అన్నారు. కాశ్మీరీ ప్రజలు సిపిఎం ప్రతినిధి బృందం పట్ల చూపిన ప్రేమను కృతజ్ఞతగా అంగీకరించినట్లు లోక్‌సభ నాయకుడు కె రాధాకృష్ణన్ అన్నారు. 'పహల్గామ్ సంఘటన తరువాత కాశ్మీర్ ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. పర్యాటకుల సంఖ్య తగ్గడం ప్రజల జీవితాలను ప్రభావితం చేసింది. సరిహద్దులో ప్రాణాలు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం లేదు. వామపక్షాలు పార్లమెంటులో ఈ సమస్యలన్నింటినీ లేవనెత్తుతాయి' అని రాధాకృష్ణన్ అన్నారు. ఎంపిలు అమ్రారామ్, బికాష్ రంజన్ భట్టాచార్య కూడా మాట్లాడారు.

నిరుద్యోగమే అతిపెద్ద సంక్షోభం

- సిపిఎం ప్రతినిధుల బృందంతో ముజఫర్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రస్తుతం కాశ్మీర్ లోయ ఎదుర్కొంటున్న అతిపెద్ద సంక్షోభం నిరుద్యోగమని పహల్గామ్ ఘటనలో బాధితులను రక్షించిన ముజఫర్ అన్నారు. పహల్గామ్ దాడితో పర్యాటకుల రాక బాగా తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'నాకు రెండు ట్యాక్సీలు ఉన్నాయి. రెండు లోన్లు ఉన్నాయి. వాటికి నెలకు రూ.15,000 చెల్లించాల్సి ఉంది. ఇప్పుడు ఆ డబ్బు రాకపోవడంతో కష్టమవుతోంది' అని పేర్కొన్నారు. 'పర్యాటక రంగం అతిపెద్ద ఉపాధి కల్పించేది. ఉగ్రవాదులు అతి ముఖ్యమైన ఆదాయ వనరులను తొలగించారు. ఇది ఉద్దేశపూర్వకంగానే జరిగింది. కాశ్మీర్ తన పాత స్థితికి తిరిగి రావడానికి సమయం పడుతుంది. కానీ లోయ కచ్చితంగా తిరిగి వస్తుంది' అని ముజఫర్ ఆత్మవిశ్వాసంతో చెప్పారు. 'కేరళ నాకు చాలా ఇష్టమైన రాష్ట్రం. నాకు ఇప్పుడు మలయాళీలుగా చాలామంది స్నేహితులు ఉన్నారు. జర్నలిస్టుల తో సహా నా సోదరి ఆర్తికి ధన్యవాదాలు. నేను కేరళ చూడాలనుకుంటున్నాను. ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దానికి అనుకూలంగా లేదు. ఏదో ఒకరోజు కేరళకు వస్తాను' పహల్గామ్‌లో హత్యకు గురైన రామచంద్రన్ కుమార్తె ఆర్తి దయగల మాటలతో మొత్తం కేరళకు సోదరుడిగా మారిన ముజఫర్ సిపిఎం ప్రతినిధి బృందంతో అన్నారు. నాటి క్షణాలను, తనను ప్రభావితం చేసిన ఘటనలను వివరించాడు. ఆయన ఇప్పటికీ ఆర్తితో ప్రత్యేక క్షణాలను పంచుకుంటాడు. ఆమె అతనికి సోదరి లాంటిది. తన తండ్రి మరణాన్ని తన కళ్ళ ముందు చూసిన షాక్ ఇంకా ఆర్తిని వీడలేదు. అది అతని మనసులో కూడా ఒక గాయంలా ఉంది. ఆ రోజు జ్ఞాపకాలు ఎప్పటికీ తగ్గవు. ఆర్తి, ఆమె కుటుంబం తన ట్యాక్సీలో కాశ్మీర్ చుట్టూ తిరిగారు. కాశ్మీర్ పర్యటనలో వారి మొదటి ప్రయాణం పహల్గామ్. వారు బైసరన్ లోయకు వెళ్ళినప్పుడు, ముజఫర్ పహల్గామ్‌లో వారి కోసం వేచి ఉన్నాడు. సాయంత్రం, ఆర్తి నుంచి ఫోన్ వచ్చింది. 'ముజఫర్ ఎక్కడ? నా తండ్రిని కాల్చి చంపారు' వంటి మాటలు సగంలో ఆగిపోయాయి. అతనికి వెంటనే ఎలా స్పందించాలో తెలియలేదు. విషయం నమ్మశక్యం కాలేదు. అతను మొదట చేయవలసినది వారికి ధైర్యం చెప్పడమేనని గ్రహించాడు. మేడమ్ ఎక్కడ ఉన్నారని, పిల్లలతోనే ఉన్నారా? అని అడిగాడు. పిల్లలు తనతో ఉన్నారని, వారు కిందకు వస్తున్నారని ఆర్తి చెప్పింది. అతను త్వరగా వారిని కనుగొన్నాడు. సహాయం కోసం తన స్నేహితుడు సమీర్‌కు ఫోన్ చేశాడు. ఆ రాత్రి, మరుసటి రోజు వారితో ఆస్పత్రిలోనే ఉన్నాడు. వారు అన్ని ప్రక్రియలను పూర్తి చేసి విమానాశ్రయానికి తీసుకెళ్లే వరకు అతను వారితోనే ఉన్నాడు.

శుభాంశు శుక్లా రోదసియాత్ర మరోసారి వాయిదా

వాషింగ్టన్ : భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసియాత్ర మరోసారి వాయిదా పడింది. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఆయన బుధవారం నింగిలోకి వెళ్లాల్సి ఉంది. సాంకేతిక సమస్యతో ఆ యాత్రను వాయిదా వేస్తున్నట్లు స్పేస్‌ఎక్స్ తెలిపింది. రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీక్ కారణంగా ప్రయోగం వాయిదా పడినట్లు 'ఎక్స్'లో పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మంగళవారమే జరగాల్సి ఉంది. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ ఉన్న ప్రాంతంలో వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో దీనిని బుధవారానికి వాయిదా వేశారు. సాంకేతిక సమస్య వల్ల తాజాగా మళ్లీ వాయిదా పడింది. తదుపరి తేదీని ఇంకా ప్రకటించలేదు.

వైఫల్యాలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు పరాకాష్ట

- 11 ఏళ్ల మోడీ పాలనపై కాంగ్రెస్ విమర్శ

న్యూఢిల్లీ : వైఫల్యాలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు 11 ఏళ్ల మోడీ పాలన ప్రతీకగా మారిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, చత్తీస్‌గఢ్ మాజీ సిఎం భూపేష్ బఘేల్ విమర్శించారు. ఈ మేరకు న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడుతూ.. ప్రజలను విభజించేందుకు బిజెపి రాజకీయాలు చేస్తుందన్నారు. వస్త్రధారణను బట్టి ప్రజలను ప్రధాని గుర్తిస్తారని అన్నారు. గిరిజనులు, దళితులపై జరుగుతున్న దారుణాలపై ఆయనకు బాధలేదని, దీని కారణంగా దేశం మొత్తం అభద్రతా భావానికి గురైందని ఆరోపించారు. ప్రజలను అవమానించడాన్ని, వేధించడాన్ని బిజెపి నాయకులు ఆనందిస్తారని, వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని అన్నారు. 11 ఏళ్ల మోడీ పాలన వైఫల్యాలకు, ప్రజల వ్యతిరేక విధానాలకు నిలయమైందని అన్నారు. మొదట్లో ఆయన ప్రజలకు కలలు చూపించారని, 11 ఏళ్లు పూర్తి చేసే సమయానికి 'సిందూరం' నాశనం చేసే స్థాయికి చేరుకున్నారని విమర్శించారు.

ట్రంప్ ఫాసిస్ట్ విధానాలపై కన్నెర్ర!

- అమెరికా నగరాల్లో నిరసనలు, ఆందోళనలు ఉధృతం!
- వేలాదిగా పాల్గొంటున్న ఆందోళనకారులు

వాషింగ్టన్ : సరైన ధ్రువపత్రాలు లేని వలసదారులనే ముద్ర వేస్తూ, పెద్ద సంఖ్యలో ఇమ్మిగ్రెంట్లను దేశం నుండి వెళ్లగొడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫాసిస్ట్ విధానాలను, తరలింపు ఆపరేషన్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, అధ్యక్ష నియంతృత్వాన్ని స్థాపించాలనే రిపబ్లికన్ల యత్నాలను నిరసిస్తూ అమెరికా వ్యాప్తంగా గణనీయ స్థాయిలో నిరసనలు, ఆందోళనలు, ప్రదర్శనలు జరుగుతున్నాయి. వరుసగా ఐదవరోజైన మంగళవారం కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. తొలుత పదిమంది, ఇరవై మందితో ప్రారంభమయ్యే చిన్నపాటి ప్రదర్శనలు కాసేపు గడిచేసరికి వందలు, వేలసంఖ్యలో ప్రజా సమూహాలుగా మారిపోతున్నాయి. ఈ నిరసనల ఉధృతిని చూస్తుంటేనే ఇమ్మిగ్రెంట్లపై దాడుల అంశం ఎంత ప్రాధాన్యతను సంతరించుకుందో తెలుస్తోంది. అందరి ప్రజాస్వామ్య హక్కుల కోసం వేలాదిమంది ప్రజలు పోరాడేందుకు సిద్ధపడుతున్నారు. లాస్‌ఏంజెల్స్, చికాగో, శాన్‌ఫ్రాన్సిస్కో, టెక్సాస్, న్యూయార్క్ సహా అమెరికా వ్యాప్తంగా పలు నగరాల్లో ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ విధ్వంసాన్ని, లూటీని నిలుపుచేసేందుకు లాస్‌ఏంజెల్స్‌లో కర్ఫ్యూ విధించినట్లు మేయర్ కరేన్ బాస్ ప్రకటించారు. ఈ నెల 6 నుండి ఇప్పటివరకు లాస్ ఏంజెల్స్‌లో దాదాపు 350మందిని అరెస్టు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో 150 మందికిపైగా అదుపులోకి తీసుకున్నారు. మొత్తంగా 540మంది అరెస్టయ్యారు.

పోలీసుల దాడులను, ఫాసిస్ట్ చర్యలను నిరసిస్తూ చికాగోలో మంగళవారం వేలాదిమంది ఆందోళనకారుల ప్రదర్శన

గాజాకు అండగా వుంటాం!

(మొదటిపేజీ తరువాయి)

వేలాదిమంది ప్రజలు ఒక్కతాటిపైకి వచ్చారు.

రాజకీయాల్లేవ్

గ్లోబల్ మార్చ్ టు గాజా అంతర్జాతీయ కమిటీ సభ్యుడు సయీఫ్ అబూ కెషక్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఇది కేవలం మానవతా దృక్పథంతో తీసుకుంటున్న చర్య మాత్రమేనని, ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని, అధికారిక స్పాన్సర్‌షిప్ కూడా లేదని స్పష్టం చేశారు. ఇందులో పాల్గొనే వారందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ వంతు సాయం చేస్తూ అంతర్జాతీయ సంఘీభావాన్ని బలోపేతం చేసేవారేనని చెప్పారు. తద్వారా ఉదాసీనంగా వ్యవహరించే ప్రభుత్వాలపై ప్రజల ఒత్తిడిని పెంచుతామన్నారు.

కైరో నుండి రఫాకు...

గురువారం వివిధ దేశాలకు చెందిన వలంటీర్లు ఈజిప్ట్ రాజధాని కైరో చేరుకుంటారు. అక్కడ అరిష్ నగరానికి వెళ్లి, అక్కడనుండి కాలి నడకన ప్రదర్శనగా రఫాకు 15వ తేదీనాటికి చేరుకుంటారు. కేవలం రఫా చేరుకోవడంతో సరిపోదని, ఆ క్రాసింగ్ దగ్గర ధర్నా నిర్వహిస్తామని, దాన్ని తెరిచి ఆహార ట్రక్కులను లోపలకు అనుమతించేలా అధికారులపై ఒత్తిడి తెస్తామని నిర్వాహకులు తెలిపారు.

మార్చ్ శాంతియుతంగా జరుగుతుందని జర్మనీ లాయర్ మెలనీ షూవిట్జర్ చెప్పారు. రాజకీయ, సాంస్కృతిక ఎల్లలు అధిగమించి సమైక్య వాణితో మానవతా దృక్పథంతో కూడిన సందేశాన్ని చేరవేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈజిప్ట్ ఎంబసీలతో నిర్వాహకులు నిరంతరంగా సంబంధాలను కలిగివున్నారని ఐరిష్ కార్యకర్త కరేన్ చెప్పారు. ఇంత క్రూరత్వం చోటు చేసుకుంటున్నా అంతర్జాతీయంగా మౌనం రాజ్యమేలుతోందని, ఇలాంటి మౌనాన్ని చరిత్ర ఎన్నటికీ క్షమించదని ఆమె వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ దురాగతాలపై అంతర్జాతీయ స్థాయిలో విమర్శలు, ఖండనలు వెల్లువెత్తుతున్న వేళ, ప్రపంచ దేశాల ఆగ్రహావేశాల నేపథ్యంలో ఈ మార్చ్ జరుగుతోంది.

ట్యునీషియా బాటలోనే...

'లాండ్ కాన్వాయ్' పేరుతో ప్రాంతీయ స్థాయిలో ముఖ్యంగా ట్యునీషియా చేపట్టిన కార్యాచరణ తరహాలోనే అంతర్జాతీయ స్థాయి చొరవ సాకారం దాల్చడం విశేషం. ట్యునీషియాకు చెందిన పౌర సంఘాలు, ప్రధాన కార్మిక సంఘాలు, విద్యార్థి గ్రూపులు, యువజన ఉద్యమాలకు చెందిన వేలాదిమంది మే మధ్య నుండి గాజాకు కాన్వాయ్‌గా వెళ్లడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

ట్యునిస్ నుండి కైరో మీదుగా గాజా చేరాలన్నది వీరి లక్ష్యంగా వుంది. వేలాదిమంది ట్యునీషియన్లు బస్సుల్లో కైరో చేరుకుంటున్నారు. 9న వీరు ట్యునిస్ నుండి బయలుదేరారు. రాబోయే రోజుల్లో దాదాపు రెండు వేల మంది లిబియా, ఈజిప్ట్‌ల మీదుగా ప్రయాణించి కైరో నుండి అరిష్ మీదుగా రఫా చేరుకుంటారు.

యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) నిర్వహించిన సివిల్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సిఎస్‌ఇ) ప్రిలిమినరీ పరీక్ష - 2025 ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. దేశవ్యాప్తంగా మే 25న ఈ పరీక్ష నిర్వహించారు. మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థుల రోల్ నంబర్లతో ప్రత్యేక జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. యుపిఎస్‌సి.జిఒవి.ఐఎన్ అనే సైట్‌లో వీక్షించవచ్చు. ప్రిలిమ్స్ అభ్యర్థులు సాధించిన మార్కులు, కటాఫ్ మార్కులు, ఆన్సర్ కీలను ఈ మొత్తం ప్రక్రియ పూర్తయ్యాక అప్‌లోడ్ చేయనున్నట్లు తెలిపారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లో ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను సైతం యుపిఎస్‌సి విడుదల చేసింది. ఐఎఫ్ఎస్ (మెయిన్) పరీక్షకు అర్హత సాధించిన వారి జాబితాను వేరుగా విడుదల చేసింది.

సిఎస్‌ఇ మెయిన్స్ పరీక్ష 2025ను ఆగస్టు 22న నిర్వహించనున్నారు. మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థులు రూ.200 చొప్పున ఫీజు చెల్లించి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మహిళలు/వికలాంగులు/ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులకు మినహాయింపు ఉంటుంది. ఈ నెల 16 నుంచి 25వరకు కమిషన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తుకు ప్రత్యేక విండో అందుబాటులో ఉంచుతారు. ఈ ఏడాది 979 ఖాళీ పోస్టులు ఉన్నట్లు యుపిఎస్‌సి ఇప్పటికే ప్రకటించింది. కోర్టు కేసుల నేపథ్యంలో నలుగురు అభ్యర్థుల ఫలితాలను పెండింగ్‌లో ఉంచినట్లు యుపిఎస్‌సి అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ ఫలితాలకు సంబంధించి ఏదైనా సమాచారం/వివరణ కోసం విద్యార్థులకు యుపిఎస్‌సి ఫెసిలిటేషన్ కౌంటర్‌ను ఢిల్లీలోని షాజహాన్ రోడ్డులో ఎగ్జామినేషన్ హాల్ భవనం వద్ద ఏర్పాటు చేశారు. అన్ని పనిదినాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్వయంగా వచ్చిగానీ, ఫోన్ నంబర్లు 011-23385271, 011-23098543, 011-2338112‌5కు కాల్ చేసి గానీ సంప్రదించవచ్చు.

సంతృప్తికరంగా లేదు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన తరువాత ఇళ్లకు బిగిస్తోందని చెప్పారు. ఏడాది కాలంలో గాడితప్పిన పాలనను సరిచేసుకుని నాలుగేళ్ల పాలనసాగించాలని సూచించారు. లేనిపక్షంలో హామీల అమలు, భారాలకు వ్యతిరేకరంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతాంగానికి రూ.20 వేల పెట్టుబడి సాయం ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటి వరకూ అమలు చేయలేదని అన్నారు. ప్రభుత్వాల నిర్వాకంతో ప్రకాశం, బాపట్ల, నంద్యాల జిల్లాలో పొగాకు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ధాన్యం మద్దతు ధర అమలు కావడం లేదన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ మహిళల పట్ల టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, చారిత్రక అంగన్‌వాడీ సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం జులైలో వేతనాలు పెంచాల్సి ఉండగా పెంచలేదని అన్నారు. అప్పట్లో మహిళల వద్దకు వచ్చి మద్దతు ఇచ్చిన చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదని చెప్పారు. మహిళలపై దాడులు జరుగుతుంటే నివారించాల్సిన ప్రభుత్వం రాత్రిళ్లు కూడా వారితో పనిచేయించుకునేలా చట్టంలో మార్పులు చేసిందని అన్నారు. దీనివల్ల వారిపై దాడులు మరింత పెరుగుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చట్టాలను రద్దు చేయాలని కోరారు.

ఝార్ఖండ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో
2 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు

- ఏడు జిల్లాల్లో 318 కిలోమీటర్ల నెట్‌వర్క్
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైల్వే మంత్రిత్వశాఖ రూ.6,405 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన రెండు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ (సిసిఇఎ) సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రెండు రైల్వే మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ రెండు ప్రాజెక్టులూ ఝార్ఖండ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో ఏడు జిల్లాల మీదుగా సాగుతాయి. దీంతో ఇండియన్ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్ మరో 318 కిలోమీటర్ల మేర విస్తరిస్తుంది. కోడర్మా-బర్కాకానా డబ్లింగు (133 కిలోమీటర్లు) ప్రాజెక్ట్ సెక్షన్ ఝార్ఖండ్‌లోని బొగ్గు ఉత్పాదక క్షేత్రం మీదుగా సాగుతుంది. దీనికి అదనంగా ఇది పాట్నా, రాంచీల మధ్య అన్నింటి కన్నా చిన్నదీ, ఎక్కువ సమర్థమైన రైలు లింకుగా కూడా ఉండబోతోంది. బళ్లారి-చిక్‌జాజుర్ డబ్లింగు (185 కిలోమీటర్లు) ప్రాజెక్ట్ లైను కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా నుంచి సాగుతుంది. ఆమోదించిన మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుతో దాదాపు 28.19 లక్షల మంది జనాభాకు మేలు కలుగుతుంది. సుమారు 1,408 గ్రామాలకు కనెక్టివిటీ సదుపాయం పెరుగుతుంది.

భారతీయుడికి బేడీలపై అమెరికా ఎంబసీతో మాట్లాడాం

- విదేశాంగశాఖ వెల్లడి

న్యూఢిల్లీ : న్యూయార్క్ విమానాశ్రయంలో భారతీయుడి చేతులకు బేడీలు వేసి అమానుషంగా వ్యవహరించిన, క్రిమినల్‌గా చూసిన ఘటన గురించి భారత విదేశాంగ శాఖ న్యూఢిల్లీలోని అమెరికా ఎంబసీతో మాట్లాడిందని, వివరాలు తెలియచేసిందని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. హర్యానాకు చెందిన ఆ వ్యక్తి సరైన వీసా, ఇతర పత్రాలు లేకుండా అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించాడని, కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆ వ్యక్తిని తిరిగి భారత్‌కు పంపించారని న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ కార్యాలయం తెలిపింది. ఇందుకు సంబంధించిన వీడియోలు బాగా వైరల్ అయ్యాయి. ఈ కేసులో వివరాలను నిర్ధారించుకునేందుకు వాషింగ్టన్‌లోని భారత ఎంబసీ, న్యూయార్క్‌లోని ఇండియన్ కాన్సులేట్ కార్యాలయం అమెరికా అధికారులతో నిరంతరంగా మాట్లాడుతూనే వున్నాయని, సమాచారం తెలుసుకుంటున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. అమెరికా చట్టాలను, వీసాలను దుర్వినియోగంచేసినా, ఉల్లంఘించినా సహించేది లేదని అమెరికా ఎంబసీ మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ట్వీట్ చేసింది. న్యూయార్క్ నుండి భారత్‌కు పంపించే సమయంలో ప్రయాణించేందుకు ఆయన పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో అప్పటికి ఆపివేసి, ఆస్పత్రిలో చేర్చినట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఆయన ఆరోగ్యం అనుకూలించిన తర్వాత వెంటనే భారత్‌కు తరలిస్తామని పేర్కొన్నాయి.

వాణిజ్య వివాదాల పరిష్కారానికి ఒక ఫ్రేమ్‌వర్క్

- చైనా, అమెరికా అంగీకారం

లండన్ : వాణిజ్య వివాదాలను పరిష్కరించు కునేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకునే విషయమై అమెరికా, చైనాలు ఒక అంగీకారానికి వచ్చాయి. ఇరు దేశాల మధ్య వరుస వివాదాలు తలెత్తుతున్నవేళ తిరిగి చర్చలను పట్టాలెక్కించాలంటే ఒక ఫ్రేమ్‌వర్క్ వుండాలని ఇరు పక్షాల ప్రతినిధులు భావించారు. సోమ, మంగళవారాల్లో లండన్‌లో జరిగిన చర్చల అనంతరం ఈ మేరకు ఒక ప్రకటన వెలువడింది. గత నెలలో జెనీవాలో కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని దెబ్బతీసిన ఖనిజ, సాంకేతిక ఎగుమతులపై వివాదాలను పరిష్కరించడానికి మార్గాన్ని కనుగొనడంపై ఈ చర్చలు దృష్టి కేంద్రీకరించాయి. అమెరికాతో చైనాకు గల గణనీయమైన వాణిజ్యంపై నెలకొన్న ప్రాథమిక విభేదాలను పరిష్కరించడంలో పురోగతి సాధించారా లేదా అనేది స్పష్టంగా తెలియరాలేదు. ముందుగా ప్రతికూలతలను పరిష్కరించుకుని ముందుకు సాగడంపైనే దృష్టి పెట్టామని అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుత్నిక్ విలేకర్లతో వ్యాఖ్యానించారు. పరిస్థితులను చక్కదిద్దుకోవడానికి చర్యలు తీసుకోవాలని గత వారంలో ట్రంప్, జిన్‌పింగ్‌లో ఫోన్‌కాల్ సంభాషణ అనంతరం ఈ చర్చలు జరిగాయి. తదుపరి దఫా చర్చలు జరిగే అవకాశం ఏమైనా వుందా లేదా అనేది కూడా వెంటనే తెలియరాలేదు. చైనా, అమెరికాలు పరస్పరం విధించుకున్న సుంకాల అమలును 90రోజుల పాటు నిలిపివేసేందుకు ఉభయ పక్షాలు అంగీకరించాయి. జెనీవా ఒప్పందాలపై తలెత్తిన విభేదాలను పరిష్కరించుకోవడంలోనే విలువైన సమయం వృథా అయిందని, ఇక 60రోజులే మిగిలిందని, కానీ పరిష్కరించుకోవాల్సిన అంశాలు చాలా వున్నాయని ఆసియా సొసైటీ ఆఫ్ పాలసీ ఇనిస్టిట్యూట్ ఉపాధ్యక్షుడు కట్లర్ వ్యాఖ్యానించారు.

ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు

(మొదటిపేజీ తరువాయి)

దాన్ని రూ.280కు పెంచారని వెల్లడించారు. లోగ్రేడ్‌లను కొనేవారే లేరన్నారు. కర్ణాటకలో రూ.360కు కొంటే ఆంధ్రాలో రూ.200కు ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. గత పాలనలో బ్లాక్ బర్లీకి క్వింటా రూ.15 వేల నుంచి రూ.18 వేలకు కొన్నారని, ఇప్పుడు రూ.తొమ్మిది వేల నుంచి రూ.ఆరు వేలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. 2014-19 మధ్యకాలంలోనూ ఆరుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వైసిపి పాలనలో వారికి పరిహారం అందించామని చెప్పారు. రైతుల తరుపున స్పందించకపోయినా.. గిట్టుబాటు ధర కోసం వేలంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి పోటీగా కొనుగోళ్లు చేయించకపోయినా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

జగన్ కాన్వాయ్‌పై రాళ్లు

పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పిఎస్‌ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో తెలుగు మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. జగన్ కాన్వాయ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు, చెప్పులు విసిరారు. కానిస్టేబుల్‌తో పాటు నలుగురికి గాయాలయ్యాయి. రెండు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు మీరంటే మీరంటూ ఆరోపణలు చేసుకుంటున్నారు.

వెలువడినది



కార్పొరేట్లకు వరాలు
పేదలకు శాపాలు
దారి తప్పుతున్న
టిడిపి కూటమి
ఏడాది పాలన
పేజీలు : 44
రూ. 10/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్,
విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ,
గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

సూపర్ 6 ఏడాదైనా ఆశ పెడుతూనే ఉంది

(కెఎస్‌వి ప్రసాద్)

అధికారంలోకొచ్చేందుకు టిడిపి కూటమి 'ప్రజాగళం' పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రముఖమైనవి 'సూపర్ సిక్స్'. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆరు హామీలను ప్రజల ముందుంచుతున్నట్లు పేర్కొంది. ఈ మేనిఫెస్టోను టిడిపి, జనసేన తమ ఉమ్మడి మేనిఫెస్టోగా ప్రకటించగా బిజెపి తొలుత మౌనంగా ఉండి ఆపై అంగీకారం తెలియజేసింది. సూపర్ సిక్స్ హామీలను కేంద్రంలోని బిజెపి-ఎన్‌డిఎ ప్రభుత్వ సహకారంతో చిత్తశుద్ధితో అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 12కు సరిగ్గా సంవత్సరమైంది. ఏడాది గడిచినా ఆరు హామీల్లో ఐదు అప్పుడు ఇప్పుడు అని ప్రజలను ఆశ పెడుతున్నాయి. అరకొరగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం.. అదీ తొలేడాది మధ్యలో ప్రారంభించారు.

1. యువతకు 20 లక్షల ఉద్యోగాలు/నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు

సూపర్ సిక్స్‌లో మొట్ట మొదటి హామీ. ఐదేళ్లకు 20 లక్షల ఉద్యోగాలంటే, ఒక ఏడాదిలో నాలుగు లక్షల ఉద్యోగాలు యువతకు దక్కి ఉండాలి. పెట్టుబడుల కోసం ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశాలకు, దేశ, విదేశాలకు ప్రభుత్వ పెద్దలు బృందాలుగా వెళ్లడమే తప్ప కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చిందీ లేదు. ఉద్యోగాలూ లేవు. అగ్రిమెంట్లు సైతం కాక ముందే వేలు, లక్షల ఉద్యోగాలు కల్పించబడ్డాయని ఊదరకొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వలేకపోయారు సరే, ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి అన్నా ఇచ్చారా అంటే అదీ లేదు. పట్టభద్రుల్లో నిరుద్యోగులు 24 శాతమని, దేశంలోనే ఎ.పి. మొదటి స్థానంలో ఉందని టిడిపి మేనిఫెస్టోలో తెలిపింది. రాష్ట్రంలో 6.17 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నారు. వీరెవరికి ఉద్యోగం కానీ, భృతి కానీ ఇవ్వలేదు. ప్రభుత్వం మెగా డిఎస్‌సిపై తొలి సంతకం చేయగా సుమారు ఏడాది తర్వాత 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఇదొక్కటే యువతకు కాస్తంత ఊరట. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకే ఉద్యోగాలిస్తామన్న హామీ నెరవేర్చని కారణంగా ఏజెన్సీ గిరిజన యువత ఆందోళనలో ఉంది.

2. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు

ఈ పథకాన్ని 'తల్లికి వందనం' అంటున్నారు. మొదటి సంవత్సరం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాదైన సందర్భంగా గురువారం (12వ తేదీ) నుండి ఇవ్వనున్నారు. ఈ మేరకు ఆదేశాలు జారీఅయ్యాయి. రాష్ట్రంలో 80 లక్షల మంది విద్యార్థులున్నారు. వారందరికీ ఇవ్వాలంటే రూ.12 వేల కోట్లు కావాలి. 2025-26 బడ్జెట్‌లో రూ.9,407 కోట్లు ప్రతిపాదించారు. అవి 62 లక్షల మందికే సరిపోతాయి. లబ్ధిదారులకు కోతలు పెడతారన్న ఆందోళన పిల్లల తల్లిదండ్రుల్లో ఉంది.

3. ప్రతి ఏటా రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం

ఈ పథకాన్ని 'అన్నదాతా సుఖీభవ' అంటున్నారు. తొలేడాది ఇవ్వలేదు. రెండవ సంవత్సరం కూడా ఇంకా తేదీ ఖరారు కాలేదు. స్వంత భూమి కలిగిన రైతులకు కేంద్ర పథకం పిఎం కిసాన్‌తో కలిపి, కౌలు రైతులకు రాష్ట్రమే మొత్తం లబ్ధి సమకూరుస్తామన్నారు. బడ్జెట్‌లో రూ.6,300 కోట్లు కేటాయించారు. స్వంత భూమి దారులకు కేంద్రం ఇచ్చే రూ.6 వేలు పోను రాష్ట్రం రూ.14 వేలు ఇవ్వాలి. కౌలు రైతులకు మొత్తం రూ.20 వేలు ఇవ్వాలి. గత వైసిపి ప్రభుత్వం భరోసా ఇచ్చిన 52 లక్షల మందికీ ఇవ్వాలన్నా బడ్జెట్ నిధులు చాలవు. ఇప్పటి వరకు విధి విధానాలు రాలేదు. కొత్త కౌలు చట్టం తెస్తామని చెప్పి తేనందున వారి గుర్తింపు సమస్య మొదటికొచ్చింది. లక్షల్లో ఉన్న కౌలు రైతులు తమకు 'అన్నదాతా'.. అమలు చేయాలని ఆందోళనలు చేస్తున్నారు.

4. ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు

'దీపం-2' పేరిట నవంబర్‌లో ప్రారంభించారు. దాంతో ఆ ఏడాది లబ్ధిదారులకు ఒక సిలిండర్ మాత్రమే వచ్చింది. ఏప్రిల్ నుంచి రెండవ ఏడాదికి బుకింగ్స్ జరుగుతున్నాయి. నాలుగు నెలలకో సిలిండర్‌కు డబ్బులు పడతాయి. ముందు లబ్ధిదారులు చెల్లిస్తే 24 గంటల్లోపు రీయింబర్స్ అంటున్నా వారం దాటుతోంది. సాంకేతిక సమస్యల వలన అర్హులకు సైతం సొమ్ము జమ కావట్లేదు. పలు షరతులు ఉండనే ఉన్నాయి. ఈ స్కీంకు బడ్జెట్‌లో రూ.2,601 కోట్లు ప్రతిపాదించారు.

5. ప్రతి మహిళకూ నెలకు రూ.1,500

ఈ పథకానికి 'ఆడబిడ్డ నిధి' అని పేరు పెట్టారు. 19-59 ఏళ్ల లోపు మహిళలందరికీ ఇస్తామన్నారు. అసలు ఈ పథకానికి బడ్జెట్‌లో రెండవ సంవత్సరంలో కూడా నిధులు ప్రతిపాదించలేదు. ఈ మధ్యనే ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఆడబిడ్డ నిధి' అవసరం లేదన్నట్లు వార్తలొచ్చాయి.

6. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఈ పథకంపై అధ్యయనాల మీద అధ్యయనాలు సాగుతున్నాయి. ఏడాదికి రూ.3,500 కోట్లు కావాలని అంచనా వేశారు. అప్పుడు ఇప్పుడు అని తాజాగా ఆగస్టు 15 ముహూర్తం పెట్టారు.

ఇవి చేశారు

- అధికారానికి వచ్చిన వెంటనే రహదారుల మరమ్మత్తులు చేశారు.
- రోడ్లు వేశారు.
- సామాజికి పెన్షన్‌ల పెంపు
- ఉచిత గ్యాస్ పంపిణీ
- మెగా డిఎస్సీ నోటిఫికేషన్
- అన్న క్యాంటిన్‌ల పునరుద్ధరణ
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
- మత్యకారులకు నష్టం చేసే జి ఓ నెం: 217 రద్దు.
- ఉపాధ్యాయ రంగానికి చెందిన జి ఓ నెం: 117 రద్దు.
- ఈ సంవత్సర కాలంలో కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు అప్పునకు అనుమతి ఇచ్చింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,400 కోట్ల ప్యాకేజి ఇచ్చింది. ఆ మొత్తాన్ని అప్పులు, పన్నుల కొరకు జమ చేసుకున్నారు.

పెన్షన్ల కుదింపు

వైసిపి ప్రభుత్వం గద్దె దిగేనాటికి రాష్ట్రంలో 66,34,372 పెన్షన్లు వుండగా, కూటమి అధికారంలోకి వచ్చిన 11 నెలల తర్వాత అంటే 2025 జూన్ 1 నాటికి 63,13,812 మాత్రమే ఉన్నాయి.

ఇవి చెప్పకుండా చేశారు

1. కార్పొరేట్లకు భూములు కేటాయింపు – ఉపాధి రాకున్నా, పరిశ్రమలు పెట్టకున్నా ఎలాంటి చర్యలూ లేవు.
2. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ.
3. పి3 – పి4 పేరుతో ప్రభుత్వ, ప్రజల ఆస్తులు కార్పొరేట్లకు ధారాదత్తం.
4. కార్పొరేట్లకు వడ్డీ, పన్ను, రాయితీలు, నీరు, విద్యుత్‌పై తగ్గింపు–స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్
5. వికేంద్రీకరణ స్థానంలో అభివృద్ధి కేంద్రీకరణ – వెనుకబడిన ప్రాంతాల నిర్లక్ష్యం.
6. ప్రజలపై విద్యుత్, ఆస్తిపన్ను భారాలు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు
7. కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ బిల్లు, నూతన విద్యా విధానం, విద్యుత్ ఒప్పందాలు, వ్యవసాయ మార్కెట్ చట్టం, లేబర్ కోడ్స్‌కు మద్దతు.

ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేసారు. అంతే ప్రమాదకరమైన డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను అమలు చేయాలని నిర్ణయించారు.

ఉపాధ్యాయులను తీవ్రంగా ప్రభావితం చేసిన జిఓ 117ను రద్దు చేసి, యాప్‌ల భారాన్ని కొంతమేరకు తగ్గించారు. అయితే గత ప్రభుత్వంలాగే పాఠశాల విద్యావ్యవస్థను బలహీనపరచి, కేంద్రం తెచ్చిన నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తున్నారు. అంగన్‌వాడీలపై యాప్‌ల భారం పెరిగింది. వేతనాలు పెంచి న్యాయం చేస్తామన్న హామీ గాలిలో కలిసిపోయింది.

కార్పొరేట్ల సేవలో..

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"ను "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"గా మార్చింది. పరిశ్రమలు పెట్టకపోయినా వేల ఎకరాలు కేటాయిస్తున్నారు. అదానీ అండ్ కంపెనీలకు భూమి, నీరు, అడవులు, మైనింగ్ వంటి ప్రకృతి సంపదను కట్టబెడుతున్నారు. గిరిజన గ్రామ సభల అనుమతి లేకుండానే హైడల్ పంప్డ్ స్టోరేజీ పేరుతో భూముల్ని ధారాదత్తం చేస్తున్నారు. అధిక ధరలకు విద్యుత్ ఒప్పందాలు చేసుకుంటున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టు, రైల్వే, బస్టాండ్‌లు ధారాదత్తం చేస్తున్నారు. పి3ని పి4గా మార్చి కార్పొరేట్‌ల చేతికి పేదరిక నిర్మూలన అప్పగించారు. వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో అంబానీ/ మెటా కంపెనీకి డేటా సోర్సును అప్పగించారు.

చాపకింద నీరులా మతోన్మాద ముప్పు!



(సత్యాజీ)

రాష్ట్రంలో మతోన్మాద శక్తుల ప్రభావం చాపకింద నీరులా పెరుగుతోంది. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిసిందని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గతేడాది సెప్టెంబర్లో వ్యాఖ్యానించటం పెద్ద దుమారానికి దారి తీసింది. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండానే కల్తీ అంటూ ఎలా వ్యాఖ్యానిస్తారని సుప్రీంకోర్టు మందలించింది. దీనిని రాజకీయం చేయొద్దని సుప్రీంకోర్టు సూచించిన తరువాత కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భక్తుల మనోభావాలను కించపర్చేలా మాట్లాడారు. కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డూ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి వెళ్లిందంటూ ఏకపక్షంగా పేర్కొన్నారు. తనను తాను కరుడు గట్టిన సనాతనవాదిగా ప్రకటించుకొని, సున్నితమైన లడ్డూ అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చేశారు. అంతర్వేది రథం దగ్ధం, రామతీర్థం విగ్రహ ధ్వంసం వెనుక ఇతర మతాల ప్రమేయం లేదని ప్రాథమిక దర్యాప్తులో తేలినా– పవన్ విద్వేషపూరితంగానే మాట్లాడారు. బిజెపి మెప్పు పొందటానికే పవన్ ఇంత రాద్ధాంతం చేస్తున్నారని చాలా విమర్శలు వచ్చాయి. అయినా సరే, ఈ ఏడాదంతా పవన్ ధోరణి ఇలాగే సాగింది. లడ్డూ వివాదాన్ని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని బిజెపి అనుబంధ సంఘాలు ప్రయత్నించి, భంగపడ్డాయి.

కానీ, నిజానిజాలతో సంబంధం లేకుండా అనేక అభూత కల్పనలతో సోషల్ మీడియాలో ఉన్మాద ప్రచారం సాగిస్తూనే ఉన్నాయి.

బిజెపి రూట్‌మ్యాప్ ఇస్తే ఈ విధంగా ముందుకు పోతానని ఎన్నికలకు ముందే చెప్పుకున్న పవన్ కళ్యాణ్ – ఉప ముఖ్యమంత్రి అయ్యాక బిజెపి అజెండాకు తగ్గట్టుగానే అడుగులు వేశారు. తాను చూస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధం లేకపోయినా– గ్రామాల్లో ఉన్న చర్చి నిర్మాణాలపై సర్వే చేయాలని ఒక ఉత్తర్వు ఇచ్చారు. ప్రభుత్వానికి ఈ పక్షపాత బుద్ధేంటంటూ తీవ్ర విమర్శలు రావడంతో తరువాత దానిని ఉపసంహరించుకున్నారు. అదే సమయంలో విశ్వహిందూ పరిషత్ గ్రామాల్లో ఇలాంటి సర్వే చేయటానికి పూనుకొంది. గ్రామాల్లో ఎన్ని చర్చిలు ఉన్నాయి? ఎవరెవరు వెళుతున్నారు? క్రైస్తవ ప్రచారాన్ని వ్యతిరేకించేవారు ఎవరున్నారు? వంటి ప్రశ్నలు ఆ సర్వే పత్రంలో ఉన్నాయి. బిజెపి అజెండాకు అనుగుణంగానే పవన్ కార్యాచరణ ఉండని చెప్పటానికి ఇదొక ఉదాహరణ.

"హిందూ శంఖారావం" పేరిట విశ్వ హిందూ పరిషత్ గతేడాది జులై మొదటివారంలో గన్నవరం వద్ద భారీ బహిరంగసభ నిర్వహించింది. హైవే ట్రాఫిక్కును సైతం పెద్దఎత్తున మళ్లించి మరీ రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించింది. ఆ సభలో పలువురు వక్తలు హిందూమతం గురించి చెప్పటానికి పరిమితం కాకుండా ఇతర మతాల మీద విమర్శలకే ఎక్కువ సమయం వెచ్చించారు.

సినీ రచయిత అనంత్ శ్రీరామ్ ప్రత్యక్షంగా కృష్ణా జిల్లా మీద, పరోక్షంగా పలు పురాణ పాత్రలు ధరించిన ఎన్టీఆర్ మీద తీవ్ర విమర్శలు ఎక్కుపెట్టారు. చరిత్రను వక్రీకరించిన 'శంభాజీ' సినిమా ప్రదర్శనలను ముస్లిం విద్వేష కార్యక్రమంగా మార్చటానికి పరివార శక్తులు ప్రయత్నించాయి.

ఆత్మకూరు, మదనపల్లి వంటి చోట్ల వ్యక్తిగత అంశాలకు మతం రంగు పులమటానికి బిజెపి పరివార శక్తులు ప్రయత్నించాయి. విహెచ్‌పి, భజరంగ్‌దళ్ కార్యకర్తలు మదనపల్లిలో ఒక మార్గంలో అనుమతి తీసుకొని, మరొక మార్గంలో ప్రదర్శన జరపటానికి ప్రయత్నించి, తీవ్ర ఉద్రిక్తత సృష్టించారు. పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. రాష్ట్రంలో ఎక్కడ వివాదం సృష్టించాలన్నా వెంటనే తప్పుడు కథనాలు సృష్టించి, సోషల్ మీడియాలో రెచ్చగొట్టుడు ప్రచారం చేయడం ఇటీవల పెరిగింది.

చిలుకూరు దేవాలయం అర్చకుడు రంగరాజన్ మీద దాడి చేసిన రాఘవరెడ్డి తూర్పు గోదావరి జిల్లాకు చెందినవాడు. అతడు తన కార్యక్రమాలకు సంఘ పరివార శక్తుల నుంచే ప్రేరణ పొంది, రామరాజ్యం పేరిట ప్రయివేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. బిజెపి అధికారంలోకి వచ్చాక ఇలాంటి వ్యక్తుల కార్యకలాపాలు రాష్ట్రంలో పెరిగాయి. చర్చిల మీద దాడులు చేయడం, పాస్టర్లను బెదిరించటం వంటివి చోటు చేసుకున్నాయి. బాపట్ల, కాకినాడ తదితర చోట్ల మార్చి మొదటివారంలో భజరంగ్ కార్యకర్తలు చర్చిల్లోకి ప్రవేశించి, భయభ్రాంతులకు గురిచేశారు. సింహాచలం, శ్రీశైలం తదితర దేవాలయాల్లో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారు బొట్టు పెట్టుకోకుండా కనిపిస్తే – బెదిరింపులకు, దాడులకు పాల్పడ్డారు. టిడిపి అధికార ప్రతినిధి గాయత్రి ఒక చర్చ సందర్భంగా రామాయణ, మహాభారతాలను కోట్ చేయటాన్ని అభ్యంతరపెడుతూ పరివార శక్తులు సోషల్ మీడియాలో దాడి చేశాయి. టిడిపిపై ఒత్తిడి చేసి, ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయించాయి.

తిరుపతి తిరుమల దేవస్థానం కార్యకలాపాల్లో జోక్యం పెంచుకోవటానికి, తద్వారా గ్రామాల్లోని భజన బృందాలను తన గుప్పిట్లో పెట్టుకోవటానికి బిజెపి తన పరివారం ద్వారా ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో ముందెన్నడూ లేని విధంగా హనుమాన్ శోభాయాత్ర వంటివి చేపట్టి, మత విద్వేష ప్రదర్శనలకు పూనుకొంటుంది. నిజమైన భక్త సమాజాలు ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సమాజానికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. రాజకీయ ఎదుగుదలకు మతాన్ని, మతోన్మాదాన్ని మెట్టుగా ఉపయోగించుకుంటున్న పరివార శక్తులతోనే ప్రమాదం.

ఆదివాసీ యువకులకు అన్యాయం

ఏజెన్సీ ప్రాంతంలో (గిరిజన)లో జి.వో.నెంబర్ 3 పునరుద్ధరిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చలేదు. స్పెషల్ డిఎస్సీని నిర్వహించ లేదు. మెగా డిఎస్సీలోనే ఇక్కడి పోస్టులను కలిపేశారు. దీంతో ఆదివాసీ యువకులకు తీరని అన్యాయం జరుగుతోంది.

భారీగా భారాలు

ఈ సంవత్సరంలో విద్యుత్ చార్జీల ద్వారా ప్రజలపై రూ.15,485.36 కోట్ల భారం పడింది. పట్టణాలు, నగరాల్లో ఇళ్లు షాపులు, ఖాళీ స్థలాలకు విలువ ఆధారిత ఆస్తిపన్నును భారీగా పెంచారు. నిర్మాణ అనుమతుల అతిక్రమణ పేరుతో పెద్ద ఎత్తున అపరాధ రుసుములు విధిస్తున్నారు. గ్రామాల్లో కూడా ఆస్తిపన్ను పెంచడానికి ఇంటింటి సర్వే చేస్తున్నారు.

పట్టణాభివృద్ధి నిర్లక్ష్యం

123 పట్టణాలు, నగరాల్లో 1.50 కోట్ల మంది జీవిస్తున్న పట్టణాభివృద్ధిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఆస్తిపన్ను, ఇతర భారాలు మోపడం తప్ప సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టలేదు. స్మార్ట్ సిటీలు, అమృత్ తదితర కేంద్ర ప్రభుత్వాల పథకాల పేరుతో సంస్కరణలను అమలు చేసి ప్రయివేటీకరణ బాట చేపట్టింది. మంచినీరు, డ్రైనేజీ, పారి శుద్ధ్యం, ప్రజారోగ్యం, రోడ్లు తదితర సదుపాయాలు దిగజారాయి.

"హామీల జాడ - ఉత్తరాంధ్ర గాథ"

ఉత్తరాంధ్ర ఆశలకే ఊపిరిలా హామీ
కూటమి మాటలు వినిపించాయి జోరుగా!
ఆశల పల్లకీలో ఊరేగిన ప్రజలు
ఇప్పుడు ప్రశ్నలతో నిలిచారు దారి మధ్యలో!
కూటమి రాజ్యం నడిపే వేళలో,

వాగ్దానాలు వాస్తవమవుతాయా – ఇది సవాలే!
ఏడాది ముగిసిన కూటమి గమనంలో
ప్రజలకు నిజంగా కనపడిందెంతో తక్కువే
అబివృద్ధికి అడుగులు ఇంకా నడకే
తొక్కలేదేమో!

చట్ట హక్కు–ప్రత్యేక అభివద్ధి పేకేజీ
కానీ పథకాలకు నిధులు లేవు!
ఉత్తరాంధ్ర అభివృద్ధి ఉత్తమాట అయిపోయే
పేదరికం, వలసలు పెరిగే,

విశాఖ ఆర్థిక రాజధాని సప్నాలే గగనంలో
గగనాన్ని తాకే టవర్లు ఇంకా భూమిలోనే
మిలియినియం టవర్స్ ఖాళీ
ఫిన్టెక్ వాలీ, నాలెడ్జ్ సిటీ పేర్లే వినిపించె
ఐటి హబ్, గూగుల్ డేటా సెంటర్ –
పోర్టులు, ఎయిర్ పోర్టులు –
వినిపించే మాటలే
ఊరూ పేరూ లేని ఉర్సా
ఆ పేరున భూముల పందేరం,

విశాఖ ఉక్కు – ఒక గర్వ చిహ్నం
కానీ ప్రైవేటీకరణ ముందు బలైన ప్రజల
నమ్మకం
కూటమి మాటల్లో నిలిచే బలంగా
చేసిన పని మాత్రం నిశ్శబ్దంగా, అర్థరహితంగా
ఉక్కు కోసం పోరాటం గట్టిగానే ఉంది
కాని పాలకుల గళం మాత్రం మారిపోయిందీ!
కేంద్రం ముందు కూటమి తలదించే దుస్థితి!
ప్రభుత్వ ఉక్కుకు ద్రోహం –
మిట్టల్ స్టీల్‌కు పట్టం,

విశాఖ రైల్వే జోన్ – పేరు మాత్రమే
పరాక్రమం?
పదేళ్ల తరువాత ఎట్టకేలకు
జోన్ వచ్చిందని సంబరాలు చేసారు
ఉద్యోగాల చీకట్లో వెలుగులు రాలేదు
సౌకర్యాల ఆశకు స్టేషన్లు దూరమయ్యే వేళలు
పేరు పెడితే తీరేనా ప్రజా ఆకాంక్ష?

– ఎ. అజ శర్మ

పోలవరం ఎప్పుడో..?

ప్రజాశక్తి, అమరావతి బ్యూరో

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. ఒక వైపు...అప్పుడప్పుడు ప్రాజెక్టు పనులపై సమీక్షలు, పర్యటనలు చేస్తున్నా...మరో వైపు నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం, పునరావాసం గురించి అసలు పట్టించుకోవడం లేదు. 7.20 లక్షల ఎకరాలకు సాగునీరందించే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. అనేక ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక సంస్థలకు నీటి సరఫరా దీని లక్ష్యం. 1941లో రూ.129 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేయగా, ప్రస్తుతం రూ.55 వేల కోట్లకు చేరుకుంది. జాతీయ ప్రాజెక్టు అయినప్పటికీ....గత ఏడెనిమిదేళ్లుగా కేంద్రం నిధులు నామమాత్రంగా ఇవ్వడం, దీనిపై ప్రస్తుత, గత పాలకులు ..గట్టిగా నిలదీయలేని పరిస్థితి కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వరంగా మారింది. దీంతో ఈ ప్రాజెక్టు నడక ఈడికగా సాగుతోంది. డయాఫ్రంవాల్ దెబ్బతిందని రూ.990 కోట్లతో ఆఘమేఘాల మీద నిర్మిస్తున్న ప్రభుత్వం ..నిర్వాసితుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.

ఇప్పటివరకు చేసిన పనులకు గతేడాది పోలవరం ప్రాజెక్టు అథారిటీ రూ.12 వేల కోట్లు విడుదల చేసింది. ఇందులో ఏడువేల కోట్ల రూపాయలు అంతకు ముందు చేసిన పనులకే సరిపోయాయి. మిగిలిన వాటిల్లోనూ కొంతభాగం ఉద్యోగుల జీతాలకు సరిపోయింది. పునరావాసం బాధ్యత తనదికాదని, రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని ప్రకటించి కేంద్రం తప్పుకుంది. విచిత్రం ఏమిటంటే 2019 ఎన్నికల ముందు ప్రాజెక్టుపై పదే పదే సమీక్షలు చేసి నిరంతరం మీడియాలో ఎక్కిన కేంద్ర జలశక్తిశాఖగానీ, పిపిఎగానీ అనంతరం కనిపించడం మానేశాయి. పోలవరం ఎత్తు అంశాన్ని బిజెపి, టిడిపి, వైసిపి వివాదాస్పదం చేశాయి. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మించాల్సి ఉండగా 41.15 మీటర్ల వరకే నిర్మించే విధంగా అప్పటి వైసిపి ప్రభుత్వం కేంద్రానికి హామీ ఇచ్చిందని టిడిపి రాజకీయంగా విమర్శించింది. అయితే తాను 45.72 మీటర్లకే కట్టుబడి ఉంటానని టిడిపి ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టం చేయకపోవడం గమనార్హం. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రం తానా అంటే తందానా అంటూ టిడిపి, వైసిపి నాయకులు వంత పాడుతూ వచ్చారు.

నిర్వాసితుల గోడు పట్టని ప్రభుత్వాలు

నిర్వాసితుల పునరావాసం అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా పక్కనబెట్టేశాయి. పోలవరం అంటే కాంక్రీటు ప్రాజెక్టు నిర్మాణమే అనే విధంగా ప్రచారం చేశాయి. పైగా ముంపునకు గురైతే వారే పోతారంటూ మిన్నకుండిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం ...పునరావాసం కోసం రూ.33,470 కోట్లు కావాల్సి ఉండగా ఇప్పటి వరకూ ఖర్చు చేసింది రూ.8,679 కోట్లే... ఇంకా రూ.25,091 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఇంకా 335 నివాస ప్రాంతాలను తరలించాల్సి ఉంది. 2027 సీజన్‌కు పూర్తి చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెబుతున్నా దానికి అనుగుణంగా పనులు జరగడం లేదు. భూసేకరణ కింద 53,393.84 ఎకరాలను సేకరించాల్సి ఉంది. 41.15 మీటర్ల పరిధిలో ముంపు ప్రాంతాల ప్రజల కోసం ఆర్అండ్ఆర్ కాలనీల ఏర్పాటుకు ప్రణాళికలు వేశారు. ఆ పరిధిలో ఉండే ప్రజల కోసం 75 ఆర్అండ్ఆర్ కాలనీలు నిర్మించాల్సి ఉండగా 26 మాత్రమే పూర్తి చేశారు. ప్రాజెక్టు 45.72 మీటర్ల పరిధిలో ముంపునకు గురయ్యే 58,600 కుటుంబాల తరలింపుపై ఇప్పటి వరకూ దృష్టి సారించలేదు. ప్రతి ఏటా గోదావరి వరదల్లో నిర్వాసితులు ..ఇళ్లు, వాణిజ్య సముదాయాలు, పంటలు, పశు సంవద అంతా కోల్పోతున్న పరిస్థితుల్లో ...వారిని తక్షణమే అదుకోవాలని సిపిఎం నాయకత్వంలో విజయవాడ వరకూ పాదయాత్ర కూడా జరిగింది. ప్రాజెక్టు ముంపు పరిధిలో 1,06,660 కుటుంబాలను తరలించాల్సి ఉంది. తామే ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించుకున్న టిడిపిగానీ, వైసిపిగానీ 45.72 మీటర్ల ఎత్తుకు అవసరమైన చర్యలు తీసుకోవడం లేదు. ఆ దిశగా కేంద్రంపై వత్తిడి తేవడం లేదు. భూసేకరణగానీ, ప్రజల తరలింపుగానీ మొత్తం 41.15 మీటర్ల ఎత్తుకే పరిమితం చేసి చర్చిస్తున్నాయి. పునరావాస నిధులు తెప్పించడంపై దృష్టిసారించడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ...కేంద్రంపై వత్తిడి పెంచి ప్రాజెక్టు నిర్మాణానికి ముందే నిర్వాసితులకు పరిహారం, పునరావాస ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అమరావతికి మళ్ళీ అడుగులు

2024 జూన్:	చంద్రబాబు నాయుడు సిఎంగా బాధ్యతల స్వీకరణ. అమరావతి నిర్మాణానికి మళ్లీ ప్రాధాన్యం, మూడు రాజధానుల ప్రణాళిక రద్దు
2024 జూలై-అక్టోబర్ :	రూ. 15,000 కోట్లు, ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్, హడ్కో, ఇతర సంస్థల నుంచి రుణం.
2024 నవంబర్ :	రూ. 47 వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల ఆహ్వానం. రోడ్లు, హౌసింగ్, ప్రభుత్వ భవనాలకు ప్రాధాన్యత.
2025 ఏప్రిల్ :	రాజధాని పనుల పునః ప్రారంభానికి ప్రధానమంత్రి మోడీకి ఆహ్వానం.
2025 మే :	ప్రధాన మంత్రి మోడీ చేతుల మీదుగా నిర్మాణ పనుల పునఃప్రారంభం. 217.23 చ.కి.మీ. విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు

(వి సురేష్)

గత ప్రభుత్వ హయంలో ఎక్కడివక్కడ నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణానికి మళ్లీ అడుగులు పడ్డాయి. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన రోజునుండి అమరావతి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో రాజధాని పనులను పర్యవేక్షించిన మంత్రి నారాయణకే మళ్లీ అదే బాధ్యతను అప్పగించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం ఈ విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు సమీక్షలు, పనుల నిర్ధారణ, టెండర్లు పిలవడం వంటి చర్యలతో రాజధాని పనులు పట్టాలెక్కాయన్న అభిప్రాయాన్ని కలిగించారు. అయితే, రాజధాని నిర్మాణానికి కేంద్రం నుండి నిధులను సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. దీంతో అప్పులతో అమరావతిని నిర్మించాల్సివస్తోంది. ప్రపంచబ్యాంకు, ఎఐఐబి నుండి రూ.15 వేల కోట్లు, హడ్కో నుండి 11 వేల కోట్లు, బ్యాంకుల కన్సార్టియం నుండి మరికొంత రుణాన్ని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం దశలవారిగా రాజధాని పనులను చేపట్టడానికి కసరత్తు చేస్తోంది. దీంతో ప్రధానమంత్రిని రెండవసారి రాజధాని ప్రాంతానికి తీసుకువచ్చినా ఫలితం లేదన్న విమర్శలు వచ్చాయి.

రైతుల పరిస్థితి ఇలా...

భూములిచ్చిన రైతులు గత పది సంవత్సరాలుగా తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందేమోనని కళ్లకు కాయలు కాసేలా ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పటికీ వారి భూముల్లో వారు భవనాలు నిర్మించుకునే సదుపాయాలూ లేవు, నిర్మించుకుంటామన్నా అనుమతులూ ఇవ్వడం లేదు. దీంతో తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఈ సమయంలోనే మరో 44 వేల ఎకరాల భూమిని సమీకరించాల్సి ఉంటుందంటూ చేసిన ప్రకటన కలకలం రేపింది. కొత్తగా సమీకరించే భూముల్లో ఎయిర్‌పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ పెడతామనీ ప్రభుత్వం తెలిపింది. అక్కడ స్మార్ట్ ఇండస్ట్రీస్ పెడితే ఇప్పటికే తీసుకున్న భూములనే ఏంచేస్తారన్న ప్రశ్న రైతుల్లో ప్రారంభమైంది. మొత్తం రాజధాని గత పూలింగు ఏరియాలో ఉంటుందని ఊహించినా కొత్తగా సమీకరించే ఏరియాకు ప్రాధాన్యత పెరిగితే భూముల విలువ పడిపోతుందనే భయం రైతుల్లో తీవ్రంగా ఉంది. ఈ వ్యవహారం మొత్తంగా రెండు ప్రాంతాల రైతుల మధ్య గందరగోళానికి దారితీస్తోంది. కొత్తగా సమీకరించాలనుకున్న ప్రాంతంలోనూ రైతులు అంత ఆమోదయోగ్యంగా లేరు. ఒకవైపు అమరావతి రైతుల భూములకు విలువ వస్తుందని చెబుతూనే చుట్టూ రింగురోడ్లు నిర్మించి శాటిలైట్ టౌన్‌షిప్‌లు కట్టాలని ప్లాను రూపొందించారు. అక్కడ శాటిలైట్ టౌన్‌షిప్ వచ్చిన తరువాత తమ భూములను ఎవరు కొంటారంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేటు సంస్థలు బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నప్పటికీ తమకు మాత్రం నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదన్న అసంతృప్తి రైతుల్లో నెలకొంది. 2015 ఫిబ్రవరి 28 నాటికే పూలింగు పూర్తిచేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ రైతులకు ప్లాట్లు కేటాయించే పనిలోనే ఉంది. యువతకు ఉపాధి, విద్యాసంస్థల్లో ప్రాధాన్యత కలగానే మిగిలిపోయాయి.

రూ.47,288 కోట్ల విలువైన పనులు

కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 2025 మార్చి నాటికి రూ.47,288 కోట్ల విలువైన పనులకు ఆమోదం తెలిపింది. వాటికి టెండర్లూ పిలిచింది. చాలా వరకూ టెండర్ల దశలోనే ఉన్నాయి. టవర్ల నిర్మాణ పనులు ఎల్అండ్‌టి, షాపూర్‌జీ పల్లోంజి, ఎన్‌సిసి సంస్థలకు కేటాయించారు. నీరు, డ్రైనేజీ, విద్యుత్, భవనాలు, ఐదు ఐకానిక్ టవర్లు, 257 మీటర్ల ఎత్తుండే అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణ పనులు చేపట్టామని చెప్పినా ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. 48 అంతస్తులతో 17,03,433 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న జిఏడి టవర్ నిర్మాణ ప్రాథమిక పనులు ప్రారంభించారు. టవర్-1,2ను 40 అంతస్తులతో 28.41 లక్షల చదరపు అడుగులు, టవర్-3,4ను 40 అంతస్తులతో 23,42,956 అడుగుల విస్తీర్ణంతో నిర్మిస్తున్నారు. ఎనిమిది అంతస్తులతో 20.32 లక్షల చదరపు అడుగుల్లో హైకోర్టు, 11.22 లక్షల చదరపు అడుగు విస్తీర్ణంతో 250 మీటర్ల ఎత్తులో వ్యూపాయింట్ వచ్చేలా అసెంబ్లీ భవనం డిజైన్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు సంబంధించిన 4,053 అపార్టుమెంట్ల నిర్మాణాన్ని 1.24 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపడుతున్నారు. ఐదు ఎకరాల విస్తీర్ణంతో సిఎం నివాస పనులు జరుగుతున్నాయి. గతంలో సగం నిర్మించి ఆపేసిన ఉన్నతాధికారుల నివాస భవనాల సముదాయంలో జంగిల్ క్లియరెన్స్ చేశారు.

కేంద్రం డైరెక్షన్.. రాష్ట్రం ఓవరాక్షన్...

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై 'కూటమి' నిర్బంధం

(ఎన్ మధుసూదనరావు , విశాఖ)



దేశంలో తీర ప్రాంతంలో గల ఏకైక ఉక్కు పరిశ్రమ వైజాగ్ స్టీల్. దేశంలో స్టీల్‌ప్లాంట్లన్నీ ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉన్నాయి. రూ.3లక్షల కోట్లకు పైగా విలువ చేసే 20వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉంది. దీంతో దేశ పాలకులు, రాష్ట్రంలోని పారిశ్రామిక దిగ్గజాలు, కార్పొరేట్ల కళ్లు పడ్డాయి. 2014లో కేంద్రంలో బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ కూటమి అధికారంలోకి వచ్చాక ప్రయివేటు సంస్థల వద్ద కమిషన్‌లు తీసుకుని పోస్కో అనే దక్షిణ కొరియా కంపెనీకి దీన్ని అప్పగించాలని 2017లో కేంద్రం ఒప్పందం చేసుకుంది. 2020 సమయంలో వారికి అప్పగించాలనే ప్రయత్నాలు, ఆ తర్వాత జిందాల్, టాటా సంస్థలు ఉక్కులో ప్రవేశించేందుకు ప్రయత్నాలు, పోస్కో ప్రతినిధులు విశాఖ ఉక్కులోకి వచ్చే యత్నాలను కార్మికులు అడ్డుకోవడం జరిగాయి.

అమ్మకానికి బిజెపి ప్రభుత్వ శ్రీకారం...

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బ్రాండ్ చెరిపేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ...2021లో విశాఖ ఉక్కును 100శాతం అమ్మేయడం లేదా ప్రయివేటీకరించడం అనే నిర్ణయాన్ని తీసుకున్ననాటి నుంచీ విశాఖ, ఆంధ్రప్రదేశ్ కార్మికులు, ప్రజలు తీవ్ర నిరసనలు, ఆందోళనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలోనే అతిపెద్ద భారీ పరిశ్రమ అయిన ఈ ప్లాంట్‌లో 23వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. గడిచిన 6 ఏళ్లలో ఒక్క కొత్త కార్మికుడ్ని కూడా నియమించకుండా కేంద్రంలోని బిజెపి, ఉక్కు యాజమాన్యం మొండిగా ముందుకెళ్తున్నాయి. వేల సంఖ్యలో ఉన్నఫళంగా కాంట్రాక్టు కార్మికులను ఇంటికి పంపించే చర్యలనూ ఇటీవల కాలంలో తీవ్రం చేయడంతో కార్మికవర్గంలో తీవ్ర ఆందోళన ప్రారంభమై వారిని ఉద్యమించేలా చేసింది. వాస్తవానికి ఉత్పత్తిలో భాగస్వామ్యం అవుతూ సంస్థ కోసం నిరంతరం కష్టపడే వారే ఈ కాంట్రాక్టు కార్మికులు. కాగా వారిని ఉన్నఫళంగా 3500 మందిని యాజమాన్యం తొలగించింది. కేంద్రం ఆదేశాలిస్తూ ఉంటే రాష్ట్రంలోని 'టిడిపి' సర్కారు పోలీసులను ఉపయోగించి బలప్రయోగంతో కాంట్రాక్టు కార్మికులపై నిర్బంధం పెంచేసింది. కాంట్రాక్టు కార్మికులు 13వేలమందిలో 5500 మందిని తొలగించాలని కేంద్రం ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసుగా నిలుస్తూ వస్తోంది. ఇంకా 2 వేలమంది తొలగింపు జాబితాలో ఉన్నారని స్వయంగా కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ ప్రకటించడం వారి ప్రయివేటు ఆలోచనలకు అద్దం పడుతోంది.

2024 ఎన్నికల్లో కూటమి ప్రధాన అజెండా వైజాగ్ స్టీల్...

రాష్ట్రంలోని 'కూటమి' కట్టిన ప్రధాన పార్టీల్లో టిడిపి, జనసేన తమను గెలిపిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా, ఉద్యోగుల హక్కులకు రక్షణగా నిలుస్తామంటూ ప్రకటనలు గుప్పించారు. గెలిచిన తర్వాత వీరెవ్వరూ ఈ పనిచేయడానికి ముందుకు రాకపోగా... రాష్ట్రంలో కూటమి పాలన మొదలయ్యాక జీతాల్లో కోతలు, కార్మికుల తొలగింపులు భారీగా పెరిగాయి. దీంతో ఉక్కు కార్మికులు, వారి కుటుంబాల్లో తీవ్ర ఆవేదన మొదలైంది. జీతాలను 9 నెలలు కోత పెట్టారు. ఇప్పటికీ జీతాల్లేవు. ఉద్యోగులు, కార్మికులకు రూ.450కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉంది.

ప్యాకేజీ పేర డ్రామాలు...

నాలుగు నెలల క్రితం కేంద్రం నుంచి రాష్ట్ర కూటమి నేతలు రూ.11450కోట్లు ప్యాకేజీని స్టీల్‌ప్లాంట్ కోసం తెచ్చారు. దీంట్లో రూ.9500 కోట్లను ప్లాంట్ బ్యాంకులకు పడ్డ రుణాలకు చెల్లించారు. కార్మికుల జీతాలకు గానీ, ఉత్పత్తి పెంచడానికి ఒక్కపైసా ఉపయోగించలేదు. పైగా ప్యాకేజీ వచ్చిన తర్వాత 2025లో మొట్టమొదటసారి విఆర్‌ఎస్ పేర పర్మినెంట్ ఉద్యోగులు 1125 మందిని, కాంట్రాక్టు కార్మికులు 3500 మందిని తొలగించింది. ప్లాంట్ యాజమాన్యం వైఖరికి రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు వంతపాడుతున్నారు. ప్యాకేజీ ఇవ్వడం వెనుక ఉద్యోగులు, కార్మికుల తొలగింపుల షరతు ఉందని స్వయంగా కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుగుదేశం, జనసేన నేతలు దాచిపెట్టేశారు. తాజాగా కార్మికులు, ఉద్యోగులు ఎక్కువైపోయారంటూ 'కూటమి' నేతలు ప్రచారం చేస్తున్నారు. గడిచిన నెల రోజుల్లో కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం తొలగించే క్రమంలో వారంతా సమ్మె చేపట్టారు. రాష్ట్రంలోని చంద్రబాబు సర్కారు ఈ సందర్భంగా స్టీల్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 500 మంది పోలీస్ బలగాలను కార్మికులపై వదిలి తీవ్ర నిర్బంధం ప్రయోగించింది. ఒక మిలియన్ టన్ను ఉత్పత్తికి 2500 మంది కార్మికులు సెయిల్‌లో పనిచేస్తుండగా, విశాఖపట్నం స్టీల్‌లో 1600 మంది మాత్రమే ఉన్నారు. ఎక్కడ ఎక్కువయ్యారో 'కూటమి' నేతలే చెప్పాలి.

కార్పొరేట్లకే మొగ్గు

పారిశ్రామిక రంగంలో కార్మికులకు కష్టాలే

(వి రాజగోపాల్)

ప్రజాశక్తి - అమరావతి

'మాది కష్టజీవుల పార్టీ... కార్మికుల పార్టీ..' తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టి రామరావు ఈ మాటలను పదేపదే చెప్పేవారు. 'కష్టజీవుల స్వేదం నుండి... కార్మికుల రక్తం నుండి' అంటూ ఆవేశంగా ఆయన చేసే ప్రసంగాలు రాష్ట్ర ప్రజలను ఉర్రూతలూగించేవి. మాటల్లోనే కాదు, కార్మికులకు సంఘీభావంగా కొద్దిరోజులు ఆయన కాఖీ డ్రస్ కూడా వేసుకున్నారు. వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశారు. ఇదంతా గతం. బిజెపితో చేతులు కలిపిన తరువాత వర్తమానంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి భిన్నం! నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలో నడుస్తున్న టిడిపి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా అమలు చేసిన విధానాలు కార్పొరేట్ల వైపే మొగ్గుచూపాయి. 'పారిశ్రామిక వేత్తలే సంపద సృష్టి కర్తలు' అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనం. బాబు ఈ వ్యాఖ్యలు చేసిన ఒకటి, రెండు రోజుల్లోనే కార్మికులకు ఇప్పటివరకు ఉన్న ఎనిమిది గంటల పనిదినాన్ని పది నుండి 12 గంటల వరకు పెంచుతూ రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. ప్రాక్సిమల్ ఏరియాగా ప్రకటించింది. ఈ ప్రాంతంలో కార్పొరేట్లు ఎక్కడ కోరితే అక్కడ భూములను కేటాయిస్తామని తెలిపింది. క్రీడలను అభివృద్ధి పేరిట గ్రామాలు, మండల కేంద్రాల్లోని ఊరుమ్మడి భూములను, నగరాలు, పట్టణాల్లోని క్రీడా మైదానాలు కార్పొరేట్లకు అప్పచెబుతామని తీర్మానాల్లో పేర్కొంది.

కార్మికులకు కడగండ్లే...!

కార్పొరేట్లకు భారీ రాయితీలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరోవైపు కార్మికులను పూర్తిగా విస్మరించింది. ఫలితంగా అసంఘటిత రంగంతో పాటు, సంఘటిత రంగంలో ఉన్న కార్మికులు కూడా తీవ్ర కష్టాల పాలవుతున్నారు. ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు కార్మికుల పోరాటానికి పూర్తి మద్దతు పలికిన టిడిపి కూటమి నేతలు ప్రస్తుతం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడానికి కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటున్నా కూటమి నేతలు పెదవి విప్పడం లేదు. పైగా ఎన్నడూ లేని విధంగా శాంతిభద్రతల పేరిట పోలీసులను రంగంలోకి దింపింది. ఇక పారిశ్రామిక ప్రమాదాలు జరిగినప్పుడు కఠిన చర్యలు తీసుకుంటామంటూ చేస్తున్న ప్రకటనలు మాటలకే పరిమితమవుతున్నాయి. గత ఏడాది ఆగస్టు 21న అచ్యుతాపురం సెజ్‌లోని 'ఎస్సెన్షియా' కంపెనీలో జరిగిన ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. ఇదే కంపెనీలో గతంలో కూడా ప్రమాదాలు జరిగిఉండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా విడుదల చేసిన పాలసీల్లోనూ కార్మికుల భద్రత, సంక్షేమానికి సంబంధిచి ఒక్కటంటే ఒక్క మాట కూడా లేకపోవడం గమనార్హం. ఇవి చాలవన్నట్లు కొద్దిరోజులు క్రితమే ఎనిమిది గంటల పనిదినాన్ని పది గంటలకు పెంచడంతో పాటు 12 గంటల వరకు పనిచేయించుకోవడానికి యాజమాన్యాలకు అవకాశం ఇస్తూ కార్మిక నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం మార్చింది.

మహిళా కార్మికులకు నైట్‌డ్యూటీకి అనుమతిచ్చింది. పైగా దీనికి సమానత్వం, సాధికారితలను అడ్డు పెట్టుకోవడం సర్కారు వైఖరికి అద్దం పడుతోంది.

కొన్ని భూ కేటాయింపులు...!

కంపెనీ	కేటాయించిన భూమి (ఎకరాలు)	ప్రాంతం
ఇండోసోల్	17,000	నంద్యాల, అనంతపురం, కడప
అర్సా కంపెనీ	60	విశాఖ పట్నం
జిందాల్	1,166	విజయనగరం

భూముల పందారమే కీలకం..

పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పనల పేరు చెబుతున్నా, కార్పొరేట్లకు భారీ ఎత్తున భూముల పందారమే ఆచరణగా మారింది.

స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వివిధ పాలసీలు, వాటి అమలుకు చేపడుతున్న విధానాలే దీనికి సాక్ష్యం! పారిశ్రామిక వేత్తలు కోరిన వెంటనే, కోరిన చోట భూములు కేటాయించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఈ పాలసీల్లో ప్రభుత్వం పేర్కొంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట భూ పందారం సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీలో1,44,093 ఎకరాల భూమిని గుర్తించినట్లుపేర్కొంది. మారిటైమ్ పాలసీలో తీరంనుండి 100 కి.మీ ప్రాంతాన్ని పోర్టు

కరుణించని కేంద్రం

కాసులకు తప్పని కటకట

(పటౌడి)

కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. గతేడాది జూన్‌లో చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన నాటికి భారీ లోటుతోనే ఖజానా స్వాగతం పలికింది. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్నప్పటికీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తగ్గుతూనే ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్లు రూపంలో రు.30,333 కోట్లు రావాల్సి ఉండగా, కేవలం రు. 20 వేల కోట్లు మాత్రమే చేతికందాయి. అంటే 66 శాతం మాత్రమే రావడం గమనార్హం. కేంద్రం నుంచి ఈ ఏడాది గ్రాంట్లు రూపంలో 32,284 కోట్లు వస్తాయని అంచనాకు వచ్చారు. అయితే తొలి నెల ఏప్రిల్‌లో కేవలం 316 కోట్లు మాత్రమే రాగా, మే నెల్లో సైతం ఆ మాదిరిగానే నిధులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కేంద్ర పన్నుల్లో వాటా నిధులు కూడా ఏడాది మొత్తానికి 57,566 కోట్లు రావాల్సి ఉంటుందని అంచనా వేయగా, తొలి రెండు నెలల్లో నామమాత్రంగానే వచ్చినట్లు తెలిసింది. రెండు నెలలు కలిపి ఎనిమిది వేల వరకు మాత్రమే ఉన్నట్లు తెలిసింది. దీంతో సొంత ఆదాయం పెరగక... కేంద్రం నుండి నిధులు అందక ఖజానాకు ఇబ్బందులకు గురవుతోంది. ఆదాయం కన్నా వ్యయం పెరిగిపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వ యంత్రాంగం చిక్కుకుంది. కేవలం తప్పనిసరి వ్యయం (కమిటెడ్ ఎక్స్‌పెండిచర్)కు తప్ప మిగిలిన వాటికి నిధులు సర్దుబాటు చేయలేక అనునిత్యం ప్రభుత్వం ఇబ్బందులు పడుతూనే ఉంది. స్థూలంగా చెప్పాలంటే ఖర్చులకు అప్పు చేయనిదే రోజు గడవని పరిస్థితి రాష్ట్రానిది.

రాష్ట్ర ఆదాయం ఇలా...

ఇక రాష్ట్ర ఆదాయం విషయంలోనూ కష్టాలు తప్పడం లేదు. గత ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు పాలన వచ్చేసరికి మూడు నెలల ఆర్థిక సంవత్సరం ముగిసిపోగా, సొంత పన్నులు, కేంద్ర నిధులు ద్వారా వచ్చిన ఆదాయం కేవలం రు.34 వేల కోట్లే. ఇతర ఆదాయం కలుపుకొంటే మొత్తం జూన్ వరకు ఆదాయం రు66 వేలకోట్లు. ఇందులో 32 వేల కోట్లు రుణాలుగా సేకరించిదే కావడం విశేషం. అంటే దాదాపు ఆదాయం కన్నా అప్పులు రెట్టింపు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి కూడా ఈ ఆర్థిక కష్టాలు ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉన్నాయి. మొత్తం ఏడాదికి 2.94 లక్షల కోట్లు ఆదాయం ఆశించగా, చివరకు 20 వేల కోట్లు తక్కువగా వచ్చినట్లు తేలింది. కేంద్రం నుంచి రావాల్సిన దాని కన్నా ఎనిమిది వేల కోట్లు తక్కువగా వచ్చాయి.

ఆదాయ వ్యయాల వివరాలు (రూ. కోట్లలో)

2024-25 జూన్ నాటికి

విభాగం	అంచనా	వచ్చినది
ఆదాయం	2,94,427	66,233
ఖర్చు	2,94,427	65,878
కేంద్ర గ్రాంట్లు	30,333	2,013
అప్పులు	71,000	32,084
ఆదాయ లోటు	34,743	30,086

2024-25 మార్చి నాటికి

విభాగం	అంచనా	వచ్చినది
ఆదాయం	2,94,427	2,74,607
ఖర్చు	2,94,427	2,74,607
కేంద్ర గ్రాంట్లు	30,333	21,966
అప్పులు	71,000	78,608
ఆదాయ లోటు	34,743	48,311

2025-26 ఏప్రిల్‌లో

విభాగం	అంచనా	వచ్చినది
ఆదాయం	2,97,929	24,377
వ్యయం	2,91,929	21,939
కేంద్ర గ్రాంట్లు	32,284	316
అప్పులు	79,952	13,838
ఆదాయ లోటు	33,186	11,251

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ఏదీ?

విభజన చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సి ఉంది. అది జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి కూడా చేయడం లేదు. మరోవైపు రాయల సీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోని వేలాది ఎకరాలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. అదే సమయంలో ఈ ప్రాంతంలోని యువత స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక సుదూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు.

'విద్యుత్'పై మాట తప్పారు

(ఎం శివాజీ)

విద్యుత్ రంగంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. భారాలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లను బిగించబోమని ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయి. ప్రజలపై భారాలు మోపడంలో, కార్పొరేట్లకు భూములు దోచిపెట్టేలా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సాగింది. గత ప్రభుత్వం మోపిన ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎ విద్యుత్ భారాలను ప్రతిపక్షంలో ఉండగా టిడిపి తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. 'విద్యుత్ చార్జీలు నియంత్రిస్తాం' అని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచాయి. ఈ మేనిఫెస్టోను ఊరటగా భావించిన ప్రజలు కూటమికి ఎన్నికల్లో పట్టం కట్టారు. కానీ ప్రజల ఆశలను వమ్ము చేస్తూ గత ప్రభుత్వ విధానాలనే కొసాగించింది. ట్రూ అప్ పేరిట 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు చెందిన రూ.15,484 కోట్ల భారాలను 2024 అక్టోబర్, నవంబర్‌లలో వరుసగా మోపింది. ఇది కాకుండా ప్రతి నెల ఎఫ్‌పిపిసిఎ అంటూ యూనిట్‌కు 40 పైసలు వినియోగదారుల ముక్కుపిండి విద్యుత్ పంపిణీ సంస్థలు వసూలు చేస్తున్నాయి. మూడు ఎఫ్‌పిపిసిఎలు, ఒక ట్రూఅప్‌తో ప్రతి యూనిట్‌కు రూ.1.46 నుంచి 1.65లు అదనంగా చెల్లించాల్సి వస్తోంది.డిమాండ్‌ను బట్టి ఛార్జీల భారం మోపేలా టైమ్ ఆఫ్ డే(టివోడే) విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనివల్ల డిమాండ్ ఉన్న సమయంలో అదనపు భారం వినియోగదారులపై వేయనుంది. అదేవిధంగా పరిశ్రమలకు 6 పైసాలుగా ఉన్న విద్యుత్ సుంకం భారాన్ని వైసిపి ప్రభుత్వం రూపాయికి పెంచుతూ చట్టబద్ధం చేసింది. కూటమి ప్రభుత్వం దానిని మరింత గట్టిపరుస్తూ అసెంబ్లీలో చట్టం తీసుకొచ్చింది.

స్మార్ట్ మీటర్లపై మాట మార్పు

స్మార్ట్ మీటర్లపై కూడా కూటమి ప్రభుత్వం మాటమార్చింది. స్మార్ట్‌మీటర్లను పగలగొట్టాలని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆ మీటర్లను అన్ని తరగతుల వినియోగదారులకు బిగిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులకు స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లను అమర్చింది. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని పలుచోట్ల వినియోగదారులు లబోదిబోమంటున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టులను గత ప్రభుత్వం షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు అడ్డగోలుగా కట్టబెట్టిందని టిడిపి ప్రతిపక్షంలో తీవ్ర విమర్శలు చేసింది. అధికారంలోకి వచ్చాక ఆ కంపెనీపై ఒక్క చర్య కూడా తీసుకోలేదు. గత ప్రభుత్వంలో కుదిరిన వివాదాస్పద సెకి ఒప్పందంపై కూడా చర్యలు తీసుకోలేమంటూ రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసింది.

భూములు అప్పగింత

పునరుత్పాదక విద్యుత్ పేరుతో ప్రైవేట్ కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం తన భూములను అప్పనంగా అప్పగిస్తోంది. రాష్ట్రప్రభుత్వం క్లీన్ ఎనర్జీ పాలసీ-2024ను విడుదల చేసింది.ఈ పాలసీలో సోలార్ ఉత్పత్తి 78.50 గిగావాట్ల(78,500 మెగావాట్లు)లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ సోలార్ ప్రాజెక్టుల కోసం 3,92,500 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంటుంది. పవన విద్యుత్‌కు 87,500 ఎకరాల భూమిని సమీకరించాల్సి ఉంటుంది. ఇది కాకుండా 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. పునరుత్పాదక విద్యుత్ పేరుతో ఇప్పటికే అదానీ, టాటా, మేఘా వంటి కంపెనీలకు వేల ఎకరాలు అప్పగించింది. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు పెట్టే కంపెనీలే కావాల్సిన చోట భూములు తీసుకునే వెసులుబాటు కూడా కల్పించింది. రైతుల నుంచి తీసుకునే భూములపై 33 ఏళ్లపాటు పూర్తి అధికారాలు కార్పొరేట్లకే ఉంటుంది. ఒప్పంద గడువు ముగిసిన తరువాత కూడా భూములు మరలా రైతులకు దక్కుతాయనే నమ్మకం లేదు. ఇప్పటికే అనేక ఘటనలు ఇందుకు ఉదాహరణగా ఉన్నాయి.

వ్యవ'సాయం' కొంచెమే..

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యవసాయానికి రోజుకు 9 గంటల చొప్పున ఉచిత విద్యుత్తు ఇస్తామన్న హామీ రాష్ట్రమంతటా ఒకే రకంగా అమలు కావడంలేదు, స్థూలంగా రోజుకు రెండు దఫాలుగా పగలు 5 గంటలు, రాత్రి 4 గంటల చొప్పున ఇస్తున్నారు. ఎన్నికల్లో టిడిపి కూటమి విజయంలో కీలకమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసారు. కానీ బిజెపి కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డిజిటల్ అగ్రి మిషన్ (డ్యాం) విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేసి అదే విధానాన్ని మరోపేరుతో అమలు చేయడం వ్యవసాయ వినాశనానికి దారితీస్తుంది. దళారుల దోపిడిని అరికట్టడానికి ఏపీ మార్కెట్ కమిటీ యాక్ట్ ను పటిష్టంగా అమలు చేస్తామన్న హామీ అమలుకు కనీస ప్రయత్నం జరగలేదు. గతంలాగే రాష్ట్రంలోని ప్రధాన మార్కెట్ లన్నీ దళారుల ఇష్టారాజ్యంగా వున్నాయి. గిట్టుబాటు ధరలు అమలు కాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పొగాకు, మిర్చి రైతుల పరిస్థితి మరింతగా దిగజారింది. గత సంవత్సరం బర్లీ పొగాకు క్వింటాల్ రూ.18,000 లు వుండగా, ఈ సంవత్సరం రూ.6,000 ల నుండి రూ.12,000 లకు పడిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులను నిలువ చేసుకునేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు నిర్మిస్తామని, వున్న వాటిని ఆధునీకరిస్తామన్న హామీ అమలు కాలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధీనంలో వున్న గోడౌన్లను ప్రైవేట్ వారికి లీజుకు ఇచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం ఉచిత పంటల బీమా అమలు చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం 2024 -25 ఖరీఫ్ సీజన్‌కు ఉచిత పంటల బీమా అమలు చేస్తామని, ఇప్పటివరకు ఎలాంటి పరిహారం రైతులకు అందించలేదు. 2023 -24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన పంటల బీమా పరిహారం కూడా రైతులకు అందలేదు. 2024 -25 రబీ సీజన్ నుండి ఉచిత పంటల బీమా స్థానంలో రైతుల వాటా ప్రీమియం రైతులే చెల్లించాలనే విధానాన్ని తీసుకు వచ్చారు. దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కొనసాగుతున్నది. నాన్ జోన్ ఆక్వా రైతులకు కూడా వర్తింప చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు కానీ అమలు చేయలేదు. మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు రైతులు పెట్టుకున్న అర్జీలు సంవత్సరాలుగా పెండింగ్‌లో వున్నాయి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడానికి సరైన చర్యలు తీసుకోలేదు.

కౌంటీల్లో ఆడనున్న తిలక్ వర్మ

లండన్: టీమిండియా బ్యాటర్, హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ ఇంగ్లండ్ కౌంటీల్లో ఆడనున్నాడు. డివిజన్-1 కౌంటీ చాంపియన్‌షిప్‌లో భాగంగా హాంప్‌షైర్ క్రికెట్ క్లబ్‌కు తిలక్ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ విషయాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సిఎ) బుధవారం తెలిపింది. 22 ఏళ్ల తిలక్ వర్మ జూన్ 18 నుండి ఆగస్టు 2 వరకు హాంప్‌షైర్ క్రికెట్ క్లబ్‌కు అందుబాటులో ఉండనున్నాడు. హాంప్‌షైర్ తరఫున నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లు తిలక్ వర్మ ఆడనున్నాడు. 18 ఫస్ట్ క్లాస్‌లు మ్యాచ్‌లు ఆడిన తిలక్ వర్మ.. 50కి పైగా సగటుతో 1204 పరుగులు చేశాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
కార్మిక శాఖ

14 సంవత్సరముల లోపు ఉన్న పిల్లల చేత పనిచేయించుకోవడం లేదా పనిలోనికి అనుమతించడము మరియు 14 నుండి 18 సం॥ల వయస్సు పూర్తికాని కౌమార బాలలచే ప్రమాదకర పరిశ్రమలలో పని చేయించడము లేదా అనుమతించడము చట్టరీత్యా నేరము. పై నిబంధనలు అతిక్రమించిన యజమానులకు భారీ జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించబడతాయి.

బాల బాలికలను చదివిద్దాం! వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం!

సెక్షన్ 3:
ఏ వృత్తిలో అయినా మరియు ఏ ప్రక్రియలో అయినా 14 సంవత్సరాల లోపు బాల బాలికల చేత పనిచేయించుకోవడంలేదా పనిలోనికి అనుమతించడం పూర్తిగా నిషేధించడమైనది.

సెక్షన్ 3ఎ:
14 సం॥ వయస్సు నిండిన - 18 సం॥ వయస్సు పూర్తి కాని కౌమార వయస్సులో ఉన్న వారి చేత నిర్ధేశిత ఎ మరియు బి షెడ్యూళ్ళలో పేర్కొన్న నిషేధిత ప్రమాదకర వృత్తులు మరియు ప్రక్రియలలో పనిచేయించుకోవడం లేక పనిలోనికి అనుమతించడం పూర్తిగా నిషేధించడమైనది.

మంధానకు 2వ ర్యాంక్

ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సత్తా చాటింది. ఐసిసి బుధవారం ప్రకటించిన బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో 727 పాయింట్లతో 2వ స్థానంలో నిలిచింది. 738 పాయింట్లతో లారా వోల్వార్డ్ టాప్‌లో నిలువగా.. ఆ తర్వాత స్థానంలో మంధాన.. 719 పాయింట్లతో నటాలీ స్కైవర్-బ్రంట్ మూడో స్థానంలో ఉన్నారు. ఇక ఇంగ్లండ్ వికెట్ కీపర్, బ్యాటర్ అమీ జోన్స్ తాజాగా ఐసిసి ప్రకటించిన బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో సత్తా చాటింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మొదటి వన్డేలో సెంచరీతో మెరిసిన జోన్స్.. రెండో వన్డేలోనూ 98 బంతుల్లో 129 పరుగులు సాధించింది. దీంతో ఆమె 689 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది.

తొలిరోజు బౌలర్లదే ఆధిపత్యం

- ఆస్ట్రేలియా-212ఆలౌట్
- దక్షిణాఫ్రికా - 43/4
- స్మిత్, వెబ్‌స్టెర్ అర్ధసెంచరీలు
- రబడాకు ఐదు వికెట్లు
- ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్

రబడా (5/51)

లండన్: ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్లో తొలిరోజు బౌలర్లు ఆధిపత్యం చెలాయించారు. దక్షిణాఫ్రికా బౌలర్ కగిసో రబడా సంచలన బౌలింగ్‌తో ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులకే పరిమితం చేయగా.. అనంతరం ఆసీస్ బౌలర్లు రాణించి దక్షిణాఫ్రికాను కట్టడి చేశారు. దీంతో దక్షిణాఫ్రికా తొలిరోజు ఆట ముగిసేసరికి 43 పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. లార్డ్స్ వేదికగా బుధవారం నుంచి ప్రారంభమైన డబ్ల్యుటిసి ఫైనల్లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని సఫారీ బౌలర్లు వమ్ము కాకుండా ఉస్మాన్ ఖవాజాను రబడా డకౌట్ చేశాడు. ఆ తర్వాత కామెరూన్ గ్రీన్ (4)ను తక్కువ పరుగులకే పెవీలియన్‌కు పంపాడు. మ్యాచ్ మొదలైన కాసేపటికే కగిసో రబాడ ఒకే ఓవర్‌లో ఉస్మాన్ ఖవాజా (0), కామెరూన్ గ్రీన్ (4)ను ఔట్ చేశాడు. వీరిద్దరూ స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. మార్నస్ లబుషేన్ (17; 56 బంతుల్లో), ట్రావిస్ హెడ్ (11)ని మార్కో యాన్సెన్ స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు పంపాడు. హెడ్ ఔటైన తర్వాత భోజన విరామం ప్రకటించారు. లంచ్ సమయానికి ఆసీస్ 67/4తో ఉంది. స్టీవ్ స్మిత్ (26లిబీ 51 బంతుల్లో) క్రీజులో ఉన్నాడు. తొలి సెషన్‌లో సఫారీ బౌలర్లు చెలరేగడంతో ఆసీస్ జట్టు లంచ్‌లోపే నాలుగు వికెట్లు పడగొట్టి పట్టు బిగించారు. తొలి సెషన్‌లో 4 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో ఒకే వికెట్ కోల్పోయి 123 పరుగులు చేసింది. ఆ తర్వాత టీ విరామ సమయానికి ఆస్ట్రేలియా 5వికెట్ల నష్టానికి 190 పరుగులతో పటిష్టంగా నిలిచింది. టీ విరామ సమయానికి స్టీవ్ స్మిత్ (66) వెబ్‌స్టర్ (55) క్రీజ్‌లో ఉన్నారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు అప్పటికే 79 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. టీ విరామం తర్వాత దక్షిణాఫ్రికా బౌలర్లు చెలరేగారు. క్రీజ్‌లో కుదురుకున్న స్మిత్‌ను పార్ట్‌టైమ్ బౌలర్ మార్క్‌క్రమ్, వెబ్‌స్టర్‌ను రబడా ఔట్ చేశారు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్ బ్యాటర్లను సఫారీ బౌలర్లు క్రీజ్‌లో కుదురుకోనివ్వలేదు. కెప్టెన్ పాట్ కమిన్స్ (1)ను సింగిల్ డిజిట్‌కే పెవీలియన్‌కు పంపిన దక్షిణాఫ్రికా బౌలర్లు.. లియాన్(0), స్టార్క్(1)లను పెవీలియన్‌కు పంపారు. దీంతో ఆసీస్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులకు ఆలౌటైంది. మూడో సెషన్‌లో 5వికెట్ల నష్టానికి 190 పరుగులతో పటిష్టంగా ఉన్న ఆసీస్ జట్టు 22 పరుగులకే చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. బ్యూ వెబ్‌స్టర్ (72; 92 బంతుల్లో 11 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (66; 112 బంతుల్లో 10 ఫోర్లు) అర్ధ శతకాలు చేశారు. మిగతా బ్యాటర్లు భారీ స్కోర్లు చేయలేకపోయారు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ మార్క్‌క్రమ్(0) పరుగుల ఖాతా తెరవకుండానే డకౌటయ్యాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా జట్టు 25 పరుగులకు చేరేసరికి రికెల్టన్(16), ముల్డర్(6) స్వల్ప స్కోర్‌లకే పెవీలియన్‌కు చేరారు. ఆ తర్వాత స్టబ్స్(2) కూడా నిరాశపరచడంతో దక్షిణాఫ్రికా జట్టు 35 పరుగులకే 4వికెట్లు కష్టాల్లో పడింది. తొలిరోజు ఆట ముగిసే సమయానికి కెప్టెన్ బవుమా(3)కి తోడు బెడింగ్హామ్(8) క్రీజ్‌లో ఉన్నారు. ఆసీస్ బౌలర్లు స్టార్క్‌కు రెండు, కమిన్స్, హేజిల్‌వుడ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

చరిత్ర సృష్టించిన స్మిత్..

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ అర్ధ సెంచరీతో మెరిశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 67 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ఆసీస్‌ను వెబ్‌స్టర్‌తో కలిసి స్మిత్ ఆదుకున్నాడు. ఆచితూచి ఆడుతూ స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. 112 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 66 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ క్రమంలో స్మిత్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఇంగ్లండ్ గడ్డపై టెస్టుల్లో అత్యధిక అర్ధసెంచరీలు చేసిన విదేశీ బ్యాటర్‌గా స్మిత్ నిలిచాడు. ఇప్పటివరకు స్మిత్ ఇంగ్లండ్‌లో 18 సార్లు యాభైకు పైగా పరుగులు చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం అలన్ బోర్డర్ (17) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో బోర్డర్ ఆల్‌టైమ్ రికార్డును స్మిత్ బ్రేక్ చేశాడు. అలాగే లార్డ్స్ మైదానంలో టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన విదేశీ బ్యాటర్‌గా స్టీవ్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. స్మిత్ ఇప్పటివరకు లార్డ్స్‌లో 591 పరుగులు చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆసీస్ లెజెండ్ వారెన్ బార్డ్స్‌లీ (575 పరుగులు) పేరిట ఉండేది. 1909-1926 కాలంలో బార్డ్స్‌లీ ఈ ఫీట్ సాధించాడు. తాజా ఇన్నింగ్స్‌తో 99 ఏళ్ల బార్డ్స్‌లీ రికార్డును స్మిత్ బద్దలు కొట్టాడు.

స్కోర్‌బోర్డు...

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: ఖవాజా (సి)బెడింగ్హామ్ (బి)రబడా 0, లబూషేన్ (సి)వెర్రెయానే (బి)యాన్‌సెన్ 17, గ్రీన్ (సి)మార్‌క్రమ్ (బి)రబడా 4, స్మిత్ (సి)యాన్సెన్ (బి)మార్‌క్రమ్ 66, హెడ్ (సి)వెర్రెయానే (బి)యాన్సెన్ 11, వెబ్‌స్టెర్ (సి)బెడింగ్హామ్ (బి)రబడా 72, క్యారీ (బి)మహరాజ్ 23, కమిన్స్ (బి)రబడా 1, స్టార్క్ (బి)రబడా 1, లియాన్ (బి)యాన్సెన్ 0, హేజిల్‌వుడ్ (నాటౌట్) 0, అదనం 17. (56.4ఓవర్లలో ఆలౌట్) 212పరుగులు. **వికెట్ల పతనం:** 1/12, 2/16, 3/46, 4/67, 5/146, 6/192, 7/199, 8/210, 9/211, 10/212 **బౌలింగ్:** రబడా 15.4-5-51-5, యాన్సెన్ 14-5-49-3, ఎన్గిడి 8-0-45-0, ముల్డర్ 11-3-36-0, మహరాజ్ 6-0-19-1, మార్‌క్రమ్ 2-0-5-1.

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: మార్‌క్రమ్ (బి)స్టార్క్ 0, రికెల్టన్ (సి)ఖవాజా (బి)స్టార్క్ 16, ముల్డర్ (బి)కమిన్స్ 6, బవుమా (బ్యాటింగ్) 3, స్టబ్స్ (బి)హేజిల్‌వుడ్ 2, బెడింగ్హామ్ (బ్యాటింగ్) 8, అదనం 8. (22 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 43 పరుగులు. **వికెట్ల పతనం:** 1/0, 2/19, 3/25, 4/30 **బౌలింగ్:** స్టార్క్ 7-3-10-2, హేజిల్‌వుడ్ 7-3-10-1, కమిన్స్ 7-3-14-1, లియాన్ 1-0-1-0

సంధానత.
సాధికారత.
డిజిటల్.

Government of India


సెమీకండక్టర్ కూడలిగా మారే దిశలో దూసుకెళ్తున్న భారత్: 2024లో రూ. 4 లక్షల కోట్ల స్థాయి దాటిన మార్కెట్

ఆప్టికల్ ఫైబర్ కేబుల్ 42 లక్షల రూట్ కి.మీ.ల మేర విస్తరించింది. 2.14 లక్షల గ్రామ పంచాయితీలు ఆప్టికల్ ఫైబర్‌తో సంధానించారు.

'డిజిటల్ ఇండియా' లో 5.76 లక్షల కామన్ సర్వీస్ సెంటర్ల నుంచి సులువుగా సేవలు

GeM(జీఈఎమ్) పోర్టల్ నుంచి రూ. 13.4 లక్షల కోట్లకు పైగా ఆర్డర్లు జారీ: ఫలితంగా ప్రభుత్వ కొనుగోళ్లలో పెరిగిన పారదర్శకత్వం, సామర్థ్యం, వేగం


పేదలకు, అవసరార్థులకు దాదాపు రూ.44 లక్షల కోట్ల సొమ్ము డీబీటి రూపంలో బదిలీ

52 కోట్ల మందికి పైగా వినియోగదారులు 943 కోట్ల కన్నా ఎక్కువ దస్తావేజులను 'డిజిలాకర్'లో అప్‌లోడ్ చేశారు. దీంతో ఇక వారు డిజిటల్ దస్తావేజుల్ని ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా ఉపయోగించుకోవచ్చు.

పౌరులు ఎక్కడి నుంచైనా 2200 కన్నా ఎక్కువ సేవలు పొందడానికి తోడ్పడే ఏకైక వేదికగా 'ఉమంగ్ యాప్': ఇప్పటివరకు 8.25 కోట్ల నమోదులు

'జీవన్ ప్రమాణ్' : డిజిటల్ మాధ్యమం సాయంతో 10.2 కోట్లకు పైగా లైఫ్ సర్టిఫికేట్లు దాఖలు చేసిన పింఛన్ దారులు

డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచంలో జరుగుతున్న లావాదేవీల్లో ప్రతి రెండో లావాదేవీ భారత్‌లోనే

2025 ఏప్రిల్‌లో నమోదైన యూపీఐ లావాదేవీల విలువ రూ.24 లక్షల కోట్లు

220 కోట్లకు పైగా కరోనా టీకీమందు డోసులు వేసిన అసాధారణ ఖ్యాతి డిజిటల్ జశీబౌxచీ ('కోవిన్') వేదికతో సాధ్యమైంది.

CBC 37101/13/0009/2526

1+GB(జీబీ) డేటా కోసం 2014లో రూ.300 కన్నా ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వచ్చేది: ఇప్పుడు రూ. 10 లోపే దీన్ని పొందవచ్చు

5+ (5జీ)ని అన్నిటికన్నా వేగంగా విస్తరించిన దేశాల్లో భారత్ ఒకటి: కేవలం 22 నెలల్లో దేశంలోని 99.6 శాతం జిల్లాలకు అందిన 5జీ నెట్‌వర్క్ సదుపాయం

ప్రపంచంలో మొబైల్ ఫోన్ల తయారీ దేశాల్లో రెండో అతి పెద్ద దేశం భారత్

Viksit Bharat ka Amrit Kaal
Seva, Sushasan, Garib Kalyan ke
11 SAAL

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68